
ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275
# ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

మంగళవారం | 23-01- 2024 | సంపుటి: 14 , సంచిక: 291, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆
Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

# జై శ్రీరాం..



- వైభవంగా ప్రతిష్ఠాపన మహోత్సవం
- శాస్త్రోక్తంగా వేదపండితుల క్రతువులు

- ఛత్రం, పట్టు వస్త్రాలు సమర్పించిన ప్రధాని మోదీ
- జై శ్రీరాం నినాదాలతో మార్మోగిన అయోధ్య
- దేశమంతా పండుగ వాతావరణం
- ఊరూరా వేడుకలు.. అన్నదానాలు
- గ్రామాల్లోనూ ఎల్ ఈడీ స్క్రీన్లపై లైవ్

అయోధ్య: ఐదు శతాబ్దాల కల నెరవేరింది. జై శ్రీరాం నినాదం మిన్నంటింది. ఊరూరా పండుగ వాతావరణం నెలకొంది. విజయధ్వజాలు రెపరెపలాడా యి. మధ్యాహ్నం 12.30 గంటలకు శ్రీరాముడి ప్రతిష్ఠాపన మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య శాస్త్రోక్తంగా బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు ప్రధాని మోదీ స్వయంగా వెండి ఛత్రం, పట్టు వస్త్రాలు తీసుకొని గర్భాలయానికి చేరుకున్నారు. ప్రధాని తోపాటు ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్, గవర్నర్ ఆనంది బెన్, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ తోపాటు పూజారులు మాత్రమే గర్భాలయంలో ఉన్నారు.

తరువాయి 2వ పేజీలో...



# రియల్ ఎస్టేట్ అభివృద్ధిపై సర్కార్ ఫోకస్

- రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ అభివృద్ధికి ప్రాధాన్యత
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

హైదరాబాద్, జనవరి 22 (ప్రజాకలం ప్రతినిధి): రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ అభివృద్ధికి తమ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సెక్రటేరియట్ లో భట్టి విక్రమార్కను నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ తెలంగాణా విభాగం ప్రతినిధి బృందం కలిసింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ మరింత అభివృద్ధి చెందేందుకు పలు సూచనలు, ప్రతిపాదనలను ఈ బృందం ఉప ముఖ్యమంత్రికి అందచేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఖజానాకు పెద్ద ఎత్తున ఆదాయ మార్గాలు తెచ్చే వెల్త్ క్రియేటర్లను ఏమాత్రం ఇబ్బంది పెట్టమని, వారు ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చేందుకు చర్యలు చేపడతామని భట్టి స్పష్టం చేశారు. థేమ్స్ నది మాదిరిగా మూసీ నాదీ పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని సంకల్పించామని, దీనితో పాటు రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం వల్ల హైదరాబాద్ నగరం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మూసీ నది శుద్ధితో సుందరీకరణ జరిగి, పర్యాటకం అభివృద్ధి చెందుతుందని, మరిన్ని ఫుడ్ కోర్టులు,ఎంటర్టైన్ మెంట్ ఈవెంట్లు జరిగే అవకాశం ఉందని తద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు హైదరాబాద్ ప్రధాన శక్తిగా మారుతుందని తెలిపారు. హైదరాబాద్ నగరాన్ని కాలుష్య రహిత

తరువాయి 3వ పేజీలో...

# గుడుంబా మత్తులో గ్రామాలు




## నిద్రిస్తున్న ఎక్సైజ్ శాఖ యంత్రాంగం

- గల్లికో మద్యం, బెల్టుషాపులు
- విచ్చలవిడి అమ్మకాలతో ప్రజలు బెంబేలు

ప్రజా కలం ప్రత్యేకం..





మెట్‌పల్లి,జనవరి 22 (ప్రజాకలం ప్రతినిధి): మెట్ పల్లి డివిజన్ పరిధిలోని మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో నిషేధించిన గుడుంబా తయారీ అమ్మకాలు విచ్చలవిడి కావడంతో ఎక్సైజ్ శాఖ అధికారుల పనితీరుపై డివిజన్ ప్రజలు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తూ ఆరోపిస్తున్నారు. డివిజన్లోని అనేక గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా నాటుసారా విక్రయాలు గ్రామాలు ,పట్టణాలు అనే తేడా లేకుండా ఏరులై పారుతున్న తెలిసి అటువైపు కన్నెత్తి చూడకుండా ఎక్సైజ్ అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. పవర్ లేని ఎక్సైజ్ శాఖకు పవర్ లేదంటూ ముడుపులు ముడితే చాలంటూ పలు ప్రజా సంఘాలతో పాటు మహిళా సంఘాలు విమర్శిస్తున్నారు. తెల్లవారుజా మునే నాటు సారాయి అందిస్తూ దందా ను జోరుగా కొనసాగిస్తున్నారు .

గతంలో నాటు సారాయి పరిసరాలలో కొనసాగిన ఈ దందా ప్రస్తుతం గల్లీకొకటి ఏర్పాటు కావడంతో మద్యం ప్రియులు ఉ దయం టి, కాఫీలకు బదులుగా సారయిని తాగుతూ ఎక్కడపడితే అక్కడ పడిపోతూ గాయాలపాలు అవుతున్నారు. కొన్ని ప్రాంతాల లో ప్రత్యేకంగా ఉదయం పూట వాహనాలలో తీసుకువచ్చి వారికి అనువుగా ఉన్న ప్రాంతంలోనే పలువురు దుకాణాలు ఏర్పాటు చేసి నాటు సారాయి దుకాణం నడిపిస్తున్నారు. ఈ విషయం ఎక్సైజ్ అధికారులకు తెలిసిన అటువైపు కన్నెత్తి చూడడం లేదనే విమర్శలు ఉన్నాయి.

నిబంధనలకు విరుద్ధంగా గ్రామాల్లో నాటుసారా దుకాణాలు కొనసాగుతున్న చర్యలు తీసుకోవ డంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలం అవుతుందని పేర్కొంటున్నారు. సారాయి కాసేవారు వివిధ గ్రామంలో లో ఒక కమిషన్ లకు కిరానా దుకాణాలకు వారికి సారాయి సరఫరా చేస్తున్నారు రోజుకు ఎంత అమ్మితే అంత కమిషన్లు అందిస్తుండటంతో నాటు సారాయి నిర్వాహకులు ఒకరిని చూసి మరొకరు జీవనోపాధి చేసుకుంటున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ దందాను బహిరంగంగా కొనసాగిస్తూ ప్రజలను మత్తులో ముంచుతున్నారు. ఆ మద్యం తాగిన వ్యక్తులు వాటికి బానిసలై తమ ఆరోగ్యాలను పాడు చేసుకుంటున్నారు. ఒకప్పుడు నగరాలు పట్టణ ప్రాంతానికి పరిమితమైన ఇదంతా ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లోనూ విచ్చలవిడిగా కొనసాగుతుం ది. ఓవైపు రాష్ట్ర ప్రభుత్వం ఆ దేశాలతో నాటు సారాయి దుకాణాలపై ఉక్కు పాదం మోపుతున్నామని అధికారులు ప్రకటిస్తుంటే మరోవైపు గ్రామీణ ప్రాంతాల్లో యథేచ్ఛగా సారాయి దుకాణాలు కొనసాగుతున్నాయి. ఎక్కడపడితే అక్కడ నాటు సారాయి జోరందుకున్నాయి అంటే పరిస్థితి ఏ విధంగా ఉందో ఇట్టే అర్థం అవుతుంది.

తరువాయి 3వ పేజీలో...


## ఎమ్మెల్సీలుగా మహేశ్ గౌడ్, బల్మూరి వెంకట్

# ఏకగ్రీవం





హైదరాబాద్, జనవరి 22 (ప్రజాకలం ప్రతినిధి): తెలంగాణలో ఎమ్మెల్యే కోటాలో రెండు ఎమ్మెల్సీల అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణకు జనవరి 22తో నామినేషన్ల గడవు ముగిసింది. రెండు ఎమ్మెల్సీ స్థానాలకు రెండు నామినేషన్లు మాత్రమే వచ్చాయి. దీంతో కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యే కోటాలో ఎన్ఎస్ యూ స్టేట్ ప్రెసిడెంట్ బల్మూరి వెంకట్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల సంఘం నుంచి ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఆర్డర్ కాపీ తీసుకున్నారు మహేశ్ గౌడ్, బల్మూరి వెంకట్. అనంతరం మాట్లాడిన బల్మూరి వెంకట్.. అతి చిన్న వయసులో తనకు ఎమ్మెల్సీ అవకాశం ఇచ్చిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థి,నిరుద్యోగులకు,ప్రభుత్వానికి మధ్య సంధాన కర్తగా ఉంటానన్నారు. తన సేవలు గుర్తించి ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చినందుకు పార్టీకి ధన్యవాదాలు తెలిపారు ఎమ్మెల్సీ మహేశ్ గౌడ్. కాంగ్రెస్ పార్టీలో కష్టపడితే పదవులొస్తాయన్నారు.




# లక్షల సంఖ్యలో ధరణి బాధితులు

- చట్టాల్లో మార్పులు చేయాలి
- ధరణి కమిటీ సభ్యుడు కోదండరెడ్డి
- వీలైనంత త్వరగా రిపోర్ట్: రేమండ్ పీటర్
- హైకోర్టు కేసులనూ పరిశీలిస్తం: సునీల్

హైదరాబాద్, జనవరి 22 (ప్రజాకలం ప్రతినిధి): ధరణి పోర్టల్ లోపాల కారణంగా బీఆర్ఎస్ హయాంలో చాలా మంది పేద రైతులకు రైతుబంధు సాయం అందలేదని కిసాన్ సెల్ జాతీయ ఉపాధ్యక్షుడు, ధరణి కమిటీ సభ్యుడు కోదండరెడ్డి అన్నారు. సీసీఎల్ ఏ లో ధరణిపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ సమావేశం జరిగింది.

తరువాయి 3వ పేజీలో...



## హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 విస్తరణ..

# కొత్త రూట్లు ఇవే..

హైదరాబాద్, జనవరి 22 (ప్రజాకలం ప్రతినిధి): హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2 విస్తరణకు రూట్ మ్యాప్ ను సిద్ధం చేశారు అధికారులు. దీనిలో భాగంగా 70.కి.మీ మేర కొత్త మెట్రో మార్గాన్ని నిర్మించేలా అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. జేబీఎస్ నుంచి ఎంజీబీఎస్ మీ2దుగా చాంద్రాయణ గుట్ట క్రాస్ రోడ్డు వరకు రూట్ పొడిగించనున్నారు. కొత్తగా మరో నాలుగు కారిడార్లను నిర్మించనున్నారు. దీనికి సంబంధించిన వివరాలను సీఎం రేవంత్ రెడ్డికి అధికారులు ఇవ్వనున్నారు.

**కొత్త మెట్రో రైలు రూట్ మ్యాప్.**

కారిడార్ 2 : MGBS మెట్రో స్టేషన్ నుండి ఫలక్‌నుమా వరకు (5.5 కి.మీ)

కారిడార్ 2: ఫలక్‌నుమా నుండి చాంద్రాయణగుట్ట క్రాస్ రోడ్ (1.5 కి.మీ)

కారిడార్ 4: నాగోల్ మెట్రో స్టేషన్ నుండి ఎల్‌బి నగర్ మెట్రో స్టేషన్ వరకు , చాంద్రాయణగుట్ట క్రాస్ రోడ్, మైలార్‌దేవ్‌పల్లి, పి 7 రోడ్‌ను శంషాబాద్ విమానాశ్రయానికి కలుపుతుంది (మొత్తం 29 కి.మీ)

కారిడార్ 4: మైలార్‌దేవ్‌పల్లి నుంచి ఆరామ్‌ఘర్ మీదుగా రాజేంద్ర నగర్ వద్ద ప్రతిపాదిత హైకోర్టు. (4 కి.మీ)

కారిడార్ 5: రాయదుర్గం మెట్రో స్టేషన్ నుండి బయోడైవర్సిటీ జంక్షన్, నానక్రామ్‌గూడ జంక్షన్, విప్రో జంక్షన్ , అమెరికన్ కాన్సులేట్ (ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్) (8 కి.మీ)

కారిడార్ 6: మియాపూర్ మెట్రో స్టేషన్ నుండి పటాన్‌చెరు వరకు BHEL (14 కి.మీ)

కారిడార్ 7 : LB నగర్ మెట్రో స్టేషన్ నుండి వనస్థలిపురం మరియు హయత్ నగర్ (8 కి.మీ)



మొదటి పేజీ తరువాయి...

# జై శ్రీరాం..

రాముని విగ్రహం కళ్లకు కట్టిన పసుపు వస్త్రాన్ని తొలగించగా.. మోదీతో సంకల్ప పూజ చేయించారు పండితులు. కోట్లాది మంది ప్రజలు వీక్షిస్తుండగా సోమవారం మధ్యాహ్నం 1 2.30 గంటలకు అభిజిత్ లగ్నంలో ప్రధాని నరేంద్ర మోదీ అయోధ్య ఆలయంలో బాల రాముడిని ప్రతిష్టాపన చేశారు. అనంతరం శ్రీరాముని విగ్రహం వద్ద పూలు ఉంచి.. నమస్కరించారు. ప్రాణప్రతిష్ట సమయంలో దేవాలయం మీద హెలికాప్టర్లతో పూల వర్షం కురిపించారు. పూజల అనంతరం విగ్రహానికి హారతులు పట్టారు మోదీ. ప్రాణప్రతిష్ఠ క్రతువులన్నీ ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా జరగడం విశేషం. సినీ, రాజకీయ, క్రీడలతో పాటు వివిధ రంగాల ప్రముఖులు, సాధు సంతుల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

**ఐదు వందల ఏండ్ల కల**

మోఘల్ వంశానికి చెందిన బాబర్.. రాముడి జన్మ స్థలాన్ని కూల్చేసి.. అక్కడ బాబ్రీ మసీదు నిర్మించాడని వివాదం 500 ఏళ్లుగా ఉంది. అప్పటి నుంచి హిందూ సంఘాలు, రాజకీయ పార్టీలు.. తిరిగి రామ జన్మభూమిని దక్కించుకోవటం ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేశాయి.

కరసేవ ద్వారా బాబ్రీ మసీదు కూల్చి వేశారు. సుప్రీంకోర్టు తీర్పు అనంతరం రామ మందిర నిర్మాణం జరిగింది. తన పురిటి గడ్డపై జగదానందన కారకుడు జానకీ ప్రాణనాయకుడు శ్రీరాముడు కొలువుదీరాడు. భారతావని పులకరించింది. శ్రీరామ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని గ్రామాల్లో ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేసుకొని మరీ వీక్షించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. అన్నదాన కార్యక్రమాలతో పల్లె, పట్టణం సందడిగా మారింది.



# అయోధ్యకు తరలివచ్చిన వివిధ రంగాల ప్రముఖులు

అయోధ్యలో శ్రీరాముడి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా కొనసాగింది. 'జై శ్రీరామ్' నినాదాలతో అక్కడి వీధులన్నీ మార్మోగాయి. పలువురు సినీ, రాజకీయ, క్రీడా ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు రామ మందిరం వద్దకు చేరుకుని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెదేపా అధినేత చంద్రబాబు, ప్రముఖ సినీ, క్రీడా ప్రముఖులు రజనీకాంత్, చిరంజీవి, అమితాబ్‌బచ్చన్, సచిన్ తెందూల్కర్, అనిల్‌కుంబ్లే, జాకీ ష్రాఫ్, రామ్‌దేవ్ బాబా తదితరులు వచ్చారు. 'రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్' అధినేత ముకేశ్ అంబానీ దంపతులు హాజరయ్యారు. మరోవైపు అయోధ్యలో సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వివిధ రాష్ట్రాలకు చెందిన సంప్రదాయ నృత్యాలు, సంగీత కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. రామాయణ ఘట్టాలను వివరిస్తూ పలువురు గాయకులు గీతాలను ఆలపించారు. ప్రముఖ గాయకుడు శంకర్ మహదేవన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




చినజీయర్ స్వామి




'ఆది పురుష్' దర్శకుడు ఓం రౌత్



జనసేన అధినేత పవన్ కల్యాణ్


















# రాముడు వివాదం కాదు సమాధానం: ప్రధాని మోదీ

**-దేశమంతా దీపావళి చేసుకుంటోంది**
**-ఈ రాత్రికి ప్రతి ఇంటా రామజ్యోతి వెలగాలి**
**-ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ**
**-త్రేతాయుగంలో ఉన్నట్టుగా ఉంది: యోగి**
**- అయోధ్యం: 'రాముడు వివాదం కాదు సమాధానం.**





రాముడు అగ్ని కాదు.. వెలుగు. రాముడే భారత్ కు ఆధారం. ఆయనే భారత్ విధానం. రాముడే నిత్యం.. ఆయనే నిరంతరం. రాముడే విశ్వం.. ఆయనే విశ్వాత్మ.. ఎన్నో బలిదానాలు, త్యాగాలు, పోరాటాల ఫలితంగా ఇవాళ అయోధ్యకు శ్రీరాముడు వచ్చాడు' అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇవాళ శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ అనంతరం మాట్లాడారు. 'జై సియా రామ్' అంటూ ప్రధాని తన ప్రసంగాన్ని మొదలుపెట్టారు. మన రామ్‌లల్లా ఇక టెంట్‌లో ఉండాల్సిన అవసరం లేదని, దివ్యమందిరంలో కొలువుదీరారని ప్రధాని ఆనందం వ్యక్తం చేశారు. పవిత్రమైన అయోధ్యాపురికి శిరసు వంచి నమస్కరిస్తున్నానని అన్నారు. ఈ రోజు రామ భక్తులంతా ఆనంద పరవశంలో ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమం ఆలస్యమైనందుకు క్షమించమని రాముడిని వేడుకుంటున్నాని అన్నారు. జనవరి 22, 2024.. ఇది కేవలం తేదీ మాత్రమే కాదు. కొత్త కాలచక్రానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ సమయానికి పరిపూర్ణ దివ్యత్వం ఉందని, కొన్ని వందల ఏళ్ల తర్వాత కూడా ఈ తేదీని ప్రజలు గుర్తుంచుకుంటారని చెప్పారు. ఈ క్షణం కోసం అయోధ్య ప్రజలు వందల ఏళ్లుగా నిరీక్షించారన్నారు. శ్రీరాముడి ఆశీస్సులతో ఈ అద్భుత ఘట్టంలో పాల్గొనే అవకాశం దక్కిందన్నారు. ఈ రోజు దేశమంతా దీపావళి జరుపుకుంటోందని, ఈ రాత్రికి ప్రతి ఇంటా రామజ్యోతి వెలగాలని మోదీ పిలుపునిచ్చారు. రామాలయ నిర్మాణంలో ఎన్నో అడ్డంకులు ఎదురయ్యాయని, కానీ, చివరకు న్యాయమే గెలిచించిందన్నారు. ఈ శుభ గడియల కోసం 11 రోజుల దీక్ష వహించానని, రాముడితో అనుబంధం ఉన్న క్షేత్రాలన్నీ సందర్శించానని చెప్పారు. ఏపీలోని లేపాక్షి ఆలయం, తమిళనాడులోని రామేశ్వర ఆలయాన్ని దర్శించుకున్నట్టు తెలిపారు. సాగర్ నుంచి సరయూ వరకు రామనామం జపించినట్టు చెప్పారు. ఇది విగ్రహ ప్రాణ ప్రతిష్ఠే కాదు.. మన విశ్వాసాలకు ప్రాణప్రతిష్ఠ అని కొనియాడారు. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ.. '500 ఏండ్ల కల నెరవేరిందని, అనుకున్న చోటే రామాలయం నిర్మించామని అన్నారు. ఇప్పుడు త్రేతాయుగంలో ఉన్నట్లుగా అనిపిస్తోందని పేర్కొన్నారు. అయోధ్య ప్రపంచ సాంస్కృతిక రాజధానిగా వర్ధిల్లుతుందని చెప్పారు. మోదీ దూరదృష్టి, అంకితభావంతోనే ఇదంతా సాధ్యమైందన్నారు. బాలరాముడి ప్రాణప్రతిష్ఠ రామరాజ్యాన్ని సాకారం చేస్తుందన్నారు.

భక్తులతో శోభాయమానంగా మారిన అయోధ్య రామమందిరం



## రియల్ ఎస్టేట్ అభివృద్ధిపై

# సర్కార్ ఫోకస్

మొదటి పేజీ తరువాయి...

నగరంగా మార్చడానికి శివారు ప్రాంతాల్లో ఇండస్ట్రియల్, ఫార్మా క్లస్టర్లను ఏర్పాటు చేస్తామని వివరించారు. ధరణి పై తగు సూచనలు, సలహాలను అందచేస్తే తాను పరిశీలించడంతో పాటు ధరణి పై ఏర్పాటు చేసిన కమిటీ కి అందిస్తానని భట్టి విక్రమార్క తెలిపారు. డబ్బులు కట్టి గత రెండు మూడే ళ్ళుగా పెండింగ్ లో ఉన్న ఎల్.ఆర్.ఎస్. దరకాస్తులను పరిష్కరించే విషయంలో ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు. భవన నిర్మాణ రంగ అభివృద్ధికి 'రేరా' ఏర్పాటయినందున , భవన నిర్మాణ అనుమతులకు ప్రస్తుతం ఉన్న 10 శాతం మార్టగేజ్ విధానాన్ని ఎత్తి వేయాలని, రాష్ట్రంలో అధికంగా ఉన్న రిజిస్ట్రేషన్ చార్జీలను తగ్గించాలని, జీ.ఓ. 50 ను ఎత్తివేయాలని నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ బృందం డిప్యూటీ సీఎంకు సూచించింది.. పెండింగ్ లో ఉన్న లక్షలాది ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, తద్వారా పెద్ద ఎత్తున నిర్మాణాలు ప్రారంభమై ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని పేర్కొన్నారు. టీ.ఎస్.బీ–పాస్ క్రింద వివిధ ప్రాజెక్టులపై సమర్పించిన ధరకాస్తులు రంగారెడ్డి జిల్లాలో గత రెండేళ్లుగా పెండింగ్ లో ఉన్నాయని, దీనివల్ల ఎన్నో ప్రాజెక్టులు నిలిచి పోయాయన్నారు. రాష్ట్రంలో గత ఆరు నెలలనుండి ఎన్విరాన్ మెంట్ కమిటీ లేదని, వెంటనే ఆ కమిటీని వేయాలని కోరారు. భవన నిర్మాణాలకు తీసుకుంటున్న తాత్కాలిక విధ్యుత్ కనెక్షన్లకు యూనిట్ కు రూ.9 నుండి 14 రూపాయలకు పెంచారని దీనిని తగ్గించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

## లక్షల సంఖ్యలో ధరణి బాధితులు

### చట్టాల్లో మార్పులు చేయాలి - ధరణి కమిటీ సభ్యుడు కోదండరెడ్డి

### వీలైనంత త్వరగా రిపోర్ట్: రేమండ్ పీటర్ - హైకోర్టు కేసులనూ పరిశీలిస్తం: సునీల్

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా పోర్టల్ లో లోపాలు, చేయాల్సిన సవరణలపై కమిటీ చర్చించింది. అనంతరం కోదండరెడ్డి మాట్లాడుతూ.. 2014 వరకు రైతులకు భూముల హక్కుల విషయంలో ఎలాంటి సమస్యలూ రాలేదన్నారు. గత ప్రభుత్వం చేసిన చట్టాల్లో అనేక లోపాలున్నాయని, వాటిని సవరించాల్సి ఉందని చెప్పారు. ధరణిలో ఉన్న లోపాల కారణంగా లక్షల మంది రైతులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. కమిటీ ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకుంటుందని చెప్పారు. సీనియర్ ఐఏఎస్ అధికారి రేమండ్ పీటర్ మాట్లాడుతూ.. ధరణితో లింక్ ఉన్న అని శాఖల ఒపీనియన్ తీసుకుంటామని, తాత్కాలికంగా, దీర్ఘకాలికంగా ఏం చేయాలనే అంశాలను పరిశీలిస్తామని చెప్పారు. మార్పులు, చేర్పులపైనే తమ కమిటీ నివేదిక అందిస్తుందని చెప్పారు. కొంత మంది కలెక్టర్లతో రెండు రోజుల్లో సమావేశం నిర్వహిస్తామని అన్నారు. కమిటీ సభ్యుడు, న్యాయవాది సునీల్ మాట్లాడుతూ.. ధరణి పై హైకోర్టు లో చాలా కేసులు ఉన్నాయని, వాటిని పరిశీలిస్తామని చెప్పారు. తాత్కాలిక సవరణలను గుర్తించి ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని చెప్పారు


## గుడుంబా మత్తులో గ్రామాలు

మొదటి పేజీ తరువాయి...

డివిజన్ వ్యాప్తంగా 50 నుండి 100వరకు సారాయి దుకాణాలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తున్నది. అందులో ఒక ప్యాకెట్ రూ.30 నుంచి రూ.50వరకు ఎక్కువకు విక్రహిస్తున్నారు. కొందరైతే వాహనాలను ఉదయం సమయంలో తీసుకువచ్చి అడ్డా కూలీలకు, ఇసుక ట్రాక్టర్ల మీద వెళ్లే కూలీలకు, వ్యవసాయ కూలీలకు అమ్మకాలు జరుపుతున్నారు. వివిధ ప్రాంతాల్లోని కిరాణా దుకాణాలలో సారాయి అమ్ముతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. డివిజన్లో ఈ దందా సంగతి తెరిచిన సంబంధిత శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. కొందరు సిబ్బందికి ప్రత్యేకంగా వారం, నెలకు చొప్పున ముడుపులు అందడంతో ఏదైనా ఫిర్యాదు రాగానే సారాయి నిర్వాహకులకు సమాచారం అందించి తనిఖీల విషయాలను చేరవేస్తున్నారు. దీంతో అప్రమత్తం అవుతున్న నాటు సారాయి వారు తనిఖీలలో ఏమి దొరకకుండా జాగ్రత్త పడుతున్నారు అని వాదనలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారిస్తే సారాయి దందాకు అడ్డుకట్ట పడటమే కాకుండా ప్రజల ఆరోగ్యాలకు రక్షణ కల్పించిన వారవుతారని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా యువత నిత్యం దీనికి బానిసయి ఒళ్ళు గుల్ల చేసుకుని భవిష్యత్ నాశనం చేసుకుంటున్నారు. ప్రజల ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింటుంది. ఇకనైనా ప్రభుత్వం సంబంధిత అధికారులు నాటు సారాయి తయారు చేసే వారిపై కఠిన చర్య తీసుకుని నాటు సారా తయారీ కి అడ్డుకట్ట వేయాలని సంబంధించిన అధికారులకు వేడుకుంటున్నారు. నాటు సారా వల్ల ఎంతోమంది కుటుంబాలు నాశనం అవుతున్నాయని దీనివల్ల అనారోగ్యం పాలయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, దీనిని పకడ్బందీగా అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది నాటు సారా వల్ల ఎంతో మంది కుటుంబాలు రోడ్డున పడడమే కాకుండా గొడవలకు దారితీస్తూ యువత కూడా అలవాటు పడుతున్నారు. వాళ్ల భవిష్యత్తును మరిచిపోయి ఇలాంటి దురలవాట్ల బారిన పడి బానిసలుగా మారుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని డివిజన్ ప్రజలు కోరుతున్నారు.

**గుడుంబాను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటాం**
**– ఎక్సైజ్ సీఐ వినోద్ రాథోడ్**

డివిజన్లో గుడుంబా అమ్ముతున్నట్లు మా దృష్టికి రాలేదు ఒకవేళ అమ్మినట్టు మా దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటాం



## అధికారుల సూచనలకు విలువివ్వని ఇసుక మాఫియా దారులు

### అధికారుల దారి వారిదే దారి మాదే - అనే రీతిలో చెలరేగి పోతున్న ఇసుక మాఫియా దారులు



జనవరి 22 ప్రజాకలం ప్రతినిధి: (వరంగల్/వర్ధన్నపేట) వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ల్యాబర్తి గ్రామ శివారులో గల ఆకెరు వాగు వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా జెసిబి ద్వారా ఇసుకతోవుతున్నారని ఒక నమ్మదగిన సమాచారం మేరకు వర్ధన్నపేట ఎస్సై తన సిబ్బందితో ఆకెరు వాగు వద్దకు వెళ్లగా ఆకేరు వాగు వద్ద ఒక వ్యక్తి జెసిపి సాయంతో ఇసుకను తవ్వుతూ పోలీసు వారిని చూసి పారిపోగా వెంటనే అట్టి జెసిపిని స్వాధీనం చేసుకుని అట్టి వ్యక్తి వివరాలు తెలుసుకొనుగా బొల్లం రాజేష్ s/o వెంకన్న వ: 30 సం. లు కులం :మున్నూరు కాపు R/o లేబర్తి అని తెలియ గా అతనిపై కేసు నమోదు చేశారు. గత కొన్ని రెండు మూడు రోజుల క్రితం ఇదే గ్రామానికి చెందిన రెండు జే సి బి లను స్వాదీనం చేయనుకుని వారిపై కేసు నమోదు చేయగా వారం రోజులు గడవక ముందే పోలీస్ అధికారులకు సవాల్ విసురుతూ మరికొందరు ఇసుక మాఫియా దళరులు ఈ రోజున మళ్ళీ ఇసుక తీయడం తెలుసుకున్న వర్ధన్నపేట యస్ ఐ ప్రవీణ్ కుమార్ తన సిబ్బందితో కలిసి వెళ్లి అక్కడే ఉన్నా ఒక జే సి బి ని స్వాదీన పరుచుకున్నారు. ఈ విధంగా ఇకపైన ఎవరైనా అనుమతులు లేకుండా అక్రమంగా ఆకెరు వాగులో ఇసుక త్రవ్వినచో, చట్టరీత్య చర్యలు తీసుకొనబడును అని ఇసుక మాఫియా దారులకు హేచ్చరిక దారీ చేసిన యస్ ప్రవీణ్ కుమార్.

## ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలి : శీలం కోటా రెడ్డి

### ఘనంగా అయోధ్య బాలరాముని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా పూజా కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమం

తల్లాడ జనవరి 22 (ప్రజాకలం న్యూస్) : తల్లాడ మండలం పాత రామానుజవరంలో శ్రీ కోదండ రామాలయంలో అయోధ్య రామ మందిరంలో బాల రాముని విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ సందర్భంగా మహ అన్నదాన కార్యక్రమాన్ని కోదండ రామాలయం ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ మహా అన్నదాన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ శీలం కోటారెడ్డి చేతులతో చేతుల మీదుగా ప్రారంభించారు.. ఈ సందర్భంగా సర్పంచ్ శీలం కోటారెడ్డి మాట్లాడుతూ సనాతన ధర్మంలో ప్రతి ఒక్కరూ భక్తి భావంతో కలిగి ఉండాలని, దైవచింతనతో మనసు ఆహ్లాదంగా ఉంటుందని ఆయన అన్నారు.. ముందుగా ఉదయం నుంచి ఆలయంలో పూజ, భజనలు కార్యక్రమాలు చేసి అనంతరం తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోదండ రామాలయం ఆలయ కమిటీ చైర్మన్ శీలం వెంకటరెడ్డి, గంగాధర



కోటయ్య, నరసింగ రవి, కోడూరు వెంకటనారాయణ, శీలం బ్రహ్మానంద రెడ్డి,శీలం వెంకట రెడ్డి,శ్రీరామ సేవదళం సభ్యులు, భక్తులు, గామస్తులు పాల్గొన్నారు.

# దయనీయ పరిస్థితులలో ఓ కుటుంబం

- భర్త చనిపోయిన శోకం ఓ వైపూ..చలితో యుద్ధం మరోవైపు
- గ్రామ ప్రజలు కంటతడి - ధైర్యం ఇస్తున్నరే తప్ప కనికరించే నాథుడు లేడు
- ఎవరైనా మమ్ములను ఆదుకోండి అంటూ రోదిస్తున్న కుటుంబం

జనవరి 22 ప్రజాకలం ప్రతినిది:(వరంగల్/రాయపర్తి) వరంగల్ జిల్లా రాయాపర్తి మండలం పెర్కవేడు గ్రామంలో జీవిస్తున్న పెట్లోజు జగన్నాధ చారి అనే వ్యక్తి చనిపోగా ఆతని భర్త చనిపోయాడు తల్లి కుతుర్లు ఓ చిన్నపిల్లాడిని వేసుకొని రోడ్డుపై బిక్కు బిక్కుమంటూ గడుపుతున్న పరిస్థితులు, స్థానిక ప్రజలకు కంటతడిపెట్టే విధంగా ఉన్నా..వారి కుటుంబ పరిస్థితులు చూసి చేయుతనివ్వడానికి మాత్రం వెనుదుగువేస్తున్న పరిస్థితి. ఇక వివరాల్లోకి వెళితే వరంగల్ జిల్లా రాయపర్తి మండలం పెర్కవెడు గ్రామంలో లోని పెట్లోజు జగన్నాథ చారి ఇటీవల కాలంలో ఎంజీఎం హాస్పిటల్లో అనారోగ్యంతో చికిత్సపొందుతూ చనిపోయాడు.సొంత గ్రామమే అయిన సొంత ఇల్లులేక, ఇంటిముందు పెట్టీ చివరిక్షేనాలను గుర్తుచేసుకునే స్తితిలేక చనిపోయిన తన భర్తను దహన సంస్కారాలు చేయడానికి చేరువుకట్టే శరణం అయింది.ఉండటానికి కనీసం ఇల్లుకుడా లేకుండా కిరాయి ఇంట్లో ఉంటున్న పుట్టెడు శోకంతో తన భర్త దహనానికి ముందు



ఆరుబయట ఉంచడానికి ఇళ్లు లేకపోవడంతో ఊరు చెరువు కట్ట వారి ఇల్లులా మారింది.దహన కార్యక్రమాల అనంతరం గ్రామంలో పదిరోజులపాటు పూజలు చేసే ఆ విశ్వబ్రాహ్మణులకు కూడు గూడు లేక చిన్న పిల్లలతో ఆ కుటుంబం చలితో యుద్ధం చేస్తూ అల్లాడిపోతోంది.రాత్రి వేళ చలికి వణుకుతూ తన పిల్లలను రాత్రివేళల్లో కంటికిరెప్పలా కాపాడుకోవడం ఆమెకు ఒక సవాల్గా మారడం,గ్రామంలో నీ ప్రజలు అటు అశ్రయాన్ని ఇచ్చే పరిస్థితి లేక ఇటు చేసేది ఏమిలేక కంటతడితో వారికి ధైర్యం చెప్పేవారే తప్ప అధుకునే నాథుడే లేరని రోదిస్తున్నారు .ఇప్పటికైనా ఎవరైనా దాతలు కానీ స్థానిక ఎమ్మెల్యే గానీ స్పందించి తమకుటుంబానికి అండగానిలావాలని వేడుకుంటున్నారు.

## శ్రీ శ్రీ కోదండ రామాలయంలో బాలా రాముడి

# ప్రతిష్ట కార్యక్రమ ప్రత్యేక పూజలు

### - అశోక్ నగర్ శ్రీ కోదండ రామాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం

నవరి 22,నర్సంపేట ప్రజాకలం ప్రతినిది: ఖానాపురం మండలం అయోధ్య రామాలయంలో శ్రీ బాల రామ విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ఖానాపురం మండలం, అశోక్ నగర్ గ్రామం లోని శ్రీశ్రీ కోదండరామలయంలో సోమవారం శ్రీ బాల రాముడి ప్రాణ ప్రతిష్ట వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ రామాలయం ను విద్యుత్ దీపాల అలంకరణచేసి, ప్రత్యేక పూజలు వేదమంత్రోత్సవాల మధ్య ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. అత్యధికంగా మహిళా భక్తులు, శ్రీరామ నామ మరణంతో ఆలయంలో మారు మ్రోగింది.ఈ సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమము నిర్వహించారు.శ్రీరాముడు ప్రతి ఒక్కరికి ఆదర్శమూర్తి అని తండ్రి మాటను జవదాటని తనయుడిగా, సోదరులను అభిమానించిన అన్నగా,ప్రజల సంక్షేమం కోసమే వారి మాటకు విలువిచ్చిన రాజుగా ఎక్కడా ధర్మం తప్పకుండా మనిషి అనేవాడు ఇలా జీవించాలని చూపించినవాడు శ్రీరాముడు అని కొనియాడారు . శ్రీరాముని అడుగుజాడలలో నడిచే ప్రతి ఒక్కరు సమాజంలో ఆదర్శమూర్తులుగా గొప్ప పేరు తెచ్చుకుంటారని భక్తులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జినుకల సురేష్, ఇరుకు కోటేశ్వరరావు, గుడిపూడి మాధవరావు,కళ్లెపు వెంకట్ గౌడ్, ముచ్చ



శ్రీనివాసరావు, గుడిపూడి రాధాకృష్ణ, చల్ల వెంకట్ రెడీ, రత్నసాగర్, గోలి అరవింద్ రెడ్డి, గుండ భాస్కర్, ఆకుల వెంకటరమణ, పిన్నింటి శ్రీకర్, గూడూరు యాకన్న, బాసెట్టి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో అయోధ్య బాలరామ ప్రాణ ప్రతిష్టాపన వేడుకలు

### - అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు- భక్తసంద్రం లో రామ నామస్మరణతో మార్మోగిన శ్రీ సీతారామ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం.. - శ్రీఅయోధ్య బాలరామ ప్రాణ ప్రతిష్టాపన తీర్థప్రసాదాలు స్వీకరించిన భక్తులు... మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం





వెంకటాపూర్(రామప్ప),జనవరి22( ప్రజాకలం):– వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామం లోని శ్రీ సీతారామ ప్రసన్నాంజనేయ దేవాలయం లో భక్త సంద్రం నెలకొంది.అయోధ్య రామయ్య ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఎల్ఈడి ద్వారా వీక్షించారు.శ్రీరామ జయరామ జయజయ రామ అంటూ రామ నామస్మరణతో మార్మోగిన దేవాలయం..జై శ్రీ రామ్ జై అంటూ భక్తుల తన్మయత్వంతో ఆలయాలన్నీ ఆధ్యాత్మికతను సంతరించుకున్నాయి.నల్లగుంట శ్రీ సీతారామ ప్రసన్నాంజనేయ దేవాలయం లో అయోధ్య బాలరామ ప్రాణ ప్రతిష్టాపన మహెూత్సవాన్ని కన్నుల పండుగా నిర్వహించారు. దేవాలయం లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.ఆలయ పురోహితులు ముడంబై వంశీ కృష్ణమాచార్యులు హెూమం,పూజ కార్యక్రమం వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.అయోధ్య బాలరామ ప్రాణ ప్రతిష్టాపన మహెూత్సవ సందర్భంగా ఆలయం లో ఆధ్యాత్మికత నెలకొంది.పండుగ వేడుకగా నెలుకుంది.భక్తుల కన్నుల పండుగ గా వేడుకను తిలకించారు.చాలా మంది భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో స్వామి వారి ప్రతిష్టాపన ను వీక్షించి పౌరోహితులచే అయోధ్య అక్షింతలతో ఆశీస్సులు పొంది,తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో మందల సుచరిత శ్రీధర్ రెడ్డి,మందల చిన్న వెంకటరమణ రెడ్డి,దేవాలయ నిర్వహణ కమిటీ పెద్దలు,సభ్యులు, భక్తులు తదితరులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.


ప్రజాకలం
మంగళవారం, జనవరి 23, 2024

# హిందూ ఆలయాల పునర్వైభవమే ఎజెండా

32 ఏళ్ల క్రితం నరేంద్ర మోదీ అయోధ్యని సందర్శించారు. రామ్ లల్లా అప్పటికి ఓ టెంట్‌లో ఉన్నాడు. ఆ విగ్రహాన్ని చాలా సేపు తదేకంగా చూశారట మోదీ. ఆ సమయంలో బయటకి వచ్చినప్పుడు జర్నలిస్ట్‌లు ఓ ప్రశ్న అడిగారు. "మళ్లీ అయోధ్యని ఎప్పుడు సందర్శిస్తారు" అని. ఏ మాత్రం తడుముకోకుండా "రాముడికి గుడి కట్టిన తరవాతే ఈ నేలపై అడుగు పెడతాను" అని ప్రతిజ్ఞ చేశారు. అలా తన 30 ఏళ్ల పంతాన్ని నెగ్గించుకుని జనవరి 22న జరగనున్న అయోధ్య రామ ప్రాణ ప్రతిష్ఠకు హాజరు కానున్నారు నరేంద్ర మోదీ. కేవలం ఈ మహత్తర ఘట్టంలో పాలు పంచుకునేందుకే దేవుడు తనకీ జన్మనిచ్చాడేమో అంటూ మొన్నామధ్య భావోద్వేగానికి లోనయ్యారు. తనను తాను హిందూవాదిగా ఎప్పుడూ చెప్పుకోకపోయినప్పటికీ...ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఉన్న హిందువులు మోదీనే తమ ప్రతినిధిగా భావిస్తున్నారు. అంతగా పాపులారిటీ సంపాదించుకున్నారు. అసలు మోదీ ప్రభుత్వం వచ్చిన తరవాతే హిందువులకు గౌరవం పెరిగిందని వాదిస్తున్న వాళ్లూ చాలా మందే ఉన్నారు. ఈ వాదనల సంగతి పక్కన పెడితే...మోదీ సర్కార్ మాత్రం హిందువులను ఐక్యం చేయడంలో సక్సెస్ అయిందన్న అభిప్రాయాలైతే వ్యక్తమవుతున్నాయి. అంతగా బలమైన ముద్ర పడడానికి కారణం..దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ ఆలయాల రూపురేఖలు మార్చేయడం. అందుకోసం పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం. అన్నింటి కన్నా అయోధ్య రామ మందిరాన్ని నిర్మించేందుకు ప్రత్యేక చొరవ చూపించడం. ఇవే ప్రధాని మోదీ ఆదరణను అమాంతం పెంచింది. "మోదీ హయాంలో అయోధ్య రాముడి గుడి కట్టారు" అని వచ్చే తరాలు చెప్పుకుంటాయి. సనాతన ధర్మాన్ని పరిరక్షించడమే తమ ఎజెండాగా చెప్పే బీజేపీకి పొలిటికల్‌గానే కాకుండా సైద్ధాంతికంగా కూడా ఇది చరిష్మాని పెంచే కీలక పరిణామం ఇది. అయోధ్య ఆలయాన్నీ రాజకీయాల కోసం వాడుకుంటున్నారన్న విమర్శలు వస్తున్నా వాటిని పట్టించుకోకుండా ఘనంగా ఈ వేడుకని నిర్వహించేందుకు సిద్ధమైంది మోదీ సర్కార్. అయోధ్య ప్రాణ ప్రతిష్ఠకు ముందు కూడా ప్రధాని మోదీ అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నారు. ఇటు ఉత్తర భారతం నుంచి అటు దక్షిణ భారతం వరకూ రామాయణంతో సంబంధం ఉన్న ఆలయాలను సందర్శిస్తున్నారు. అనుష్ఠాన దీక్షను పాటిస్తూనే ఆయా ఆలయాలకు వెళ్తున్నారు. పరోక్షంగా ఈ ఆలయాలన్నింటినీ అభివృద్ధి చేస్తామన్న సంకేతాలిచ్చారు. ఆధ్యాత్మిక పర్యాటక రంగాన్ని ముందుకు తీసుకెళ్లడమే ప్రధాని మోదీ లక్ష్యం అని ఆయన సన్నిహితులు చెబుతుంటారు. ఇందులో భాగంగానే ఆయన పలు కీలక ఆలయాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. వాటి రూపురేఖలు మార్చేందుకు నిధులు కేటాయించారు. ఖఖీయాఊంఆ పథకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చి ఒక్కో ఆలయాన్ని తీర్చి దిద్దుతున్నారు. ఈ జాబితాలో మొట్టమొదటగా చెప్పుకోవాల్సింది కాశీ విశ్వనాథుని ఆలయం గురించే. 2019లోనే మోదీ సర్కార్ కాశీ విశ్వనాథ్ ఆలయ పునర్నిర్మాణ పనులను చేపట్టింది. ఆ సమయంలో వందలాది బిల్డింగ్స్‌ని, ఇళ్లను సేకరించి వాటికి పరిహారం చెల్లించింది. దాదాపు రెండేళ్ల పాటు ఈ ఆలయ నిర్మాణ పనులు జరిగాయి. 2021లో ప్రధాని నరేంద్ర మోదీ కాశీ విశ్వనాథ్ ఆలయా?పి ని ప్రారంభించారు. ఈ కారిడార్ నిర్మాణానికి మోదీ సర్కార్ దాదాపు రూ.350 కోట్లు ఖర్చు చేసింది. వారణాసికే ఇది మెగా ప్రాజెక్ట్‌గా నిలిచింది. అప్పటి నుంచి భక్తుల తాకిడి అనూహ్యంగా పెరిగింది. ఈ కారిడార్‌లో మొత్తం 23 భవనాలు నిర్మించింది. పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సువిధా కేంద్రాలు, టూరిస్ట్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసింది. మొత్తం 5 వేల హెక్టార్లలో ఈ కారిడార్ నిర్మాణం చేపట్టింది. కాశీ విశ్వనాథుని కారిడార్ తరవాత గుజరాత్‌లోని సోమ్‌నాథ్ ఆలయంని పునర్నిర్మించింది మోదీ సర్కార్. మహమ్మద్ గజినీ పాలనలో ఎన్నోసార్లు ఈ ఆలయం దాడులకు గురైంది. ఆ తరవాత ఎన్నో సార్లు నిర్మించారు. ప్రధాని మోదీ ఈ ఆలయాన్ని పునర్నిర్మించేలా చొరవ చూపించారు ఎస్కేటీనీ ఏర్పాటు చేశారు. రూ.47 కోట్లతో తో పాటుటూరిస్ట్ ఫెసిలిటేషన్ నీ నిర్మించారు. ఈ ఆలయ నిర్మాణాన్నీ నగర శైలిలోనే చేపట్టారు. 2013 వరదల్లో ధ్వంసమైన కేదార్‌నాథ్ ఆలయాన్నీ రీడెవలప్ చేశారు. ఛార్ ధామ్ ప్రాజెక్ట్‌లో భాగంగా యమునోత్రి, గంగోత్రి, బద్రినాథ్ పుణ్యక్షేత్రాలనూ అభివృద్ధి చేశారు. ఈ నాలుగు ప్రాంతాలనూ అనుసంధానించేలా రోడ్ల నిర్మాణం కూడా చేపట్టారు. 2017లో కోయంబత్తూర్‌లోని 112 అడుగుల ఆదియోగి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈశా ఫౌండేషన్ నిర్మించిన ఈ విగ్రహాన్ని ఆవిష్కరించి అందరి దృష్టి మళ్లేలా చేశారు. తరచూ ఆలయాలు సందర్శిస్తూ వాటి ప్రాధాన్యతను తెలియజేశారు. ప్రముఖ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. 2019లో జమ్ముకశ్మీర్‌కి సంబంధించి ఆర్టికల్ 370ని రద్దు చేసింది కేంద్ర ప్రభుత్వం. అప్పటి నుంచి కశ్మీర్ లోయలోనూ ఆలయాలనూ రీడెవలప్ చేసే కార్యక్రమాన్ని చేపడుతోంది. శ్రీనగర్‌లోనూ ఆలయాలను పునరుద్ధరిస్తోంది. కేవలం భారత్‌లోనే కాదు. విదేశాల్లోనూ కీలక ఆలయాల నిర్మాణాలకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. 2018లో అబుదాబిలో తొలి హిందూ ఆలయానికి శంకుస్థాపన చేయడం అందరిలోనూ ఆసక్తిని పెంచింది. ఆ తరవాత బహ్రెయిన్‌లో 200 ఏళ్ల నాటి శ్రీకృష్ణ శ్రీనాథ్‌జీ ఆలయ రీడెవలప్‌మెంట్‌కి ప్రత్యేకంగా చొరవ చూపించారు. ఇప్పుడు అయోధ్యనీ అత్యంత వైభవంగా తీర్చిదిద్దింది మోదీ ప్రభుత్వం. అయోధ్య ఆలయం అనేది కోట్లాది మంది సెంటిమెంట్. పైగా వందల ఏళ్లుగా నలుగుతున్న వివాదం ఇది. ఈ సమస్యను పరిష్కరించడంలో చొరవ చూపించడమే కాకుండా...అయోధ్యను ఆధ్యాత్మిక పర్యాటకానికి హబ్‌గా మార్చేందుకూ అన్ని ఏర్పాట్లు చేసింది. రైల్వే స్టేషన్‌ని పునరుద్ధరించింది. కొత్తగా ఎయిర్‌పోర్ట్ నిర్మించింది. దీంతో పాటు అక్కడ ఆతిథ్య రంగమూ ఊపందుకుంటోంది. ఇలా అన్ని పుణ్యక్షేత్రాలకూ పునర్వైభవం కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు ప్రధాని మోదీ. ఇకపైనా ఈ కార్యక్రమం కొనసాగనుంది. ఇన్నాళ్లూ అంతంత మాత్రం సౌకర్యాలతో ఉన్న కీలక ఆలయాలను పునర్నిర్మించడం వల్ల అటు ఆర్థికంగానూ ప్రయోజనం కలగనుంది.

## ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు

# నేతాజీ సుభాష్ చంద్రబోస్



నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారత స్వాతంత్ర్య సమరయోధుడు. ఒకవైపు గాంధీజీ మొదలైన నాయకులందరూ అహింసావాదం తోనే స్వరాజ్యం సిద్ధిస్తుందని నమ్మి పోరాటం సాగిస్తే బోస్ మాత్రం సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చునని నమ్మి, అది ఆచరణలో పెట్టిన వాడు. ఇతని మరణం ఇప్పటికీ ఒక రహస్యంగా మిగిలిపోయింది.

సుభాష్ చంద్రబోస్. 23 జనవరి 1897న భారత దేశంలోని ఒడిషా లోని కటక్ పట్టణం లో ఒక ధనిక కుటుంబంలో జన్మించాడు. అతని తండ్రి జానకినాథ్ బోస్ లాయరు. తీవ్రమైన జాతీయవాది. బెంగాల్ లెజిస్లేటివ్ కౌన్సిల్ కి కూడా ఎన్నికయ్యాడు. తల్లి పేరు ప్రభావతి దేవి. బోస్ విద్యాభ్యాసం కటక్‌లోని రావెన్షా కాలేజియేట్ స్కూలులోను, కలకత్తాలోని స్కాటిష్ చర్చి కాలేజిలోను, ఫిట్జ్ విలియమ్ కాలేజిలోను, ఆపై కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం లోను సాగింది. 1920 లో బోస్ భారతీయ సివిల్ సర్వీసు పరీక్షలకు హాజరై అందులో నాలుగవ ర్యాంకులో నిలిచాడు.

ఇంగ్లీషులో అత్యధిక మార్కులు సాధించాడు. అయినా 1921 ఏప్రిల్‌లో ఎంతో ప్రతిష్టాత్మకమైన ఇండియన్ సివిల్ సర్వీసు నుండి వైదొలగి భారత స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొననారంభించాడు. భారత జాతీయ కాంగ్రెస్ యువజన విభాగంలో చురుకైన పాత్ర నిర్వహించ సాగాడు. ఒకవైపు గాంధీజీ మొదలైన నాయకులందరూ అహింసావాదం తోనే స్వరాజ్యం సిద్ధిస్తుందని నమ్మి పోరాటం సాగిస్తుంటే బోస్ మాత్రం సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చునని నమ్మి, అది ఆచరణలో పెట్టిన మహనీయుడు. ఇతని మరణం పై పలువురు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. బోసు రెండు సార్లు భారత జాతీయ కాంగ్రెస్ కు అధ్యక్షుడిగా ఎన్నికైనా గాంధీ తో సిద్ధాంత పరమైన అభిప్రాయ భేదాల వలన ఆ పదవికి రాజీనామా చేశాడు. గాంధీ యొక్క అహింసావాదం మాత్రమే స్వాతంత్ర్య సాధనకు సరిపోదని, పోరుబాట కూడా ముఖ్యమని బోసు భావన. ఈ అభిప్రాయాలతోనే ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ అనే రాజకీయ పార్టీని కూడా స్థాపించాడు. దాదాపు 11 సార్లు ఆంగ్లేయులచే కారాగారంలో నిర్బంధించ బడ్డాడు. 1939 లో రెండవ ప్రపంచ యుద్ధం మొదలైంది. ఆంగ్లేయులను దెబ్బ తీయటానికి దీన్ని ఒక సువర్ణవకాశంగా బోసు భావించాడు.

యుద్ధం ప్రారంభం కాగానే అతను ఆంగ్లేయుల పై పోరాడేందుకు కూటమి ఏర్పాటు చేసే ఉద్దేశంతో రష్యా, జర్మనీ మరియు జపాను దేశాలలో పర్యటించాడు. జపాను సహాయంతో భారత యుద్ధ ఖైదీలు, రబ్బరు తోట కూలీలు మరియు ఔత్సాహికులతో భారత జాతీయ సైన్యం ను ఏర్పాటు చేశాడు. జపాను ప్రభుత్వం అందించిన సైనిక, ఆర్థిక, దౌత్య సహకారాలతో ఆజాద్ హింద్ ప్రభుత్వం ను సింగపూర్ లో ఏర్పరచాడు. బోసు రాజకీయ అభిప్రాయాలు, జర్మనీ మరియు జపానుతో అతని మిత్రత్వం పై చరిత్రకారుల్లో భిన్నాభిప్రాయాలున్నాయి. కొందరు వీటిని విమర్శిస్తే, మరి కొందరు వాస్తవిక దృష్టితో చేసిన ప్రయత్నాలుగా బోసును అభిమానిస్తారు. అతని జీవితం లాగే మరణం కూడా వివాదాస్పదమైంది.

18 ఆగస్టు, 1945 లో తైవాన్ లో జరిగిన విమాన ప్రమాదం లో బోసు మరణించాడని ప్రకటించినప్పటికి, అతను ప్రమాదం నుంచి బయట పడి అజ్ఞాతం లోకి వెళ్ళాడని పలువురు నమ్ముతారు. జననం ఉండి మరణం లేని ఏకైక నాయకుడు నేతాజీ

## హిందూ టైగర్, శివసేన పార్టీ వ్యవస్థాపకుడు,

# మరాఠీల ఆరాధ్యదైవం బాల్ థాకరే

### -నేడు ఆయన జయంతి



బాల్ థాకరే జనవరి 23, 1926లో పూనేలో జన్మించాడు. దాదాపు ఐదు దశాబ్దాల పాటు మహారాష్ట్ర రాజకీయాలలో కాకుండా దేశ రాజకీయాలను సైతం ప్రభావితం చేసిన విలక్షణ వ్యక్తి బాల్ థాకరే. 1950లలో రాజకీయ వ్యంగచిత్రకారుడిగా (కార్టూనిస్టుగా) జీవనం ప్రారంభించిన థాకరే 1960 నాటికి సొంత రాజకీయ వారపత్రికను ప్రారంభించాడు. ముంబాయిలో మహ్రాష్ట్రేతరుల ఆధిపత్యాన్ని సహించక వారికి వ్యతిరేకంగా కార్టూన్లు వేసేవాడు. ఆ తర్వాత మరాఠా ప్రజల హక్కుల సాధనకై పోరాటం చేయడానికి 1966లో శివసేన పార్టీకి ఏర్పాటుచేశాడు. ''మహారాష్ట్ర మహారాష్ట్రీయులకే' అనే ఉద్యమంలో భాగంగా ముంబాయిని వదిలిపోవాలని ప్రవాసులను హెచ్చరించాడు. హిందూత్వను, హిందూ జాతీయవాదాన్ని కూడా బలపర్చాడు. జాతీయ రాజకీయాలలో భారతీయ జనతా పార్టీతో జతకట్టి కీలక పాత్ర వహించాడు. శివసేన పార్టీ స్థాపించినను 1995లో మహారాష్ట్రలో ఆ పార్టీ అధికారంలోకి వచ్చిననూ బాల్ థాకరే మాత్రం ప్రత్యక్ష రాజకీయాలలోకి రాలేదు, ఎన్నికలలో పోటీచేయలేదు. పార్టీ అధినేతగానే ఉంటూ పార్టీని నడిపించాడు. వివాదాస్పద వ్యాఖ్యలు చేయడానికి కూడా వెనుకంజ వేయలేదు.

86 ఏళ్ళ వయస్సులో నవంబర్ 17, 2012న ముంబాయిలోని తన నివాసం మాతోశ్రీలో మరణించాడు.

థాకరే స్థాపించిన ఆంగ్ల పత్రిక సామ్నా, హిందీ పత్రిక దోపహార్ సామ్నాలు సంతాపం ప్రకటించాయి. జాకెట్ పేజీలు, కవర్ పేజీలు కూడా పూర్తి నలుపులో ప్రచురించి ఆ పత్రికలు తమ విచారాన్ని వ్యక్తం చేశాయి. రెండు కవర్ పేజీలు పూర్తి నలుపు రంగులో ప్రచురించడం పత్రిక చరిత్రలో ఇదే తొలిసారి.

శివసేన అధినేత బాల్ థాకరే మృతదేహానికి సాయంత్రం ఆరు గంటలకు (నవంబర్ 17) దహన సంస్కారాలు జరిగినవి. సందర్శన కోసం శివాజీ పార్కులో థాకరే మృతదేహాన్ని ఉంచారు. అభిమానుల తాకిడితో శివాజీ పార్కు కిక్కిరిసి పోయింది. ముంబయి రోడ్లు కూడా జనసంద్రమయ్యాయి.

1966లో శివసేన ఆవిర్భావం సందర్భంగా సరిగ్గా బాల్ ఠాక్రే ప్రసంగించిన చోటే ఆయన చితిని ఏర్పాటు చేశారు. దసరా ఉత్సవాల్లో కూడా ఠాక్రే ఇక్కడి నుంచే ప్రసంగించేవారు. ముంబై పోలీసులు 21 తుపాకులు పేల్చి గౌరవ వందనం సమర్పించారు. ఠాక్రే భౌతికకాయం వద్ద మహారాష్ట్ర గవర్నర్ కె.శంకరనారాయణన్, ముఖ్యమంత్రి పృథ్వీరాజ్ చవాన్ పుష్పగుచ్ఛాలుంచి నివాళి అర్పించారు. ఎలాంటి అధికార పదవీ చేపట్టని ఠాక్రేకు పూర్తి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించడం విశేషం. మహారాష్ట్ర ప్రజలను కొన్ని దశాబ్దాల పాటు ప్రభావితం చేసినందుకు గౌరవంగా ప్రభుత్వం అధికార లాంఛనాలతో ఠాక్రేకు వీడ్కోలు పలికింది. గతంలో ఎన్నడూ బహిరంగ అంత్యక్రియలు జరగని శివాజీ పార్కులో ఠాక్రే అంత్యక్రియలకు అనుమతిచ్చింది. ముంబైలో 1920లో లోకమాన్య బాలగంగాధర్ తిలక్ అంత్యక్రియల తర్వాత బహిరంగ అంత్యక్రియలు జరగడం ఇదే తొలిసారి! శివాజీ పార్కుకు భారతీయ జనతా పార్టీ జాతీయ నేతలు లాల్ కృష్ణ అద్వానీ, అధ్యక్షుడు నితిన్ గడ్కరీ, అరుణ్ జైట్లీ, సుష్మా స్వరాజ్, మేనకా గాంధీ తదితరులు చేరుకున్నారు. 20 లక్షల మందికి పైగా పాల్గొన్న ఠాక్రే అంతిమయాత్ర, అంత్యక్రియలు జనసంద్రాన్ని తలపించింది. గత ఐదు దశాబ్దాల కాలంలో దేశంలో ఒక నేత అంత్యక్రియల్లో ఇంతమంది పాల్గొనడం ఇదే తొలిసారి అని భావిస్తున్నారు.

# రాంగ్ డైరక్షన్ లో గులాబీ పార్టీ

హైదరాబాద్, జనవరి 22 (ప్రజాకలం ప్రతినిధి):

తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పడి నెలన్నర కూడా కాలేదు. గట్టిగా నలభై రోజులు మాత్రమే అయింది. అయితే పదేళ్ల పాటు రెండు టర్మ్‌లు ప్రభుత్వం నిర్వహించిన బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం సమయంఇవ్వాలనుకోవడం లేదు. అనేక హామీలు ఇచ్చారని ఉ న్న పళంగా అమలు చేయాలని విమర్శలు ప్రారంభించారు. ఆరు గ్యారంటీ హామీలను వంద రోజుల్లో అమల్లోకి తెస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. ఉచిత బస్సుపథకాన్ని రెండు, మూడు రోజుల్లోనే అమల్లోకి తెచ్చేసింది. మిగతా పథకాల కోసం దరఖాస్తులు తీసుకుంది. ప్రస్తుతం అవి ప్రాసెస్‌లో ఉన్నాయి. ఏది ఏమైనా వంద రోజుల్లో అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వంచెబుతున్నప్పటికీ తగ్గడం లేదు. రోజు రోజుకు విమర్శల వేడి పెంచుతూనే ఉన్నారు. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు ముగిసినా మరో పరీక్ష రాజకీయ పార్టీలకు ఎదురుగా ఉంది. అదే పార్లమెంట్ ఎన్నికలు. జమిలీఎన్నికలు వద్దనుకున్న కేసీఆర్ గతంలో ఆరు నెలల ముందుగా అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లారు. ఇప్పుడు అదే పెద్ద సమస్యగా మారింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన వెంటనే పార్లమెంట్ ఎన్నికలు ఎదుర్కోవాల్సి వస్తోంది. గతం కంటే బీజేపీ మెరుగ్గా ఉంది. జాతీయ స్థాయి అంశాలపై ఓటింగ్ జరగడం ఖాయంగా మారింది. తెలంగాణ అంశాలు వెనుకబడి పోతున్నాయి. 2018లో అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచినప్పటికీ పార్లమెంట "ఎన్నికలు వచ్చే సరికి జాతీయ అంశాలపై ఓటింగ్ జరగడంతో బీజేపీ నాలుగు సీట్లు గెల్చుకుంది. కాంగ్రెస్ కూడా మూడు సీట్లు గెల్చుకుంది. బీఆర్ఎస్ తొమ్మిది సీట్లకు పరిమితమయింది. ఈ సారి అధికారంలో లేదు. అప్పటికన్నా బీజేపీ ఇప్పుడు బలంగా కనిపిస్తోంది ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఇప్పుడు బీజేపీకి ఉన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉ ంది. రెండు జాతీయ పార్టీల మధ్య బీఆర్ఎస్ తన పోరాటాన్ని కొనసాగించడం అంతతేలిక కాదు. అసలు బీఆర్ఎస్ ప్రస్తావన లేకుండా కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ అన్నట్లుగా పోలింగ్ సాగితే బీఆర్ఎస్ ఘోరమైన ఫలితాల్ని చూడాల్సి వస్తుంది.అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయినందుకే స్థానిక క్యాడర్ కాంగ్రెస్ బాటపడుతున్నారు. మన్సిపాలిటీలు, స్థానిక సంస్థల్లో ఉన్న క్యాడర్ అంతా కాంగ్రెస్ వైపు పరుగులు పెడుతున్నారు. వారిని ఆపడం బీఆర్ఎస్ పెద్దలకు సాధ్యం కావడం లేదు. రేపు పార్లమెంట్ ఎన్నికల్లో గత ఎన్నికల్లోసాధించిన సీట్లు అయినా సాధించకపోతే బీఆర్ఎస్ పార్టీని ఫోర్స్ గా నడపడం సాధ్యం కాదు. వలసలు పెరిగిపోతాయి. కాంగ్రెస్ పార్టీ, బీజేపీ బీఆర్ఎస్ నేతల్ని పంచుకునే ప్రమాదం ఉంది. బీఆర్ఎస్ మళ్లీ పుంజుకోవడంకష్టమన్న భావనకు వస్తే ఆ పార్టీలోని నేతలంతా తలోదారి చూసుకుంటారు. అందుకే.. ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల్లో ఖచ్చితంగా మెరుగైన ఫలితాల్ని సాధించాల్సిన అవసరం ఏర్పడింది. అందుకే సమయం కూడాఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పోరాటం ప్రారంభించిందన్న వాదన వినిపిస్తోందిఅప్పుడేనా అని కాంగ్రెస్ పార్టీ నుంచి.. ప్రజల నుంచి కూడా అభిప్రాయాలు వ్యక్తమవుతున్నా బీఆర్ఎస్ మాత్రం తగ్గకూడదని డిసైడయింది. ముప్పై యూట్యూబ్ చానళ్లు ఉంటే గెలిచేవాళ్లమని కేటీఆర్ అనుకున్నట్లుగా.. ఈ సారి పార్లమెంట్ ఎన్నికల్లో ఆ తప్పు జరగకూడదని పెద్ద ఎత్తున యూట్యూబ్ చానళ్లను రంగంలోకి దించుతున్నారనిరాజకీయవర్గాలు చెబుతున్నాయి. సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయన్సర్స్ ను కూడా రంగంలోకి దించుతున్నారు. ముందు ముందు బీఆర్ఎస్ కార్యకర్తల్ని రోడ్లపైకి ఎక్కించే కార్యక్రమం కూడా ఉంటుందని చెబుతున్నారు .పార్లమెంట్ ఎన్నికలకు మెూర నెలన్నరలో షెడ్యూల్ వచ్చే అవకాశం ఉంది. ఆ తర్వాత మొదటి విడతలోనే ఎన్నికలు జరుగుతాయి. అంటే ఎలా చూసినా రెండు నెలల సమయం ఉ ంది. కాంగ్రెస్‌కు వంద రోజుల సమయంఇస్తే ఆ లోపు లోక్ సభ ఎన్నికలు పూర్తయిపోతాయి. ఆ తర్వాత చేయగలిగిందేమీ ఉండదు. అందుకే బీఆర్ఎస్ తొందరపడుతోంది.బీఆర్ఎస్ ఇప్పుడే కాంగ్రెస్ పై పోరాటం చేయడానికి.. ఆ పార్టీపై వ్యతిరేకత ఉ ందనిచెప్పడానికి ప్రయత్నించేందుకు తొందరపడటానికి మరో కారణం కూడా ఉంది. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పది కన్నా తక్కువ లోక్ సభ సీట్లు సాధిస్తే.. ప్రజావెూదం కోల్పోయిందని.. ఆపరేషన్ ఆకర్ష్ ప్రయోగించి..ప్రభుత్వాన్ని మార్చవచ్చన్న ఆలోచన కూడా బీఆర్ఎస్ కు ఉ ందంటున్నారు. బీజేపీ సహకారంతో ఇలాంటివి ఇతర ప్రభుత్వాల్లో జరిగా యి. అందుకే కాంగ్రెస్ ను వీలైనంత తక్కువ స్థానాలకు పరిమితం చేయాలనిఅప్పుడే యుద్ధం ప్రారంభిం చారని అంటున్నారు. అయితే ప్రభు త్వానికి కనీస సమయం ఇవ్వకుండా.. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న నేతలు పోరాటం ప్రారంభిస్తే ప్రజలు స్పందించ అవకాశాలు తక్కువగా ఉంటా యని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. కానీ బీఆర్ఎస్‌కు మరో మార్గం లేదు. ఎవరేమనుకున్నా యుద్ధరంగంలోకి దిగాల్సిందే. అదే చేస్తోంది.

# పాఠాలు బోధించిన ఎంపీడీవో



కాల్వ శ్రీరాంపూర్,జనవరి22:(ప్రజా కలం ప్రతినిధి)మండల అభివృద్ధి, పరిపాలనపరమైన అంశాలను పర్యవేక్షించే మండల ఉన్నతాధికారి సోమవారం ఉపాధ్యాయునిగా అవతారం ఎత్తారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఇంగ్లీష్ గ్రామర్ బోధించారు. తాను అధికారిగానేకాకుండా ఉపాధ్యాయునిగా కూడా పాఠాలు బోధిస్తానని నిరూపించారు.పిల్లలకు ఇంగ్లీష్ పాఠాలు చక్కగా బోధించి,అందరికీ ఆదర్శంగా నిలిచారు.వివరాల్లోకి వెళితే కాల్వశ్రీరాంపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.రామ్మోహనా చారి సోమవారం సాయంత్రం ఎంఈఓ ఆరెపల్లి రాజయ్యతో కలిసి వెన్నంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు.ఎస్ఎస్సి విద్యార్థినీ, విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పరిశీలించారు.తనకు ఆంగ్ల భాషలో ఉన్న పరిజ్ఞానం మేరకు భూత,వర్తమాన,భవిష్యత్తు కాలాలకు సంబంధించిన వ్యాకరణాంశాలను పిల్లలకు చక్కగా బోధించారు.తాను ఒక ఉన్నతాధికారిగానే కాకుండా ఉపాధ్యాయునిగా కూడా పనిచేయగలనని నిరూపించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో రామ్మోహనాచారి ఎస్ఎస్సి పిల్లలకు నిర్వహిస్తున్న ప్రత్యేకతల గురించి ఆరాదీశారు.వేకప్ కాల్స్ చేస్తున్నారా,పిల్లల్ని గ్రూపులుగా చేసి,దత్తత తీసుకున్నారా అని హెచ్ఎం,ఉపాధ్యాయులను వివరాలు అడిగి,తెలుసుకున్నారు. పిల్లలందరూ ప్రత్యేక తరగతులకు తప్పకుండా హాజరయ్యేలా చూడాలని కోరారు.

అనంతరం పిల్లలను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని,తల్లిదండ్రుల తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని కోరారు.మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామ్మోహనాచారి పాఠశాల పిల్లలకు పాఠాలు బోధించడం పట్ల ఆయనను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు హరీష్,ఉపాధ్యాయునీ,ఉపాధ్యాయులు, పిల్లలు,పలువురు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం నూతన జిల్లా కమిటీ ఎన్నిక




పెద్దపల్లి,జనవరి 22:(ప్రజా కలం ప్రతినిధి) పెద్దపల్లి సమాచార హక్కు చట్టం జిల్లా కమిటీ సోమవారం సమాచార హక్కు చట్టం జాతీయ సెక్రెటరీ,ఉస్తెం శ్రీనివాస్,రాష్ట్ర అధ్యక్షులు ఎనగందుల వెంకటేశ్వర్లు ల అదేశాల మేరకు జిల్లా కార్యాలయంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.జిల్లా ఉపాధ్యక్షుడిగా సిరికొండ నిశాంత్,ప్రధాన కార్యదర్శిగా చిలుముల రాజేష్,ఆర్గనైజింగ్ సెక్రటరీగా రాజు రెడ్డి,సోషల్ మీడియా అధ్యక్షులుగా తిగుట్ల విష్ణువర్ధన్ లు ఎన్నికయ్యారు.వీరికి జిల్లా అధ్యక్షులు కల్లేపల్లి సాగర్,జిల్లా జనరల్ సెక్రెటరీ జిలుకర రాకేష్ లు నియామక పత్రాలు అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ సామాన్యునికి సమాచార హక్కు చట్టం వజ్రాయుధం లాంటిదని ప్రతి సామాన్యుడు చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు.సమస్యలను పరిష్కరించడంలో సమాచార హక్కు చట్టం ప్రతి పౌరునికి ఒకేలా ఉంటుందని దేశంలో ఎక్కడైనా అవినీతి జరిగిన ప్రశ్నించే మనస్తత్వం ఉన్న ఏ వ్యక్తి అయినా సమాచార హక్కు చట్టం ద్వారా తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈర్ల మహేష్,కొంద్ర వివేక్, దొమ్మటి హరీష్,అంబాల కుమార్,లు ఉన్నారు.

## బుగ్గారం లో మార్మోగిన శ్రీరామనామం



బుగ్గారం ప్రజకాలం ప్రతినిధి: అయోధ్యలో శ్రీ రామచంద్రుని ప్రాణ ప్రతిష్ట సందర్భంగాజగిత్యాల జిల్లా లోని బుగ్గారం మండల కేంద్రము లో గల హనుమాన్ దేవాలయంలో శ్రీరామ భజన కార్యక్రమాన్ని సోమవారం సాయంత్రం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు హాజరై వారిదైన శైలిలో భక్తి కీర్తనలు ఆలపించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజన పరులకు, భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇంచార్జీ సర్పంచ్ నగునూరి రామకృష్ణ, మాజీ సర్పంచ్ మసర్ధి రాజిరెడ్డి, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, విడిసి అధ్యక్షులు నక్క చంద్రమౌళి, ఉపాధ్యక్షులు సుంకం ప్రశాంత్, కోర్ కమిటీ వైస్ చైర్మన్ లు పెద్దనవేని రాగన్న, విలాసాగరం ఆనందం, మార్కెట్ కమిటీ చైర్మన్ జంగ శ్రీనివాస్ కళ్లెం నగేష్, చుక్క విశాల్, కాంగ్రెస్ నాయకులు నగునూరి నర్సా గౌడ్, పొనకంటి కైలాసం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

### పురాతన భక్తాంజనేయ స్వామి ఆలయంలో

# శ్రీరామ కీర్తన, రామ కోటి రచన

### అయోధ్య ఆలయ ప్రతిష్ట దృశ్య శ్రావణం - మహా అన్నదానం

రాయికల్,జనవరి 22(ప్రజాకలం ప్రతినిధి)

రాయికల్ పట్టణంలో ప్రాచీన బద్దాల పురం(పద్మ దేవి పురం) శ్రీశ్రీ పురాతన భక్త ఆంజనేయ స్వామి ఆలయంలో దాదాపు 1500 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ ఆలయంలో త్రయంబకేశ్వర శివలింగం హనుమాన్ విగ్రహాలు గత సంవత్సరం క్రితం బయటపడడంతో ఆలయ కమిటీ మరియు వందేమాతరం యూత్ సభ్యులు పూజలు నిర్వహిస్తుంటారు హిందువుల చిరకాల వాంఛ 500 సంవత్సరాల పోరాటం అనంతరం అయోధ్య రామ మందిరంలో బాల రామ విగ్రహ ప్రతిష్ట అయిన విశిష్ట సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయంలో బ్రహ్మనోత్తాములచే ప్రత్యేక పూజలు జరుగగా వేలాది తరలి వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు ప్రాంగణంలో భక్తులచే శ్రీరామ కోటి రచనలు భక్తులచే రామ కీర్తన పారాయణం తో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది అనంతరం అయోధ్య ఆలయ ప్రతిష్ట లైవ్(దృశ్య శ్రావణం) ను భక్తులు ఆసక్తిగా తిలకించారు అనంతరం చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి మరియు అన్నదాన కార్యక్రమం



నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సామల సతీష్, చింతకుంట సాయికుమార్, చింత రాజేష్, వాసం జలంధర్, ధర్మా జాగరణ సమితి కార్య వీబాగ్ సురేందర్,వందే మాతరం యూత్ సభ్యులు వాసాల రాంప్రసాద్,చింతకుంట రాజేష్,నాగరాజ్,ప్రశాంత్,గౌతమ్, రాజు,తేజ,అంజి,మారుతి,రంజిత్,ప్రవీణ్ బాలు,వినోద్, మనోజ్,శశి, మనో,సురేష్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంఛార్జి సర్పంచ్ గా రామకృష్ణ



బుగ్గారం ప్రజాకలం ప్రతినిధి: బుగ్గారం మండల కేంద్రంలో ఇటీవల గ్రామ సర్పంచ్ ని జిల్లా కలెక్టర్ట్ తొలగించగా సోమవారం రోజున ఇంచార్జి సర్పంచ్ గా ఉప సర్పంచ్ నగునూరి రామకృష్ణ గౌడ్ ను నియమించారు .ఈ సందర్భంగా పలువురు నాయకులు సన్మానించారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుచెందేర్, కో ఆప్షన్ రహమాన్,మసర్ధి రాజిరెడ్డి, నగునూరి రామగౌడ్,జంగ శ్రీనివాస్ నర్సాగౌడ్, నక్క జితేందర్, మల్లేశం, లింగన్న, సతన్న తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ రామ రామేతి రామే రామే మనోరమే



రాయికల్,జనవరి 22(ప్రజాకలం ప్రతినిధి) శ్రీ రాఘవుడు నీలిమేఘ శ్యాముడు ఏకపత్ని వ్రతుడు సుగుణాల దాముడు పితృ వాక్య పరిపాలకుడు రాముని గూర్చి ఇలా చెబుతూ పోతే రామునికి ఎన్నో విశేషణాలు ఎన్నో కారణజన్ముడనే అయినా మానవ మాతృడిగా మనలో ఒకడిగా ఈ నేల మీద జీవించినాడు దశావతారంలో ఎక్కువగా ప్రాచుర్యం పొందింది రాముడి గాదే అందుకే రాముడు కల్యాణానికి ఆకాశమంత పందిరి వేసి ఊరంతా పీటలు వేసి ఏటా ఘనంగా జరుపుతారు రాముడు జీవితంలోని ప్రతి కట్టము వేడుక మనసెరిగిన వాడు మా దేవుడు శ్రీ రాముడు అంటూ కొలిచే జాతి మన హిందూ జాతి అందుకే శ్రీరాముడికి ప్రతి గ్రామీణ ఆలయాలు కనిపిస్తాయి రాముడు పుట్టిన అయోధ్యలో రాములోరి గుడిని కొత్తగా నిర్మించిన సందర్భంగా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో సనాతన హిందూ ధర్మ ఐక్యవేదిక అల్లీపూర్ ఆధ్వర్యంలో పురోహితులు అంగడి భువనేశ్వర్,గురులింగ మఠం విక్రమ్ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించి గ్రామస్తుల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి ఎంపీటీసీ,మోర విజయలక్ష్మి వెంకటేష్, ఫాక్స్ చైర్మన్ రాజలింగం,మాజీ ఎంపీటీసీ బాలే చంద్రశేఖర్,జగిత్యాల రూరల్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ చిట్యాల భూమయ్య, నామాని లక్మి నర్శయ్య, ఆలయ చైర్మన్ నామని శేఖర్ హనుమాన్ భజన మండలి సభ్యులు వివిధ హెూదాలో ఉన్న నాయకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చుక్క గంగారెడ్డి కి సేవారత్న

### - ఎంపిక పత్రాన్ని అందజేసిన జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ



బుగ్గారం ప్రజకలం ప్రతినిధి: జగిత్యాల జిల్లాకు చెందిన ప్రముఖ ఉద్యమకారుడు,సీనియర్ జర్నలిస్ట్,హక్కుల సాధన పోరాట యోధుడు,తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి సేవారత్న నేషనల్ అవార్డ్ - 2024 కు ఎంపికయ్యారు. ఈ ఉద్యమ కారుడి సేవలను, ఉద్యమాలను, వాటి ఫలితాలను బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ కమిటీ ఆఫ్ ఇండియా గుర్తించి, ఎంపిక పత్రాన్ని జారీ చేసింది. ఆదివారం సాయంత్రం హైదరబాద్ లోని జాతీయ కార్యాలయంలో జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో అవార్డ్ సెలక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్ అయిన బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా సేవారత్న నేషనల్ అవార్డ్ కు ఎంపికైన పత్రాన్ని చుక్క గంగారెడ్డి కి అందజేసి, అభినందించారు. ఫిబ్రవరి 11న ఆంధ్ర ప్రదేశ్ లోని తిరుపతిలో నిర్వహించే బహుజన రైటర్స్ 7వ సౌత్ ఇండియా కాన్ఫరెన్స్ సందర్భంగా సేవా రత్న నేషనల్ అవార్డ్ ను చుక్క గంగారెడ్డి కి అందజేయనున్నట్లు నల్లా రాధాకృష్ణ ఒక ప్రకటనలో వెల్లడించారు. అవార్డ్ సెలక్షన్ కమిటీ మెంబర్ తాల్లపెల్లి సురేందర్ తో పాటు తెలంగాణ రాష్ట్ర కమిటీ సూచనలతో చుక్క గంగారెడ్డి ఉద్యమ సేవలను, వాటి ఫలితాలను పరిశీలించిన అనంతరం అవార్డ్ కు ఎంపిక చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

సౌత్ ఇండియా లోని ఆరు రాష్ట్రాలైన ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక, పుదుచ్చేరి రాష్ట్రాల నుండి సుమారుగా 600 మంది డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్ కి హాజరు అవుతారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ తో పాటు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యం.యం. గౌతమ్, రాష్ట్ర కో - ఆర్డినేటర్ హనుమాండ్ల విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## అబ్బురప పరిచిన రామ లక్ష్మణ జానకి..హనుమాన్ అవతారాలు




పెద్దపల్లి,జనవరి22:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) అయోధ్యలో రామ్ లల్ల ప్రాణ ప్రతిష్ట సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలోని గాయత్రి విద్యా నికేతన్ లో సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యూకేజీ విద్యార్థులు రామ లక్ష్మణ జానకి మరియు హనుమ అవతారంలో అబ్బురపరిచారు.రామనామ సంకీర్తనలు చేస్తూ పిల్లలు నృత్యాలు పలువురిని అకట్టుకున్నాయి.ఈ సందర్బంగా గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ శ్రీనివాస్ రామతత్వం గురించి పిల్లలకి వివరించారు.కరస్పాండెంట్ రజని దేవి రాముని లోని సుగుణాలను అందరూ అలవర్చుకోవాలని విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు,తదితరలు పాల్గొన్నారు.

## బాలరాముడి ప్రాణ ప్రతిష్టను వీక్షించిన దుగ్యాల



పెద్దపల్లి,జనవరి22:(ప్రజాకలం ప్రతినిధి) పెద్దపల్లి మున్సిపల్ పరిదిలోని చందపల్లి శ్రీరామ,పంచముఖ హనుమాన్ దేవాలయంలో సోమవారం అయోధ్య రామ మందిరంలో బాల రాముడి ప్రాణ ప్రతిష్టను వీక్షించారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ హాజరై బాల రాముడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని భక్తులతో కలిసి తిలకించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మహంత కృష్ణ,బీజేపీ నాయకులు తంగడ రాజేశ్వరరావు,శీలారపు పర్వతాలు,మేకల శ్రీనివాస్,తదితరులు పాల్గోన్నారు.

## వికసిత భారత్ సంకల్ప యాత్ర

గొల్లపల్లి జనవరి 22 (ప్రజ కలం ప్రతినిధి) జగిత్యాల జిల్లా గోల్లపల్లి మండలం ఇసురజుపల్లి వెనుగుమట్ల గ్రామంలో వికసిత భారత్ సంకల్ప యాత్ర అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.దేశంలోని పేద ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అట్టడుగు స్థాయికి చేరవేయడం కోసమే వికసిత భారత సంకల్పయాత్ర చేపట్టడం జరిగింది. వికసిత భారత్ సంచార యాత్ర ప్రోగ్రాంలో భాగంగా శ్రీమంతాలు అన్నప్రాసన అక్షరాభ్యాసం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అంగన్వాడీ సూపర్వైజర్ జ్యోతి అంగన్వాడీ టీచర్లు పద్మ ,సత్య, శ్యామల త,సునీత ,శాంత గ్రామ సర్పంచులు పాల్గొన్నారు



# శ్రీరామ నామ స్మరణతో మారు మ్రోగిన పల్లెలు

రాయికల్,జనవరి 22(ప్రజాకలం ప్రతినిధి) అయోధ్యలో శ్రీ బాల రామ విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహెూత్సవం సందర్భంగా రాయికల్ మండలం వ్యాప్తంగా పలు గ్రామాల లోనీ శ్రీరామ, ఆంజనేయ స్వామి దేవస్థానాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఉత్సవ విగ్రహాలను గ్రామ పురవీధుల వెంట శ్రీరాముల వారి భక్తి గీతాలతో భజన కార్యక్రమాలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గ్రామాలలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఇటిక్యాల గ్రామంలో

హనుమాన్ దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో అయోధ్య బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ప్రత్యేక పూజలు అర్చనలు చేశారు.అనంతరం సీతారాములను పల్లకిలో పెట్టుకొని పురవీధుల గుండా ఊరేగింపుగా రగా మహిళలు మంగళహారలతో స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కాట్లే రాజారెడ్డి,సర్పంచ్ సామాల లావణ్య వేణు,ఎంపిటిసి కొమ్ముల రాధా ఆదిరెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్ మహిపతిరెడ్డి, బిజెపి మహిళా మండల అధ్యక్షురాలు బద్దం సుజాత, బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు సుంకిశాల సత్తయ్య గౌడ్,ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ నాయకులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మైతాపూర్ గ్రామం లో

అయోధ్య బాలరాముడు ప్రాణ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమాన్ని మండలం మైతాపూర్ గ్రామంలో స్థానిక అభయాంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, రామ సంకీర్తనలు సీతారాముల కళ్యాణం నిర్వహించారు ,





అనంతరం ప్రత్యక్ష ప్రసారం ద్వారా ఎల్ఈడి స్క్రీన్ పై ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు పెద్ద మొత్తంలో వీక్షించారు అనంతరం పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మైతాపూర్ శ్రీరామ తీర్థ క్షేత్ర ట్రస్టు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

దావనపల్లి గ్రామం లో

దావనపల్లి గ్రామం లో ఈరోజు అయోధ్య శ్రీ రాముని ఆలయం ప్రాణ ప్రతిష్ట సందర్భంగా గ్రామం లో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం అన్నదాన కార్యక్రమం ను ప్రారంభించిన జడ్పిటిసి జాదవ్ అశ్విని.ఈ కార్యక్రమం లో యూనియన్ బ్యాంక్ మేనేజర్ తిరుపాల్ నాయక్,సర్పంచ్ భుక్య యమునా రవి,ఉప సర్పంచ్ భిక్య నాయక్ ,ఆలయ చైర్మన్ రాములు,సెయింట్ మోర్చా అధ్యక్షుడు తిరుపతి,బిఆర్ఎస్ యువ అధ్యక్షుడు వెంకటేష్,నాయకులు మరియు గ్రామప్రజలు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

రాయికల్,జనవరి 22(ప్రజాకలం ప్రతినిధి) లయన్స్ క్లబ్ ఆఫ్ రాయికల్ వారి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం. సోమవారం రోజు ప్రభుత్వ హై స్కూల్ వద్ద నుండి కరీంనగర్ రేకుర్తి కంటి వైద్యశాలకు 40 మందిని ఆపరేషన్ నిమిత్తం పంపడం జరిగింది. మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు గారు మాట్లాడుతు లయన్స్ క్లబ్ వారు చేపట్టిన అనేక కార్యక్రమం లో వారి వంతు సహాయ సహకారాలు అందిస్తూ సేవలు చేయడాన్ని అభినందిచారు.ఇట్టి కార్యక్రమం లో జెడ్ సి కాటిపెల్లి రాంరెడ్డి, డిసి మ్యాకల రమేష్,అధ్యక్షులు కొమ్ముల ఆదిరెడ్డి, కార్యదర్శి, శ్రీకాంత్,క్యాషియర్ గంట్యాల ప్రవీణ్,కడకుంట్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆకట్టుకుంటున్న బాల రాముడి ముగ్గులు




జగిత్యాల ప్రతినిధి జనవరి 22 : అయోధ్యలో శ్రీరాముడి విగ్ర ప్రాణ ప్రతిష్ట సందర్భంగా పలువురు మహిళలు వేసిన ముగ్గురు విశేషంగా ఆకట్టుకున్నాయి మహిళలు భక్తి భావంతో బాలరాముడి ముగ్గులు వేసి తమ భక్తిని చాటుకున్నారు. ఎంతో ఏకాగ్రతతో బాలరాముడి ముగ్గుని వేసిన మహిళలను, యువతులను, చిన్నారులను ఆయా కాలనీల ప్రజలు కాలనీ ప్రజలను అభినందిస్తున్నారు.

# ఘనంగా శ్రీరామ నామ జపం



మెట్ పల్లి, జనవరి 22 (ప్రజాకలం ప్రతినిధి) : పట్టణంలోని గాజుల పేట లో గల కింగ్స్ ఆఫ్ గాజులపేట యూత్ ఆధ్వర్యంలో బాలరాముని ప్రతిష్ఠాపన సందర్భంగా ప్రత్యేక పూజలు భజన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉజగిరి శ్రీనివాస్, దానవేణి గంగాధర్, ఈర్ణపెల్లి నవీన్, ద్యావనపల్లి గణేష్ , రాజు, ప్రణయ్, గంగాధర్, శ్రీను, నరేందర్, అంగన్ వాడి మాదస్తూ లక్ష్మీ, పుల్ల సౌజన్య పాల్గొన్నారు

# ఘనంగా బాల రాముని ప్రాణప్రతిష్ట వేడుకలు



రుద్రంగి, జనవరి 22, (ప్రజాకలం ప్రతినిధి) అయోధ్య రామమందిరంలో బాల రాముడి ప్రాణప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా శ్రీ రామా జన్మభూమి తీర్ధ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం రుద్రంగి మండలకేంద్రంలోని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసారు. ఉదయం నుండే హనుమాన్ మందిరానికి భక్తులు పోటెత్తారు. ప్రతి ఇంటిపై కాషాయపు జెండా ఎగురవేసి భక్తిని చాటుకున్నారు. జై శ్రీరాం అంటు ఆలయ ఆవరణలో భజనలు చేసారు. అలాగే భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం మరియు ట్రస్టు సభ్యులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.


# ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్

రుద్రంగి, జనవరి 22, (ప్రజాకలం ప్రతినిధి) బాల రాముడి ప్రాణప్రతిష్ట సందర్భముగా రుద్రంగి మండలకేంద్రంలోని హనుమాన్ ఆలయంలో వేములవాడ



ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని సర్పంచ్ తర్రె ప్రభలత మనోహర్ తో కలిసి ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అయోధ్య లో రామమందిరం నిర్మించి బాలరాముడిని ప్రతిష్టించడం గర్వంగా ఉందన్నారు. రామ జన్మభూమి అయోధ్యలో ఆ యుగపురుషుని ప్రతిష్టపాన మహోత్సవన్ని దేశమంతటా పండుగల జరుపుకోవడం సంతోషకరమని, బాల రాముడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసినట్టు ఆయన తెలిపారు.

# హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



కాల్వ శ్రీరాంపూర్,జనవరి 22:(ప్రజా కలం ప్రతినిధి)అయోధ్య బాల రాముడి ప్రాణ ప్రతిష్టాపన సందర్భంగా మండలంలోని లక్ష్మీపురం గ్రామ హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సోమవారం ప్రత్యేక పూజలు చేపట్టారు.గ్రామస్తులు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నరు.ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు సర్పంచ్ బండ రవీందర్ రెడ్డి, గ్రామస్తులు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవెన సదయ్య,ప్రజా ప్రతినిధులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకుంటున్న సీతారాముల ముగ్గు

కాల్వ శ్రీరాంపూర్,జనవరి 22:(ప్రజా కలం ప్రతినిధి)అయోధ్యలో శ్రీరాముడి విగ్ర ప్రాణ ప్రతిష్ట సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలోని ఆలయంలో



పలువురు మహిళలు ముగ్గులు వేసి విశేషంగా ఆకట్టుకున్నాయి. మహిళలు భక్తి భావంతో బాలరాముడి ముగ్గులు వేసి తమ భక్తిని చాటుకున్నారు.మండలంలోని మల్యాల గ్రామంలో ని శ్రీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో దేవాలయ పురోహితులు నిట్టురి సతీష్ శర్మ సతీమణి సరిత శర్మ ఏకాగ్రతతో సీతారాముల ముగ్గు వేసి భక్తిని చాటారు.బాలరాముని విగ్రహ ప్రతిష్టాత్మక సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల్లో తెల్లవారుజామున నుండి ఆలయాల్లో భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలు నిర్వహించి రామనామ జేపం చేసుకుంటూ ప్రత్యేక పూజలు చేపట్టారు.

# పోలీసులు వృత్తినైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

## - జిల్లా అదనపు ఎస్పీ ప్రభాకర రావు






జగిత్యాల క్రైమ్, జనవరి 22 (ప్రజాకలం ప్రతినిధి) : అన్నిస్థాయిలకు చెందిన పోలీసులు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం ద్వారా సమర్ధవంతమైన సేవలందించవచ్చని జిల్లా అదనపు ఎస్పీ ప్రభాకర రావు తెలిపారు. జిల్లా సాయుధ ధళా పోలీసులకు వార్షిక మొబిలైజేషన్ ను జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు ఈరోజు జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయం లో జిల్లా అదనపు ఎస్పీ అధికారికంగా ప్రారంభించినారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఏఆర్ విభాగం యొక్క పాత్ర చాలా కీలకమని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పరోక్షంగా, ప్రత్యక్షంగా ఆర్మడ్ రిజర్వ్ పోలీసులు ఎంతగానో కృషి చేస్తున్నారని తెలియజేశారు. జిల్లాలో వివిధ రకాల విధులను నిర్వర్తిస్తూ, సంవత్సరంలో ఒకసారి అందరూ కలిసి అట్టి విదులలో తమ అనుభవాలను పంచుకుంటూ క్రమశిక్షణతో ముందుకెళ్లడానికి ఈ మొబలైజేషన్ ఎంతగానో ఉపయోగపడు తుందని అన్నారు. వార్షిక మొబిలైజేషన్ ను ప్రతి సంవత్సరం కు ఒకసారి జిల్లా సాయుధ దళ పోలీసులకు నిర్వహిచడం జరుగుతుందని. ఈ వార్షిక మొబిలైజేషన్ లో వారి విధుల గురించి రెండు వారాల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఇందులో శరీర ధారుడ్యం, చురుకుదనం ఉండుటకు, నేటి సమాజంలో జరుగుతున్న అనేక రకాల నేరాలను నియంత్రించడానికి, విధులలో అప్రమత్తతకై ఆయుధాల పరిజ్ఞానము, పెరేడ్ శిక్షణ, యోగ, వ్యాయామం మరియు ఫైరింగ్ లాంటి అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ మొబిలైజేషన్ సరైన విధంగా ఉపయోగించుకొవాలి అని అన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకరావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (ఏ.ఆర్) భీమ్ రావ్, ఆర్.ఐ లు జానీమియా, వేణు, ఆర్. ఎస్సై. మరియు సాయుధ ధళా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- 10వ తరగతి ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా పని చేయాలి
- ప్రతి జిల్లా అధికారి రెండు ప్రభుత్వ పాఠశాలలకు ఇంచార్జిగా నియామకం
- సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



పెద్దపల్లి,జనవరి 22:(ప్రజా కలం ప్రతినిధి)ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ, అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.ఓదెల మండలం శానగొండ గ్రామానికి చెందిన బి.చేరాలు గ్రామ శివారులో గల సర్వే నెంబర్ 93 లో 2 ఎకరాల 27 గుంటల వ్యవసాయ భూమిలోని బావికి ఆర్ అండ్ బి రోడ్డుకు మధ్యలో ఉన్న మత్తడి ఒర్రెను కూల్చడం వలన వచ్చే వరద నీరుతో తన బావి కూలిపోయే అవకాశం ఉన్నందున ప్రస్తుతం బావికి నీరు రాకుండా గోడ నిర్మాణం చేసి తగిన న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్ అండ్ బి అధికారులకు రాసి పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ప్రజావాణి కార్యక్రమానికి ముందు కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ,రాబోయే పదవ తరగతి పరీక్షలో వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ఫలితాల సాధన దిశగా తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు.జిల్లాలో 10వ తరగతి విద్యార్థులందరికి ఉదయం ఉపాధ్యాయులు,పంచాయతి కార్యదర్శుల,ఇతర అధికారుల ద్వారా వేకప్ కాల్స్ చేసి పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నామని అన్నారు.వెనుకబడిన విద్యార్థుల కోసం ముఖ్యమైన పాఠ్యాంశాలతో కూడిన వర్క్ బుక్ తయారు చేసి అందించామని కలెక్టర్ తెలిపారు.10వ తరగతి పరీక్షలో ఆశించిన ఫలితాల సాధన కోసం జిల్లాలోని ప్రతి రెండు ఉన్నత పాఠశాలలకు జిల్లా అధికారులను ఇంచార్జిలుగా నియమిస్తున్నామని,సదరు పాఠశాలలో నిర్ధేశించిన షెడ్యూల్ ప్రకారం ప్రత్యేక తరగతులు,వేకప్ కాల్స్ మొదలైనవి కట్టుదిట్టంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సైతం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రతిరోజు కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్ చేయడం జరుగుతుందని, అదనపు కలెక్టర్లు,ఉన్నతాధికారులు సైతం తల్లిదండ్రులకు ఫోన్ చేసి పిల్లలు చదువుకునేలా ఇంటిలో ఆహ్లాదకరమైన ప్రశాంత వాతావరణ కల్పించాలని కోరాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సి.హెచ్.మధుమోహన్,కలెక్టరేట్ ఏ.ఓ.శ్రీనివాస్,జిల్లా అధికారులు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ - వివిధ శాఖల ద్వారా ఆకర్షణీయమైన స్టాల్స్ ఏర్పాటు చేయాలి
- పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలి
- అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తున్న సిబ్బంది వివరాలు ప్రశంసా పత్రాలకు జనవరి 24 లోపు ప్రతిపాదించాలి
- గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి,జనవరి 22:(ప్రజా కలం ప్రతినిధి)జిల్లాలో గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు అవసరమైన పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ,జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సమీక్షించారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,గణతంత్ర దినోత్సవం నాడు వివిధ శాఖల ద్వారా ఆకర్షణీయమైన స్టాల్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో అత్యుత్తమ సేవలు అందిస్తున్న ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించాలని నిర్ణయించామని,ఇందుకు అనుగుణంగా ప్రతి కార్యాలయం నుంచి ప్రతిపాదనలు జనవరి 24 లోగా సమర్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు.వేడుకలకు సంబంధించి ప్రోటోకాల్ పాటిస్తూ సీటింగ్ ఏర్పాటు చేయాలని,పరేడ్ గ్రౌండ్,స్టేజ్ ఏర్పాట్లు,త్రాగునీటి సరఫరా,పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లను సంబంధిత శాఖ అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని ఆయన సూచించారు.అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థినీ, విద్యార్థులతో పెద్ద బృందాలతో నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని విద్యాశాఖ అధికారినీ అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం జిల్లాలోని విఐపిలందరికీ తప్పనిసరిగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆహ్వానం పత్రిక అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించి వివరిస్తూ కలెక్టర్ సందేశాన్ని క్లుప్తంగా తయారు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో ఆర్డీవో సి.హెచ్.మధుమోహన్,కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్,జిల్లా అధికారులు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గోన్నారు.




# సమ్మేళనంలో అభినందన వెల్లువ

మెట్పల్లి, జనవరి 22 (ప్రజాకలం ప్రతినిధి) :మండలంలోని పెద్దాపూర్ క్యాంపుకు చెందిన పద్యకవి, ఉపన్యాసకులు, నిర్మల భారతి, కవియాత్ర వ్యాఖ్యాత, సంస్కృత భాషా ప్రచార సమితి, ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాదు, నిజామాబాదు వ్యవస్థాపక అధ్యక్షులు, మల్లినాథసూరి కళాపీఠం సంస్థాన్ జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షులు బి. వెంకట్ హైదరాబాదులోని త్యాగరాయ గాన సభ ప్రధాన వేదికలో ఐ ఎస్ ఓ గుర్తింపు పొందిన శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ సాహితీ సంస్థ ఆధ్వర్యములో జరిగిన సాహితీ సౌరభాలు, 127 వ జాతీయ శతాధిక కవి సమ్మేళనం, యూత్ ఫెస్ట్ అంతర్జాతీయ సాహితీ సంస్థ శ్రీ శ్రీ కళావేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్, అంతర్జాతీయ కన్వీనర్ రమావతి జాతీయ మహిళా అధ్యక్షురాలు చిట్టె లలిత, తెలంగాణ మహిళా అధ్యక్షురాలు నల్లా భాగ్యలక్ష్మీ, జబర్దస్త్ కళాకారులు మురళీధర్, అంతర్జాతీయ కిన్నెర కళాకారులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మొగులయ్య చేతుల మీదుగా జాతీయ కవి సమ్మేళన సాహితీ పురస్కారాన్ని స్వీకరించారు. వెంకట్ రామరమ్యరమణీయమ్ పద్యాలను ఆలపించారు. సంస్కృత భాష వైభవాన్ని గేయ రూపంలో ఆలపించారు. తెలుగుభాష వ్యాకరణ సూత్రాలపై పాటను పాడారు. కవులు, కళాకారులు, ఉపన్యాసకులు, ఉపాధ్యాయులు తదితరులు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## (సి.ఈ.ఐ.ఆర్) అప్లికేషన్ ద్వారా 24 గంటల్లో బాధితురాలికి ఫోన్ అందజేసిన

# ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్



జగిత్యాల క్రైమ్, జనవరి 22 (ప్రజాకలం ప్రతినిధి) : జగిత్యాల కేంద్రంలో గల ఓల్డ్ బస్టాండ్ సమీపంలో అర్చన అనే మహిళ తన మొబైల్ ను పోగొట్టుకోగా వెంటనే ఆ సమాచారాన్ని ( సి.ఈ.ఐ.ఆర్ ) పోర్టల్ ద్వారా నమోదు చేసుకోగా ఆ మొబైల్ ను ట్రైస్ చేసి బాధితురాలికి కు అందజేసిన ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ మాట్లాడుతూ దొంగతనానికి లేదా పోయిన మొబైల్ ని తిరిగి పొందడానికి ( సి.ఈ.ఐ.ఆర్ ) అప్లికేషన్ ఎంతో దోహదపడుతుందని అన్నారు. పోయిన లేదా దొంగతనానికి గురైన మొబైల్ యెక్క వివరాలను ( సి.ఈ.ఐ.ఆర్ ) పోర్టల్ లో నమోదు చేసినట్లయితే త్వరగా ట్రైస్ చేసి బాధితులకు ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# మెట్ పల్లి రామాలయంలో అన్నదానం



మెట్ పల్లి, జనవరి 22 (ప్రజాకలం ప్రతినిధి) :అయోధ్య లో శ్రీరాముల వారి ప్రాణ ప్రతిష్ట పురస్కరించుకొనిఆలయంలో హెూమము సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వాములవారి కి ప్రత్యేక పూజలు చేశారు.వారి కీర్తనలు భక్తులు భజనలు కీర్తనలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. పురాతనమైన దేవస్థానం కాశీబాగ్ హనుమాన్ ఆలయంలో సీతారాములకు, ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం అన్నదానం చేశారు.

# ఆడపిల్లల్ని రక్షిద్దాం.. ఆడపిల్లల్ని చదవనిద్దాం..

## ఆడపిల్లల్ని ఎదగనిద్దాం - బేటి బచావో బేటి పడావో

రాయికల్,జనవరి 22(ప్రజాకలం ప్రతినిధి) రాయికల్ మండలం కొత్తపేట,ఓడెరకాలనీ గ్రామాలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం నిర్వహించుకోవడం జరిగింది ఇందులో భాగంగా తేదీ 19-01-2024 నుండి 24-01-2024 వరకు ఆడపిల్లల్ని రక్షిద్దాం చదవనిద్దాం ఎదగనిద్దాం అనే కార్యక్రమాలు రోజువారీగా జరుపుకోవాలని జరుగుతుంది ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత,వ్యక్తిగత పరిశుభ్రత,పోషకాహారం,పోషకాల విలువల గురించి తెలుపుతూ నేటి బాలికలే కాబోయే తల్లులుగా వారు అన్ని రంగాలలో రాణించాలని.ఆడపిల్లలకి ఎలాంటి సామాజికంగా సమస్యలు ఎదురైనచో చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 ఈ నెంబర్ కి కాల్ చేసినచో వెంటనే ఆడపిల్లను రక్షించగలుగుతామని తెలియపరచడం జరిగింది ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండని ఆడపిల్లలకి అనగా బాల్యవివాహాలు చేయరాదని ఎక్కడైనా జరిగినచో హెల్ప్ లైన్ కి ఫోన్ చేసి వివరాలు చెప్పవచ్చు గోప్యంగా ఉంటాయని తెలియపరిచినారు మరియు బేటి బచావో బేటి పడావో దీని గురించి ప్రతిజ్ఞ కూడా చేయడం జరిగింది.అంగన్వాడీ టీచర్లు,విద్యార్థినిలు పాల్గొనడం జరిగింది



# ఆలయాలలో ప్రత్యేక పూజలు

## ప్రత్యేక అలంకరణలో అలయాలు

### ప్రత్యేక స్కిన్ ల ద్వారా అయెధ్య రామయ్య కార్యక్రమ విక్షణ



ఇబ్రహీంపట్నం జనవరి 22 (ప్రజాకలం ప్రతినిధి ) అయెధ్య బాలారామ విగ్రహ ప్రాణప్రతిష్ఠ మహెూత్సం సందర్భంగా జగిత్యాల జిల్లా ఇబ్రహిపట్నం మండలం లోని గోదుర్, తిమ్మపుర్, యామపుర్, ఫకిర్ కోండాపుర్, వేములకుర్తి, బర్దిపుర్, ముల రాంపుర్, ఎర్దండి, కోమటి కోండాపుర్, వర్షకోండ, అమ్మ కపెట్, డబ్బ, ఇబ్రహిపట్నం,



కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామలలో సోమవారం అయెధ్య బాలారామ విగ్రహ ప్రాణాప్రతిష్ఠ మహెూత్సం, అలాయం ప్రారంభోత్సవం సందర్భంగా రామలయం,అంజనేయ స్వామి అలాయలలో ప్రత్యేక పుజలు చేయగా అర్చకులు హరతులు అందచేశారు. అన్నదాన కార్యక్రమం జరిగాయి. రామ భక్తులు, అయా గ్రామలోని అలయకమిటి సభ్యులు ప్రత్యేక స్కిన్ లను ఎర్పాటు చేసి కార్యక్రమను విక్షించారు. భక్తులు అలాయాలలో ప్రత్యేక పుజలు. ఈకార్యక్రమంలో అలయకమిటి సభ్యులు, అభివృద్ధి కమిటీ సభ్యులు,మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక ప్రతినిధిగా

# మల్లు రవి నియామకం

### -ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన బండి సుధాకర్ గౌడ్

### టిపిసిసి అధికార ప్రతినిధి



జనవరి 22ప్రజాకలం ప్రతినిది:(వరంగల్/ వర్దన్నపేట) ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా డాక్టర్. మల్లు రవి నియమితులైన సందర్భంగా వారికి అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ తన నివాసంలో ప్రత్యేకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఇంతటి సహజశీలి మృధుస్వభావి రాజకీయ ప్రజ్ఞాషాలి ఔనత్యం కలిగిన వ్యక్తికి మహెూన్నతమైన భాధ్యతలు కలిగించిన సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేసారు. డాక్టర్ కార్యదక్షత, పార్టీ పట్ల నిబద్ధతే వారిని ఈ స్థాయికి చేర్చిందని సుధాకర్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, కార్యకర్తలకు వీరి ప్రస్థానం ఎంతో స్ఫూర్తినిస్తుందని బండి సుధాకర్ గౌడ్ పేర్కొన్నారు.

## బాలరాముడు విగ్రహ ప్రతిష్ఠ

# సందర్భంగా ప్రత్యేక పూజలు




జనవరి 22,నర్సంపేట ప్రజాకలం ప్రతినిది : నర్సంపేట పట్టణంలోని ముత్యాలమ్మ గుడి పూజారులు డప్పు సప్పుల నడుమ , శ్రీరామ నినాదాలతో శోభాయాత్ర నిర్వహించి గ్రామదేవతలైనటువంటి బొడ్రాయి, పోచమ్మ, ముత్యాలమ్మ, పెద్దమ్మ తల్లి దేవతలకు జలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముత్యాలమ్మ పూజారులు చిలువేరు కొమ్మాలు మాట్లాడుతూ ప్రపంచ దేశాలు గర్వించదగ్గ విషయం 500 ఏళ్ల నుండి కొనసాగుతున్న శ్రీ రాముని జన్మస్థలం నందు నేడు బాల రాముడి అవతారంలో ప్రతిష్టాపన జరుగుతున్న సందర్భంగా గ్రామ దేవతలకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించి నియోజకవర్గ ప్రజలందరికి సరైన పంటలు పండి, సిరిసంపదలతో ఆయురారోగ్యాలతో సంతోషంగా ఎల్లవేళలా ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ముత్యాలమ్మ గుడి పూజారులు ,చిలువేరు కుమారస్వామి, చిలువేరు వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు ఎర్ర జగన్మోహన్ రెడ్డి, నల్ల మనోహర్ రెడ్డి,ఎర్ర యాకుబ్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి,కౌన్సిలర్ ములకల వినోద సాంబయ్య, తవిటి వెంకటనారాయణ, లింగాల విజయ్, బోయిని లక్ష్మీనారాయణ, మండల సదాశివ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరు ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి

### ఫిబ్రవరి 06 చివరి తేదీ.!- అచ్చునూరి కిషన్

ములుగు జిల్లా ప్రతినిధి ,జనవరి 22, (ప్రజా కలం): తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు, ములుగు జిల్లా ఇంఛార్జి.రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల



నేపథ్యంలో... నవంబర్ 01- 2020 లోపు డిగ్రీ, బిటెక్ పూర్తి చేసిన ప్రతి ఒక్కరు ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలని తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు, ములుగు జిల్లా ఇంఛార్జ్ అచ్చునూరి కిషన్ సంయుక్త ప్రకటన'లో తెలియజేశారు. అలాగే గతంలో ఓటు నమోదు చేసుకున్న పట్టభద్రులు కూడా మళ్ళీ నమోదు చేసుకోవాలని, ఆన్లైన్ లో https://ceotelangana.nic.in కానీ, ఆఫ్ లైన్ లో.... మీ పాస్ ఫోటో, డిగ్రీ సర్టిఫికెట్స్, ఓటరు కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్ లు సమర్పించి పాత, కొత్త వారు విధిగా ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలని, ములుగు జిల్లా వ్యాప్తంగా ఉన్న అర్హులైన ప్రతి ఒక్క పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మన గళాన్ని చట్టసభల్లో వినిపించే ప్రజా గొంతుక తీన్మార్ మల్లన్న ను ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మేజార్టీ'తో గెలిపించి మన సమస్యల పరిష్కారాన్ని ప్రజా ప్రభుత్వం ద్వారా నెరవేర్చుకుందాం అని తెలియజేస్తున్నాను.

## కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీలను

# తక్షణమే అమలు చేయాలి

### - 2లక్షల రైతు రుణమాఫీ, కౌలురైతుల గుర్తింపు తక్షణమే చేపట్టాలి

### - ఏఐకేఎఫ్,ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో తాహాసిల్దార్ వద్ద ధర్నా వినతి




జనవరి 22, నర్సంపేట : రైతులకు రెండు లక్షల పంట రుణాలు మాఫీ, రైతు భరోసా, వరి ధాన్యానికి క్వింటాకు 500 రూపాయల బోనస్, పేదలకు ఇండ్ల స్థలాలు పట్టాలు ఇందిరమ్మ ఇళ్లు, కౌలు రైతుల గుర్తింపు, కూలీల కుటుంబాలకు 12 వేల రూపాయలు తక్షణమే అమలు చేయాలని ఏఐకేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కేశెట్టి సదానందం, ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ డిమాండ్ చేశారు. ఈ మేరకు అఖిల భారత రైతు సమాఖ్య(ఏఐకేఎఫ్), అఖిలభారత ప్రజాతంత్ర వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐఏడబ్ల్యూఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నర్సంపేట తహసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించి మెమొరాండం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం 45 రోజులు దాటిన ఇచ్చిన హామీలను అమలు చేసే ప్రక్రియ చేపట్టకపోవడం సరైన కాదన్నారు. హామీల అమలుకై రాష్ట్రంలో వివిధ తరగతుల ప్రజానీకం ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారని వారి ఆశలను అడియాశలు చేయకుండా తక్షణమే అమలుకు పూనుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇచ్చిన రెండు లక్షల పంట రుణాలు మాఫీ రైతు భరోసా వరి ధాన్యానికి క్వింటాకు 500 రూపాయల బోనస్ తక్షణమే అమలు చేయాలన్నారు. వ్యవసాయ కార్మిక కుటుంబాలకు 12 వేల రూపాయలు కౌలు రైతులను గుర్తించి పంట రుణాలు రైతు భరోసా రైతు బీమా పంట నష్టపరిహారం అందించాలని కోరారు. ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ భూములను గుర్తించి రక్షించి పేదలకు పంచి పట్టాలు ఇవ్వాలని అన్నారు. హామీలను అమలు చేయకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు అనుమాల రమేష్ సాంబయ్య బాబు కుమారస్వామి బిందు జయ కోమలి సమ్మక్క లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో కలెక్టరుకు విలేఖరుల వినతిపత్రం

## అవక తవకలు జరిగిన జర్నలిస్టుల ఇళ్ల స్థలాలను స్వాధీనం

## పట్టాల పంపిణీపై విచారణ జరపి అక్రమార్కులపై చర్యలు

## జాయింట్ కలెక్టరుకు ఆదేశాలు : జిల్లా కలెక్టర్




వనపర్తి జిల్లా ప్రతినిధి/ వనపర్తి టౌన్ / జనవరి 22/ ప్రజా కలం న్యూస్ :పాతిన రాళ్ళను పికి ఆస్థలంలో ప్రభుత్వ స్థలంగా బోర్డ్ ఏర్పాటు చేయాలి. జాయింట్ కలెక్టరుకు ఆదేశాలు జారి జిల్లా కలెక్టర్.మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి జర్నలిస్టులకు వనపర్తి పట్టణంలో పంపిణీ చేసిన ఇళ్ల స్థలాల విషయంలో జరిగిన అవకతవకలపై జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ కు ప్రజావాణిలో వనపర్తి జిల్లా జర్నలిస్టు ఇళ్ళ స్థలాల బాధితుల సంఘం అధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఇళ్ల పట్టాల పంపిణీ విషయంలో నిజమైన విలేకరులకు అన్యాయం జరిగిందని ఇతరులకు ప్లాట్లు కేటాయించడంలో కొందరు విలేకరులు సంఘం నాయకులమని కీలక పాత్ర వహించారని అందులో పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబసభ్యులకు, గతంలో ప్లాట్ల స్థలాలు పొందినవారు, ఇతర ప్రాంతాల లో పనిచేస్తున్న వారు, ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులు కానివారు ఇళ్ళ స్థలాల పట్టాలు పొందినట్లు వారు కలెక్టర్ కు వివరించారు. జర్నలిస్ట్ ఇళ్ళ స్థలాల బాధితుల సంఘం ప్రతినిధుల వినతిపత్రంపై స్పందించిన జిల్లా కలెక్టర్ అక్రమాలకు గురైన స్థలంలో పాతిన రాళ్ళను పెరికి అట్టి స్థలంలో ప్రభుత్వ భుమిగా బోర్డ్ పాతాలని ఆదేశించారు. ఇట్టి విషయములో జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించినందుకు జర్నలిస్టులు కలెక్టర్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు...

## శాంతిభద్రతల పరిరక్షణ లో బాధితులకు అండగ ఉంటూ ప్రజావాణిలో

# ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకుంటాము

### - జిల్లా ఎస్పి శ్రీమతి రక్షిత కె మూర్తి, ఐపిఎస్



వనపర్తి జిల్లా ప్రతినిధి / వనపర్తి టౌన్ / జనవరి 22/ ప్రజా కలం న్యూస్: సోమవారం వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్.పి శ్రీమతి రక్షిత కె మూర్తి, ఐపీఎస్ శాంతిభద్రతల పరిరక్షణ లో భాగంగా ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పనిచేస్తుందని బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పి శ్రీమతి రక్షిత కె మూర్తి, ఐపిఎస్ అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్.పి శ్రీమతి రక్షిత కె మూర్తి, ఐపీఎస్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడం జరిగినది. ఈ రోజు జిల్లా నలుమూలల నుండి మొత్తం 02 ఫిర్యాదులు రావడం జరిగినది. భార్యాభర్తల ఫిర్యాదులు 02. భూ తగాదా ఫిర్యాదులు 02. ప్రజావాణిలో ఫిర్యాదులు ఇవ్వడం జరిగింది...

## రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయాయాత్ర పై చేసిన

# బిజెపి దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు కొవ్వొత్తులతో నిరసన

### ఏఐసిసి కార్యదర్శి టిపిసిసి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిధి/ వనపర్తి టౌన్ / జనవరి 22/ ప్రజా కలం న్యూస్ :రాహుల్ గాంధీ జనాకర్షణ చూడలేక బిజెపి పిరికిపంద చర్య వనపర్తి ఏఐసిసి అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భారత్ జోడో న్యాయాయాత్ర అస్సాం రాష్ట్రంలో సాగడం జరుగుతుంది, ఇట్టి భారత్ జోడో యాత్రలో కొంతమంది బిజెపి దండగులు రాహుల్ గాంధీ బస్సుపై మరియు ఎఐసిసి అగ్ర నాయకులు జయరాం రమేష్ అస్సాం పిసిసి అధ్యక్షులు పై దాడి చేయడాని తీవ్రంగా ఖండిస్తున్నాం. కాంగ్రెస్ పార్టీ శ్రీ రాహుల్ గాంధీ జనాకర్షణ చూడలేక బిజెపి చర్య గా దాడి చేస్తుందని ఏఐసీసీ కార్యదర్శి, టిపిసిసి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి ఆరోపించారు సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీ చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఖడించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ శంకర్ ప్రసాద్, ధనలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, కిరణ్ కుమార్,బి కృష్ణ,యాదయ్య, వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, వివిధ మండలాల అధ్యక్షులు ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి, జిల్లా వికలాంగుల కమిటీ అధ్యక్షుడు గంజాయి రమేష్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎం దేవన్న యాదవ్, నారాయణ, పెంటయ్య, విజయ్ కుమార్,డాక్టర్ నరేందర్ గౌడ్,రాములు యాదవ్, తదితరులు పాల్గొన్నారు...

## యువ కవి దార శ్రీకాంత్ కి

# హైదరాబాదులో ఘనంగా సన్మానం

### పలువురు ప్రజాప్రతినిధులు అభినందనలు




పాలేరు జనవరి 22(ప్రజా కలం న్యూస్)యువ కవి శ్రీకాంత్ నీ ప్రముఖ జాతీయ సోషల్ మీడియా గ్రూప్ కవి 5వ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం హైదరాబాద్ నాచారంలో హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలోప్రముఖ కవి జయరాజ్ సినీ గేయ రచయిత మౌనశ్రీ మాలిక్ గ్రూప్ అడ్మిన్ ముక్కెర సంపత్ కుమార్, ఆధ్వర్యంలో నిర్వహించారు. తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ తమిళనాడు రాష్ట్రాల నుంచి వచ్చిన కవులు కవయిత్రులు పాల్గొన్న. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కు చెందిన యువ కవి దార శ్రీకాంత్, ని శాలువా జ్ఞాపిక ప్రశంసా పత్రంతో పాటు అతిథులు సన్మానించారు. పలువురు అభినందించారు.

## అయోధ్యలో బలరాముని విగ్రహ

## ప్రతిష్ఠ సందర్భంగా అన్న ప్రసాదం పంపిణీ



వనపర్తి జిల్లా ప్రతినిధి/ వనపర్తి టౌన్/ జనవరి 22/ ప్రజా కలం న్యూస్ : అయోధ్యలో రామ మందిరం బలరాముని విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలో కమాన్ చౌరస్తాలో శ్రీ వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో జిల్లా మహిళా కార్యదర్శి కొండూరు దివ్య నవీన్ అన్న ప్రసాదం పంపిణీకి సహకరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన వనపర్తి పోలీస్ సిఐ మహేష్,టౌన్ ఎస్సై రెండవ జయన్న హనుమాన్ టెకిడి వాకింగ్ టీం నవీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుత అన్న ప్రసాదం పంపిణీ కి సహకరించినందుకు కొండూరు నవీన్ గుప్త ను అభినందించారు...

## గౌడ బిడ్డలపై ఎక్సైజ్ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం..

### - ఏజెన్సీ ప్రాంత గౌడ యువజన సంఘం అధ్యక్షులు కంటే కేశవ్ గౌడ్

తల్లాడ, జనవరి 22 (ప్రజా కలం న్యూస్)బీ తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో గౌడ బిడ్డలపై జరుగుతున్న ఎక్సైజ్ దాడులను ఏజెన్సీ ప్రాంత గౌడ యువజన సంఘం అధ్యక్షులు



కంటే కేశవ్ ఖండించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గౌడలపై దాడులను తెలంగాణ గౌడ యువజన సంఘం తీవ్రంగా ఖండిస్తుందని, తక్షణమే ఆ దాడులను ఆపకుంటే పచ్చీస్మాన్ ఖాన్ అని విర్రవీగిన మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డికి, వీడీసీలకు పట్టిన గతే ఎక్సైజ్ మంత్రి జూపల్లి కృష్ణారావుకి పడుతుందని రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ గౌడ యువజన సంఘల జే ఏ సి చైర్మన్ గట్టు నరేష్ గౌడ్ హెచ్చరించారు. జూపల్లి కృష్ణారావుకి దమ్ము ధైర్యం ఉంటే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామస్థాయిలో ఉన్న లక్షలాది బెల్ట్ షాపులను రద్దుచేసి వీడిసి వ్యవస్థను రద్దుచేసి చూపించాలన్నారు. మా గౌడ బిడ్డలపై ఎందుకు దాడులు చేపిస్తున్నారో బహిరంగ చర్చకు రావాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో నిజామాబాద్ నడిబొడ్డున జూపల్లి కృష్ణారావు దిష్టిబొమ్మ తగలబెట్టి తన పతనానికి అంకురార్పణ చేస్తామని హెచ్చరించారు. భవిష్యత్తులో కూడా గౌడలపై దాడులు జరిగితే ఊరుకోమని, మరలా పునరావృత్తం అయితే తగిన బుద్ధి చెప్తామని, రాష్ట్రవ్యాప్తంగా భారీగా ఆందోళనలు చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు.

# బీజేపీ దుర్మార్గాన్ని ఖండిద్దాం

### కూసుమంచి లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాస్తారోకో

పాలేరు జనవరి 22(ప్రజా కలం న్యూస్) కూసుమంచి మండల కేంద్రంలోని సోమవారం ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ తల పెట్టినా భారత్ జోడో న్యాయ యాత్ర పై బీజేపీ కార్యకర్తలు చేసిన దాడి నీ నిరసిస్తూ సోమవారం కూసుమంచి కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఖమ్మం -సూర్యపేట ప్రధాని రహాదారిపై కూసుమంచి మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మతోన్మాద భావజాన్ని పెంచి పోషిస్తూ శాంతియుతంగా చేస్తున్న ర్యాలీపై బిజెపి చేసిన కుట్రను ప్రజలందరు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మతోన్మాద బిజెపి అరాచకాలను దేశ ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి అరాచకాలు ఓడించి దేశ ప్రజలు కాంగ్రెస్ కు పట్టం కట్టాలని పిలుపు నిచ్చారు. రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్ర ను అడ్డుకోవాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మట్టె గురవయ్య, మండల నాయకులు పాల్గొన్నారు. ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పువ్వాల దుర్గా ప్రసాద్,నగర అధ్యక్షులు ఎండీ.జావిద్, దొబ్బల సౌజన్య కార్పొరేటర్ల నరేంద్ర,సైదులు, వెంకటేశ్వర్లు తది తరులు పాల్గొన్నారు.





## ఘనంగా పి వి శ్రీ రమణ (సిటీ టైగర్) జన్మదిన వేడుకలు

కూకట్ పల్లి, జనవరి 22, ప్రజా కలం ప్రతినిధి:

అందరివాడు పి వి శ్రీ రమణ (సిటీ టైగర్) జన్మదిన వేడుకలు కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తో పాటు పలువురు రాజకీయ నాయకులు, జర్నలిస్ట్ లు, కూకట్ పల్లి నుండే కాకుండా ఇతర ప్రదేశాల నుండి పెద్ద ఎత్తున యువకులు, అభిమానులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసారు.

## అయోధ్యలోనే కాదు దేశమే రామ మయం అయింది - తెల్ల హరికృష్ణ

కూకట్ పల్లి, జనవరి 22, ప్రజా కలం ప్రతినిధి:

అయోధ్యలో సీతారామచంద్రుల స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ సందర్భంగా కూకట్ పల్లి బాగ్ అమీర్ శ్రీ బాల ఆంజనేయ స్వామి దేవస్థానం ప్రాంగణములో దేవాలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అత్యంత



వైభవంగా సీతారామచంద్ర స్వామి అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు, ఊరేగింపు, అన్న ప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు రమణ మాట్లాడుతూ ఐదు దశాబ్దాల కల సహకారం అయిందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఇళ్లలో ప్రత్యేక పూజలు నిర్వహించి రాములవారి అక్షింతలు తలపై చల్లుకొని 5 దీపాలు వెలిగించుకుని రామ నామాన్ని పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు రమణతో పాటు పంతులు వారి బృందం, ఆలయ కమిటీ సభ్యులు శ్రీరాముని భక్తులు, బాగ్ అమీర్ గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసి, కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులైనారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఓటుహక్కు ప్రాధాన్యత పై అవగాహన సదస్సు



ఎల్లారెడ్డి జనవరి 22 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు సోమవారం ఓటు హక్కు ప్రాధాన్యత పై అవగాహన సదస్సు నిర్వహించామని ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఈ నెల 25వ తేదీన కళాశాలలో ఫారం 6 పై అవగాహనా సదస్సు, నేడు ఓటర్స్ ఆన్లైన్ అవ్ గురించి అవగాహనా సదస్సు, 24 న ఈవీఎం, వీవీప్యాట్లపై అవగాహన నిర్వహిస్తామన్నారు. 25 వ తేదీన ఎల్లారెడ్డి పట్టణం లో ఓటరు అవగాహన కోసం విద్యార్థులు, కళాశాల అధ్యాపకుల తో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు అసిస్టెంట్ ప్రొఫెసర్ జయప్రకాశ్ మాట్లాడుతూ ఓటు అనేది భవిష్యత్తు సమాజానికి నిర్మాణం చేసే ఆయుధం అని విద్యార్థులకు సూచించారు. ఓటును సరియైన విధానంలో ఉపయోగిం చుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమం కళాశాల జాతీయ సేవ సమితి ఆధ్వర్యంలో జరిగిందని ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రాం బి. కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు నాగనీక, అరుణ్ కుమార్ ,జాతీయ సేవ సమితి ప్రోగ్రాము కృష్ణ ప్రసాద్, గోదావరి, గంగారెడ్డి, సిద్దు రాజు, వినయ్ కుమార్ ,రాణి,సంగీత, సురేష్ రెడ్డి, మోహిన్ ,రామ కృష్ణ , రవి కిరణ్ , అలీ, తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్యలో రామ మందిర విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ప్రత్యేక పూజలు

మల్కాజిగిరి,జనవరి22,(ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజిగిరి ఆనంద్ బాగ్ సాయిబాబా ట్రస్ట్ ఆలయంలో సోమవారం అయోధ్య బాల రాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా శ్రీరామచంద్రుడి యొక్క అభిషేకం నూతన వస్త్ర అలంకరణ విశేష పూజలను నిర్వహించారు. సాయంత్రం




పల్లకి సేవ కార్యక్రమాన్ని ఘనంగా ఆలయ కమిటీ వారు స్థానిక భక్తులతో కలిసి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులతో పాటు పూజారి సత్య పండిట్ తదితరులు ఈ పూజలను నిర్వహించారు.

## పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయండి - ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్ పల్లి, జనవరి 22, ప్రజా కలం ప్రతినిధి:

కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సోమవారం చీఫ్ సిటీ ప్లానర్ రాజేంద్రప్రసాద్ నాయక్, జిహెచ్ఎంసి కమిషనర్ మరియు మేయర్ ను కలిసి కూకట్ పల్లి నియోజకవర్గానికి సంబంధించి గతంలో శంకుస్థాపన చేసిన



పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అలాగే పెండింగ్ లో ఉన్న పనులకు నిధులు మంజూరు చేయాలని వినతి పత్రాలు అందించారు. ప్రధానంగా ఐడియల్ చెరువు నాలాను కూకట్ పల్లి బస్ డిపో వరకు విస్తరణ చేపట్టి రిటర్నింగ్ వాల్ నిర్మించాలని ఇక్కడ అనేక బస్తీలు, కాలనిలతో పాటు స్వాన్ లేక్ అపార్ట్మెంట్ వాసులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా రాబోయే వర్షాకాలం దృష్ట్యా త్వరితగతిన పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ముళ్ళకత్వ చెరువు నుంచి కాముని చెరువు మరియు మైసమ్మ చెరువు వరకు నాళాలను విస్తరించి రిటర్నింగ్ వాల్ ఏర్పాటు చేయాలని కోరారు. ఫతేనగర్ డివిజన్ ప్రభాకర్ రెడ్డి నగర్ నుంచి ఫతేనగర్ వరకు గల మురుగునీటి నాలా విస్తరణ పనులు చేపట్టాలని, అలాగే పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు.

## వాట్సప్ గ్రూప్ సభ్యుల ఆధ్వర్యంలో వానరులకు ఆహారం అందజేత



మల్కాజిగిరి,జనవరి22,(ప్రజా కలం ప్రతినిధి)

సేవ్ మంకీస్ ఫీడ్ మంకీస్ అనే నినాదంతో మల్కాజిగిరి నియోజకవర్గానికి చెందిన మానవసేవే మాధవసేవ వాట్సాప్ గ్రూప్ ద్వారా గత 67 నేలల నుండి నర్సాపూర్ అడవిలో ఉన్న వానరులకు ప్రతినెల ఒక రోజు గ్రూప్ సభ్యుల సహకారంతో ఆహారం అందిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు,గ్రూప్ సభ్యులు మహమ్మద్ అలీ ఖాన్,ఫణి కుమార్,ఉదారి సత్యనారాయణ యాదవ్, డాక్టర్ సుధాకర్,కలగా పార్వతి,వెంకట్ రమణ, అయ్యంగార్ బేకరీ చిన్న,మల్లేష్ యాదవ్, మాధవి రేణుక ల సహకారంతో సోమవారం మల్కాజిగిరి నుండి నర్సాపూర్ అడవికి వెళ్లి వానరులకు శనగలు,పుచ్చ పండ్లు,బ్రెడ్,బిస్కెట్స్, ఆహారంగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు మాట్లాడుతూ నర్సాపూర్ అడవుల్లో వానరులకు ఆహారం అందక పల్లెలు పట్టణాలు వైపు వచ్చి వాటి ప్రాణాలు కల్పోతున్నాయని,అది నివారించడానికి గత 67 నేలల నుండి ఒక యజ్ఞాంల గ్రూప్ సభ్యుల సహకారంతో ప్రతి నెలకు ఒక రోజు నర్సాపూర్ అడవికి వెళ్లి వానరులకు ఆహారం అందిస్తున్నామని అన్నారు. పట్టణాల్లో ఉన్న యువత,స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి వీకెండ్ టు నర్సాపూర్ ఫారెస్ట్ అని నెలకు ఒక రోజు అడవిలో ఉన్న వానరులకు ఆహారం అందిస్తే మూగజీవాలకు మేలు జరుగుతుంద న్నారు. కార్యక్రమంలో గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు,ఉదారి సత్యనారాయణ యాదవ్,డాక్టర్ సుధాకర్,ఎన్ వెంకటరమణ,రాజు,మండే సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బాల రాముని విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు



మల్కాజిగిరి,జనవరి22,(ప్రజా కలం ప్రతినిధి) భవ్య అయోధ్య రామ మందిరంలో భగవాన్ శ్రీ బాల రాముని ప్రాణ ప్రతిష్ట విగ్రహ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్సీ,బీజేపీ నాయకులు రామచంద్రరావు మల్కాజిగిరి నియోజకవర్గంలో వివిధ ప్రాంతాలలో ప్రత్యేక పూజలు చేసి,అయోధ్యలో ప్రధాని మోడీ తదితరులతో కలిపి చేసి పూజా కార్యక్రమాలను ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించారు.

# జగమంత రామమయం

## జిల్లాలో ఉప్పొంగిన భక్తి ప్రవాహం ఊరూరా వైభవోపేతంగా వేడుకలు శోభాయాత్రలు అన్నదానాలు మార్మోగిన శ్రీరాం జపం రాముని నామం స్మరిస్తే ముక్తి లభిస్తుంది శ్రీ మాదవాందన సరస్వతి స్వామి



మెదక్ జనవరి 22(ప్రజాకలం ప్రతినిధి)అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా జరిగిన కార్యక్రమాలతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. పల్లెలు,పట్టణాలు,వీధులఅంతటా రామనామం మార్మోగింది. అందరి బంధువు రామయ్య అంటూ ఆలయాలకు భక్తులు తరలివచ్చారు. తెల్లవారు జాము నుంచే ప్రత్యేక పూజలు జరిగాయి. వీధివీధినా జై శ్రీరాం అంటూ చిన్న పెద్ద తేడా లేకుండా రామనామ సంకీర్తనలు మార్మోగాయి. కొల్చారం మండల పరిధిలోని రంగంపేట గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో శ్రీ మాదవానంద సరస్వతి స్వామి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి అనుగ్రహ భాషణం చేస్తూ రామనామం స్మరిస్తే చాలు మానవునికి ముక్తి లభిస్తుందన్నారు. సమాజంలో మంచిని గ్రహించాలన్నదే పరమార్థం అని స్వామి పేర్కొన్నారు. ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలన్నారు. కోట్లాది హిందువులు కల సాకారమైన వేళ ఘనంగా బాలరామున్ని ప్రతిష్ఠ కోసం ఆహ్వానించిన తరుణంలో ఇళ్ల, ఆలయాలు, మందిరాలు శ్రీ రామ నామృతంతో పరవశించాయని శ్రీ మాదవాందన సరస్వతి స్వామి తెలిపారు.

### శోభాయాత్రలు, ర్యాలీలు

అయోధ్యలో రాముడి ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా జిల్లా కేంద్రమంతా పండుగ వాతావరణం నెలకొంది. రామాలయాలు, ఆంజనేయస్వామి దేవాలయాలు ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజ కార్యక్రమాలతో ఆలయాలు సందడిగా మారాయి. బాల రాముడి ప్రతిష్ఠ జరిగిన ముహూర్తంలోనే శోభాయాత్రలు, కోలాటాలు, భజనలతో ప్రదర్శనలతో కొల్చారం మండలంలో హోరెత్తింది. ఆలయాలలో అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అయోధ్యలో జరిగే మహత్తర కార్యక్రమాన్ని రంగంపేట గ్రామ హనుమన్ దేవాలయం ఎదుట అయోధ్యలో జరిగిన కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించేందుకు ఎస్ఈడీ తెరలను ఏర్పాటు చేసుకొని భక్తులు వీక్షించారు.

### ఇంటింటా దీపావళి పండుగ

అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్ఠ వేళ రంగంపేట గ్రామంలో మహిళలు ఇంటింటా దీపాలు వెలిగించారు,అనంతరం పూజా మందిరంలో పూజలు చేశారు. గ్రామంలో యువకులు దీపావళి తలపించేల బాణా సంచా వెలిగించి రామ నామాన్ని తలపించారు. గ్రామంలో పండగ వాతావరణంలో నెలకొంది. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ 500 సంవత్సరాలు, కోట్లమంది హిందువుల పోరాటం, లక్షలాది హిందువుల ప్రాణత్యాగం తర్వాత ఈ విజయం లభించింది. మనం జీవిస్తున్న ఈ తరుణంలో ఈ అతిగొప్ప కార్యక్రమం చూడడం మన పూర్వజన్మ సుకృతం అని భక్తులు తెలిపారు.



## ఇక స్పెషల్ ఆఫీసర్ పాలన

హైదరాబాద్ : రాష్ట్రంలో గ్రామపంచాయతీలకు ఎన్నికలు ఇప్పట్లో లేనట్టేనా అంటే అవును అనే అంటున్నారు. మరి గ్రామాల్లో పాలన ఎలా.? సర్పంచ్ల ప్లేస్లో ఎవరిని నియమిస్తారు. సర్పంచ్లకు ఉన్న చెక్ పవర్ను ఎవరికి ఇస్తారు.? గ్రామాల్లో పాలనను ఎవరు కొనసాగిస్తారు అనేక అంశాలపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ప్రభుత్వం, పంచాయతీ రాజ్ అధికారులపై ఉన్నది. అయితే వచ్చే నెల 1వ తేదీతో ఇప్పుడు ఉన్న సర్పంచ్ల పదవికాలం ముగుస్తుంది. మరి మరికొన్ని రోజులు సర్పంచ్ల పదవికాలాన్ని కొనసాగిస్తారా లేక ప్రత్యేక అధికారులను నియమిస్తారా.!!వచ్చే నెల 1వ తేదితో సర్పంచ్ల పదవి కాలం ముగుస్తుంది. అయితే ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహణ కష్టం అని భావిస్తున్నారు ప్రభుత్వ పెద్దలు. ఎన్నికల నిర్వహణకు కనీసం 3 నెలల సమయం కావాలి అంటున్నారు రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు. కానీ అంత సమయం లేకపోవడంతో ఈ సర్పంచ్ల పదవి కాలాన్ని పొడిగిస్తారా లేక ప్రత్యేక అధికారి పాలన పెడతారా అనేది స్పష్టం చేయడం లేదు ప్రభుత్వం. గ్రామాల్లో ఉన్న సమస్యలు, కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తాం అని చెప్పిన 6 గ్యారెంటీలు ఎలా.? అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు గ్రామ పంచాయితీ సర్పంచ్లు. మరోవైపు గ్రామసభలు పెడితే 6 గ్యారెంటీలతో పాటు, ఇతర హామీలపై ప్రభుత్వాన్ని, అధికారులను ఎక్కడ నిలదీస్తారో అని ఎన్నికలను వాయిదా వేస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం అని అంటున్నారు గ్రామ సర్పంచ్లు.సర్పంచ్ల పదవికాలం ముగియడంతో గ్రామ పంచాయితీ చెక్ పవర్ ఎవరికి ఇస్తారో అనేది ఇంకా స్పష్టం కావాల్సి ఉంది. ఆయితే ఎంపిడిఓతో పాటు గ్రామ కార్యదర్శికి ఇస్తారా.. లేక ఎమ్మార్వో, పంచాయతీ రాజ్ ఇంజనీర్లకు ప్రత్యేక బాధ్యతలు ఇస్తారా.. అదీకాక 4 గ్రామాలకు ఒక్క మండల స్థాయి అధికారిని ఇంచార్జిగా నియమించి వారికే చెక్ పవర్ ఇస్తారా.? అనే అంశం ఇంకా తేలాల్సి ఉంది. అయితే గతంలో 4,5 గ్రామాలకు ఒక్క మండల స్థాయి అధికారిని నియమించి గ్రామ కార్యదర్శికి చెక్ పవర్ ఇచ్చారు. ఈసారి కూడా గతం మాదిరిగానే చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది

# శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయంలో ఘనంగా పూజా కార్యక్రమాలు



వాజేడు జనవరి 22 (ప్రజాకలం ప్రతినిధి )మండల పరిధిలోని ధర్మవరం(అయ్యవారిపేట, కోరకల్ భువనపల్లి ) గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయంలో నేడు అయోధ్య బాల రాముని ప్రతిష్టాపన మహోత్సవం సందర్భంగా రామోత్సవ వేడుకలలో ఈరోజు ఉదయం నుండి దేవాలయ క్షేత్రంలో కొలువై ఉన్నటువంటి సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి మూర్తులకు పూజ కార్యక్రమాలు వైభవోపేతంగా జరిగాయి. ముందుగా మూర్తులకు అభిషేకాధి కార్యక్రమాలు అనంతరం భక్తులచే సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం, రామనామ సంకీర్తనలు, అయోధ్యలో సుముహూర్తమునకు జరిగిన రామ ప్రతిష్టను భక్తులకు టీవీద్వారా ప్రత్యక్ష ప్రసారం ద్వారా చూపించి శ్రీరామజయరామ జయజయరామ అనే నామ భజనతో ఆలయమంతా కూడా రామ సంకీర్తనలతో మారుమోగినది అనంతరం ఉత్సవమూర్తులను ధర్మవరం అయ్యవారిపేట, పురవీధులలో చిన్నారుల సీత రామ లక్ష్మణ నామ జపాలతో భక్తులు ఊరేగింపు చేయడమైనది. అధికసంఖ్యలో విచ్చేసిన భక్తులకు అయోధ్య నుండి తీసుకువచ్చినటువంటి అక్షింతలను, పులిహోర ప్రసాదాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు కట్ల నరసింహ చారి, గగ్గూరి రమణయ్య, బచ్చు సత్యనారాయణ, రాము,రాజు,కొత్తగట్టు సామమూర్తి,బొల్లె వెంకటేశ్వర్లు, కాలేశ్వరపు రాజబాబు, దామోదర్, సంతోష్, సదానందం, గణపతి,సర్వేశ్వరరావు, మునిగొండ రమేష్, నరసింహారావు, బాలరాజు తిరుపతి,రామ,బలుసు పాటి రాములు, సద్దనపు నరసింహ చారి, విష్ణుమాచారి, సల్లూరి సతీష్, చప్పిడి నాగేశ్వరరావు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# రాంగ్ రూట్లో వాహనాలు నడిపి ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు



ప్రజాకలం జనవరి 22 మెదక్ జిల్లా అల్లాదుర్గం పోలీస్ సర్కిల్ పరిధిలోని టేక్మాల్ అల్లాదుర్గం పెద్ద శంకరంపేట్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నేషనల్ హైవే పై వాహనాలు వెళుతుండటంతో పెద్దాపూర్ ముస్లాపూర్ బుడమట్టిపల్లి చిల్వేర్ రాంపూర్ కోలపల్లి కట్టెల వెంకటాపూర్ గ్రామాలకు చెందిన వాహనదారులు రాంగ్ రూట్లో ప్రయాణాలు చేసి ప్రమాదాలకు గురవుతున్నారు ఆదివారం సాయంత్రం అల్లాదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వాహనాలు దారుడు రాంగ్ రూట్లో ద్విచక్ర వాహనం కారు ఢీకొని మరణించగా సోమవారం సాయంత్రం పెద్దాపూర్ గ్రామ శివారులో కారు బైక్ ఢీకొని బైక్ పై వెళుతున్న వ్యక్తికి అధికంగా గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు రాంగ్ రూట్లో ప్రయాణాలు చేయవద్దని పోలీసులు గ్రామాల్లో సమావేశాలు ఏర్పాటు చేసిన వాహనదారులు మాత్రం పట్టించుకోవడం లేదు కొందరు వాహనదారులు ద్విచక్ర వాహనాల నెంబర్ ప్లేట్లను మార్చుకొని రోడ్లపై తిరుగుతున్నారు అలాంటి వాహనదారులపై చట్టరీత్య చర్యలు తీసుకొని రాంగ్రోట్లో ప్రయాణాలు చేస్తున్న వాహనదారులపై కూడా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

## నేడు జిల్లా కలెక్టర్-హెచ్ సి ఎల్ ఆధ్వర్యంలో

## - గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో ఇంటర్ విద్యార్థులకు జాబ్ మేళా....



ఎల్లారెడ్డి జనవరి 22 ప్రజాకలం ప్రతినిధి : హెచ్ సి ఎల్-జిల్లా కలెక్టర్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ హేమచందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్సిఎల్ టెక్నాలజీ వారు నిర్వహిస్తున్న టెక్ బి ప్రోగ్రాం కొరకు ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు నేడు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో 2022-23, 2024లో ఇంటర్ పూర్తి చేసుకోబోతున్న ఎంపీసీ ఎంఈసి లో 75% ఓవరాల్ గా, 60 శాతం మార్కులు మ్యాథమెటిక్స్ లో పొందిన అభ్యర్థులు ఈ జాబ్ మేళాకు అర్హులన్నారు. వీరు పదవ తరగతి పాస్ సర్టిఫికెట్ జిరాక్స్, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పాస్ సర్టిఫికెట్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ఒక ఫోటో, ఆండ్రాయిడ్ మొబైల్ తో డ్రైవ్ స్థలానికి హాజరు కావాలని ఆయన కోరారు. ఇతర వివరాల కోసం ఎస్సీఏ ప్రతినిధి 9493553821, 8074065803 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## అయోధ్య రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా యాభై కోట్ల లిఖిత రామనామాలతో శ్రీరాముని అభిషేకించిన రామకోటి రామరాజు



గజ్వేల్: 22 జనవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి)

అయోధ్య రాముని ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకుని గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో యాభై కోట్ల లిఖిత రామ నామాలతో అద్దాల మందిరం వద్ద సోమవారం నాడు శ్రీరాముని ప్రత్యేకంగా అభిషేకించిన సంస్థ అధ్యకులు రామకోటి రామరాజు. దీపాలు వెలిగించి భక్తిని చాటుకున్నారు. అనంతరం భజన కార్యక్రమాలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామ అంటే రొమా రొమాన్ని మై మరపించే మహా మంత్రం రామ మంత్రం అన్నారు. శాశ్వత మైనది రామ నామమే అన్నారు. ప్రతి ఒక్కరు రామకోటి లిఖించి తరించాలన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



గజ్వేల్: 22 జనవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో సోమవారం ఆలయ కమిటీ అధ్యక్షులు బుక్క రమేష్, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అలాగే శ్రీ రామునికి ఇష్టమైన బెల్లం పానకం పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ బుక్క రమేష్ మాట్లాడుతూ అయోధ్య లో బాల రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా భారత దేశం లో పండగ వాతావరణం నెలకొంది అని అందులో భాగంగా వెంకటేశ్వర స్వామి దేవాలయం కమిటీ అధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అయోధ్య రామ మందిరం లో జరిగే వేడుకలను పెద్ద ఎల్ ఈ డీ స్క్రీన్ మీద లైవ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులకు దేవ దేవుళ్ళ ఆశీర్వాదం ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులు శేషం శ్రీనివాసచారి మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, కౌన్సిలర్ భాగ్య లక్ష్మి దుర్గా ప్రసాద్, నాయకులు కొమురవెల్లి శంకరయ్య, అత్తెల్లి రవి, చఖిలం సంపత్, నాగేష్, గొట్టిపాముల అశోక్, జోడు ప్రకాష్, రమేష్, తిరుపతి రెడ్డి, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు


# శ్వేతార్కలో వైభవంగా జరిగిన రామోత్సవ వేడుకలు



హన్మకొండ జనవరి 22 ప్రజా కలం ప్రతినిధి

తెలంగాణ గణపతిగా బాసిల్లుతున్న కాజీపేట శ్వేతార్కగణపతి స్వామి దివ్య క్షేత్రంలో నేడు అయోధ్య బాల రాముని ప్రతిష్టాపన మహోత్సవం సందర్భంగా రామోత్సవ వేడుకలలో ఈరోజు ఉదయం నుండి దేవాలయ క్షేత్రంలో కొలువై ఉన్నటువంటి సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి మూర్తులకు మరియు 500 సంవత్సరాల నాటి పంచలోహ ఉత్సవ పట్టాభిషేక సీతారామ లక్ష్మణ ఆంజనేయ మూర్తులకు విశేష పూజ కార్యక్రమాలు వైభవోపేతంగా జరిగాయి. ముందుగా ఒకసారి మూర్తులకు అభిషేకాధి కార్యక్రమాలు అనంతరం భక్తులచే సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం, రామనామ సంకీర్తనలు, అయోధ్యలో సుముహూర్తమునకు జరిగిన రామ ప్రతిష్టను భక్తులకు టీవీద్వారా ప్రత్యక్ష ప్రసారం ద్వారా చూపించి శ్రీరామజయరామ జయజయరామ అనే నామ భజనతో ఆలయమంతా కూడా రామ సంకీర్తనలతో మారుమోగినది అనంతరం ఉత్సవమూర్తులను విష్ణుపురి పురవీధులలో చిన్నారుల సీత రామ లక్ష్మణ ఆంజనేయ వేషధారణతో వందలమంది భక్తులు ఊరేగింపు చేయడమైనది.

అధికసంఖ్యలో విచ్చేసిన భక్తులకు అయోధ్య నుండి తీసుకువచ్చినటువంటి అక్షింతలను ప్రసాదంగా ఇచ్చి అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో దేవాలయ మేనేజర్ లక్కా రవి నేతృత్వంలో కార్యకర్తలు తుమ్మ శ్రీనివాస్, జక్కు రమేష్, హరిపురం రవీంద్రనాథ్, పవన్, అరుణ్ రెడ్డి, రాజేష్ ఖన్నా, సునంద, అరుణ, ఎ.ఉమాదేవి,పద్మ, రాధ, సంధ్య, శ్రీలత, సాయితేజ, వలపదాసు శ్రీనివాస్, ఓం ప్రకాష్ మరియు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి సేవలో పాల్గొన్నారు



# అయోధ్యలో 'బాలరాముడి ప్రాణ ప్రతిష్ట' వేళ

## -'రామనామం'తో మారుమ్రోగిన ఊరూవాడ...

## - రామాలయం, హనుమాన్ ఆలయాల్లో భక్తుల ప్రత్యేక పూజలు

## - గల్లీ గల్లీలో విరివిగా అన్నదానాలు....

ఎల్లారెడ్డి జనవరి 22 ప్రజా కలం ప్రతినిధి : 500 సంవత్సరాల హిందూ బంధువుల కల నెరవేరిన వేళ..అయోధ్యలో బాల రాముడి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంతో పాటు ఆయా మండలాలు, గ్రామాలు, గిరిజన తండాల్లో సైతం రామనామం మారుమ్రోగింది. మంగళవారం ఆయా రామాలయాల్లో, హనుమాన్ ఆలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, అభిషేకాలు చేశారు. అనంతరం సామూహిక రామ, హనుమాన్ చాలీసాల పారాయణం, పుష్పార్చన, గళార్చన వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎటు చూసినా రామనామం మారుమోగిపోయింది. చిన్నారులు, యువకులు, పెద్దలు, మహిళలు అనే తేడా లేకుండా రామనామం ఆలపిస్తూ భక్తిపారవశ్యంలో మునిగితేలారు. రహదారుల పైన, గల్లీలలో ప్రధాన కూడళ్ల వద్ద శ్రీరాముడి చిత్రపటం తో కూడిన కాషాయ జెండాలు రెపరెపలాడాయి. అలాగే హిందువులు అందరూ తమ తమ ఇళ్లపై కాషాయ జెండాలను ఎగరవేశారు. అంతకుముందు జైశ్రీరామ్.. జై జై శ్రీరామ్... రామ్ లక్ష్మణ జానకి.. జై బోలో హనుమాన్ కి అనే నినాదాలతో యువకులు పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, ప్రముఖ వైద్యులు, హిందూ సంఘాల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, వ్యాపారవేత్తలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రామనామంతో మారుమ్రోగిన అహ్మదీపూర్ గ్రామం

గజ్వేల్ నియోజకవర్గం: 22జనవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

అయోధ్య రామమందిరం లో బాల రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గంలోని అహ్మదిపుర్ గ్రామంలో శ్రీ రామంలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచామృత అభిషేకం యజ్ఞం శ్రీరాముని కల్యాణోత్సవ కార్యక్రమాలనుఆకుల రాజయ్య-స్వరూప దంపతులు జరిపించారు. కళ్యాణం అనంతరం పల్లకిలో శ్రీ రాముని విగ్రహం గ్రామంలో తిరుగుతూ శోభాయాత్ర లో మహిళలు పెద్ద ఎత్తున వచ్చి శ్రీ రాముని పల్లకి దగ్గర మంగళ హారతులు సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాదాల తీసుకున్నారు



అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా పురోహితులు శ్రీనివాస శర్మ, ఆకుల రాజయ్య మాట్లాడుతూ అందరికి శ్రీ రాముల వారి ఆశీర్వాదం ఉండాలని అయోధ్య లో బాల రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా అహ్మదీపుర్ గ్రామంలో ప్రజలు గ్రామస్తుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నందం ఆకుల నరేష్ ఆకుల భాస్కర్ చాడ విష్ణువర్ధన్ రెడ్డి ఆకుల ప్రభాకర్ మల్లికార్జున్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదస్ శ్రీనివాస్ కనకరాజు అశోక్ రెడ్డి మహిపాల్ రెడ్డి రిపోర్టర్ బాల్ రాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జెఎన్టియూ లో పురుషుల టేబుల్ టెన్నిస్ టీం సెలక్షన్

కూకట్ పల్లి, జనవరి 22, ప్రజా కలం ప్రతినిధి:

హైదరాబాద్ జెఎన్టియూ యూనివర్సిటీ లో గల ఇండోర్ స్టేడియం లో సోమవారం యూనివార్సిటీ పరిధిలో గల పలు అనుబంధ కాలేజ్ ల పురుషుల టేబుల్ టెన్నిస్ టీం సెలక్షన్ లో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు చెన్నై లోని అంబేద్కర్ లా యూనివర్సిటీ లో సౌత్ జోన్ పోటీలో పాల్గొంటారు. ఫిబ్రవరి 1వ తేది నుండి 3 వ తేది వరకు పోటీలు జరుగుతాయని తెలిపారు. క్రీడాకారులు ల ఎంపిక లో సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రొ ఎన్ యస్ దిల్లీప్ మరియు కాలేజీ ఫిజికల్ డైరెక్టర్ డా నల్లగొండ అశోక్ పాల్గొన్నారు.



# రాహుల్ గాంధీ పై దాడికి నిరసనగా ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, వేములవాడ, జనవరి 22, : ఏఐసీసీ అగ్రనేత, కాబోయే భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ యాత్ర



చేస్తున్న సందర్భంగా ప్రజల నుంచి వస్తున్న అనూహ్య స్పందన చూసి ఓర్వలేక బీజేపీ గుండాలు అస్సాం లోని సోనిత్ పూర్ జిల్లాలో దాడికి పాల్పడ్డాన్ని నిరసిస్తూ సోమవారం వేములవాడ కాంగ్రెస్ పార్టీ పక్షాన బ్రిడ్జి మహంకాళి చౌరస్తా నుండి గుడి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు మాట్లాడుతూ బీజేపీ కార్యకర్తలు, గుండాలు చేసిన దాడిని సభ్య సమాజం తీవ్రంగా ఖండిచాలని, ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఎవరు వ్యవహరించిన రాబోయే ఎంపీ ఎలక్షన్లలలో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సంద్రగిరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్, చిలుక రమేష్, కూరగాయల కొమురయ్య, పొద్దుపొడుపు లింగారెడ్డి, నాగుల రాము గౌడ్, పులి రాంబాబు గౌడ్, ముంజ ఉమేందర్, కోయినేని శ్రీనివాస్, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రామ నామ స్మరణతో మారుమోగిన గ్రామాలు


## -గ్రామ గ్రామాన అన్నదానం కార్యక్రమాలు

## -కులామతాలకు అతీతంగా కదిలిన రామ భక్తులు

సూర్యాపేట :జనవరి 22ప్రజాకలం జిల్లా ప్రతినిధి

సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా రామ నామ సంకీర్తన కులామతాలకు అతితంగా సోమవారం నిర్వహించడం జరిగింది. శ్రీరాములవారు జన్మించిన అయోధ్యలో సుమారు 500 సంవత్సరాల తర్వాత శ్రీరాముల వారి బాల విగ్రహాన్ని ప్రతిష్ట జరిపుతున్న సందర్భంగా ప్రతిగ్రామంలో రామ భక్తులు భక్తి శ్రద్ధలతో రాముల వారిని గ్రామంలో ఊరేగింపు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రాముల వారిని అయోధ్యలో ప్రతిష్టజరిగిన తరువాత దేశం మొత్తం శుభీక్షంగా ఉంటుందని పలువురు పేర్కొన్నారు.





# బ్యూటీ భలే యోగాసనం

టాలీవుడ్ లోని యంగ్ హీరోల్లో దాదాపు అందరితో సినిమాలు చేసిన ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్. ఈ అమ్మడు టాలీవుడ్ తో పాటు బాలీవుడ్ లో కూడా స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు దక్కించుకున్న విషయం తెల్సిందే. ఒకానొక సమయంలో వరుస సినిమాలతో ఎన్నో క్రేజీ ప్రాజెక్ట్ లకు కూడా నో చెప్పింది. మహేష్ బాబు వంటి స్టార్ హీరో సినిమాకు డేట్లు కుదరక పోవడంతో నో చెప్పిన రకుల్ ప్రీత్ సింగ్ తక్కువ సమయంలోనే ఇండస్ట్రీలో ఆఫర్లు తగ్గడంతో కనిపించకుండా పోయింది. టాలీవుడ్ లో ఆఫర్లు తగ్గడంతో బాలీవుడ్ వైపు వెళ్లింది. అక్కడ రెండేళ్ల పాటు సందడి చేసింది. ఇప్పుడు హిందీ సినిమా పరిశ్రమలో కూడా రకుల్ కు పెద్దగా ఆఫర్లు లేవు. అయినా కూడా తన అందంతో మళ్లీ బిజీ అవుతాను అనే నమ్మకంతో రకుల్ ప్రీత్ సింగ్ కనిపిస్తోంది. సినిమాల ద్వారా వార్తల్లో నిలువకున్నా కూడా సోషల్ మీడియా ద్వారా రెగ్యులర్ గా వార్తల్లో ఉంటూనే ఉంది. తన అందమైన ఫోటోలను షేర్ చేసే రకుల్ ప్రీత్ సింగ్ ఈసారి యోగాసనాలు వేసిన ఫోటోలను షేర్ చేసి అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. అందమైన రకుల్ ప్రీత్ సింగ్ చాలా కష్టతరమైన యోగ ఆసనాలు వేయడం ద్వారా చాలా మందికి ఆదర్శంగా నిలుస్తుందని కొందరు అంటున్నారు. చూడ్డానికి చాలా సుకుమారంగా, సున్నితంగా కనిపించే ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్ భలేగా యోగాసనాలు వేసిందే అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఫిజిక్ కోసం ఇంత కష్టపడుతున్న రకుల్ కి మళ్లీ సినిమాల్లో ఆఫర్లు వస్తే బాగుండు అన్నట్లుగా ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. మరి అది వర్కౌట్ అయ్యేనా చూడాలి.



# అమితాబ్, కమల్ తో పాటు దేవరకొండ కూడా..!



తెలుగు ప్రేక్షకులతో పాటు పాన్ ఇండియా సినీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ప్రభాస్ 'కల్కి' సినిమా విడుదల తేదీ వచ్చేసింది. ఈ ఏడాది మే 9న కల్కి సినిమాను విడుదల చేసేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సినిమాలో ఎంతో మంది స్టార్స్ కీలక పాత్రల్లో, అతిథి పాత్రల్లో కనిపించబోతున్నారు. అమితాబచ్చన్, కమల్ హాసన్ లు నటిస్తున్నట్లుగా ఇప్పటికే అధికారికంగా యూనిట్ సభ్యులు ప్రకటించారు. బాలీవుడ్ స్టార్ హీరోయిన్స్ దీపికా పదుకునే మరియు దిశా పటానీ లు నటిస్తున్న విషయం తెల్సిందే. మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్ కూడా ఈ సినిమాలో నటిస్తున్నాడనే వార్తలు వస్తున్నాయి. తాజాగా ఈ సినిమాలో రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ కూడా నటిస్తున్నాడనే వార్తలు వస్తున్నాయి. కల్కి సినిమాలో విజయ్ దేవరకొండ నటిస్తున్నాడనే వార్తలు జోరుగా వస్తున్నాయి. ఎవడే సుబ్రమణ్యం సినిమా తో విజయ్ దేవరకొండ కి మంచి గుర్తింపు వచ్చింది. నాగ్ అశ్విన్ వల్లే ఆ సినిమాలో విజయ్ కి చోటు దక్కింది. ఆ తర్వాత నాగ్ అశ్విన్ రూపొందించిన మహానటి సినిమాలో కూడా విజయ్ దేవరకొండ నటించిన విషయం తెల్సిందే. నాగ్ అశ్విన్ ప్రతి ప్రాజెక్ట్ లో కూడా విజయ్ దేవరకొండ కంటిన్యూ అవుతున్నాడు. ఆ సినిమాలు మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. కనుక కల్కి లో కూడా విజయ్ దేవరకొండ ఉంటే సెంటిమెంట్ వర్కౌట్ అయ్యి విజయాన్ని సొంతం చేసుకుంటుందనే అభిప్రాయంను కొందరు వ్యక్తం చేస్తున్నారు. ప్రభాస్, అమితాబ్, కమల్, దుల్కర్ వంటి స్టార్స్ తో పాటు రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ కూడా కల్కి లో నటించడం వల్ల కచ్చితంగా సినిమా స్థాయి మరింతగా పెరుగుతుంది. ఖుషి తో సక్సెస్ జోష్ లో ఉన్న విజయ్ దేవరకొండ ఫ్యామిలీ స్టార్ తో సమ్మర్ లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఆ వెంటనే కల్కి తో కూడా రౌడీ స్టార్ తన ఫ్యాన్స్ ని అలరించబోతున్నాడు.

# గుంటూరు కారం అది వర్క్ అవుట్ అయ్యింది..!

సూపర్ స్టార్ మహేష్ త్రివిక్రం కాంబినేషన్ లో వచ్చిన గుంటూరు కారం సినిమా సంక్రాంతికి రిలీజై వసూళ్ల సునామి సృష్టించింది. సినిమాకు వచ్చిన టాక్ కి వచ్చిన కలెక్షన్స్ కి ఏమాత్రం సంబంధం లేదు. వారం రోజుల్లో గుంటూరు కారం సినిమా 212 కోట్ల గ్రాస్ తో రీజనల్ సినిమాల్లో రికార్డు సృష్టించిందని నిర్మాతలు ప్రకటించారు. ఈ సినిమా సక్సెస్ పై నిర్మాత నాగ వంశీ మీడియా తో మాట్లాడారు. సినిమా అర్ధరాత్రి షోస్ వల్ల కొంత బ్యాడ్ టాక్ వచ్చింది. అయితే రిలీజ్ రోజు టాక్ మారిందని. ఫ్యామిలీస్ సినిమా ను హిట్ చేశాయని అన్నారు. అయితే త్రివిక్రం డైరెక్షన్ లో మహేష్ ఇదివరకు అతడు, ఖలేజా సినిమాలు చేశాడు. అతడు డిఫరెంట్ స్టోరీ.. ఒక ప్రొఫెషనల్ షూటర్ అనుకోకుండా ఒక వ్యక్తి బదులుగా ఫ్యామిలీలోకి వెళ్తే అక్కడ జరిగే సంఘటనలతో తీశారు. ఇక మరోపక్క ఖలేజా సినిమా ఒక ట్యాక్సీ డ్రైవర్ ఒక ఊరికి దేవుడిగా కొలవబడి ఆ తర్వాత అసలు వారు ఎందుకు తనని అలా భావిస్తున్నారో తెలుసుకుని వారి కోసమే కదిలే కథ. ఈ రెండు సినిమాలు మహేష్ కి మంచి పేరు తెచ్చాయి. త్రివిక్రం పెన్ పవర్ కూడా ఈ రెండు సినిమాల్లో కనిపించింది. చిరంజీవి గుంటూరు కారం పక్కా మాస్ సినిమా.. ఇది కేవలం ఫెస్టివల్ కోసం చేసిన సినిమా. అందుకే సినిమాకు ఆడియన్స్ బాగా కనెక్ట్ అయ్యారని అన్నారు నిర్మాత నాగ వంశీ. ఈ సినిమాకు పనికట్టుకుని కొందరు నెగిటివ్ టాక్ స్ప్రెడ్ చేశారని కానీ మహేష్ స్టామినా మరోసారి బాక్సాఫీస్ దగ్గర ప్రూవ్ చేసిందని అన్నారు. ఈ సినిమా మొదటి రోజు టాక్ చూసి తమకు కూడా కాస్త కంగారు అనిపించినా మహేష్ మాత్రం సినిమా రిజల్ట్ మీద చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నారని అన్నారు సినిమా ఎలా ఉంది అన్నది చెప్పడం ఒక రివ్యూయర్ వ్యక్తి గత నిర్ణయమని అది సినిమా రిజల్ట్ మీద ఇంపాక్ట్ క్రియేట్ చేయదని నాగ వంశీ అంటున్నారు. మహేష్ గుంటూరు కారం సినిమాకు మొదటి రోజు దాదాపు సినిమాపై అంతా నెగిటివ్ టాకే వచ్చింది. అయితే టాక్ ఎలా ఉన్నా సినిమా చూసిన వాళ్లంతా కూడా మహేష్ బాబు వన్ మ్యాన్ షో అని హీరో గురించి స్పెషల్ గా చెప్పుకున్నారు.



# కత్రినా జీవితంలో మరియా తెచ్చిన మార్పు!

కొన్ని కొన్ని పాత్రలు హీరో-హీరుయిన్ల జీవితాల్లో సైతం మార్పులు తెచ్చినవిగా చెబుతుంటారు. వ్యక్తిగతంగా ఇష్టపడి చేసిన రోల్స్ కొన్ని ఉంటే..కేవలం పారితోషికం కోసం చేసే సినిమా పాత్రలు కొన్ని ఉంటాయి. తాజాగా బాలీవుడ్ బ్యూటీ కత్రినా కైఫ్ జీవితంలో కూడా వ్యక్తిగతంగా మెచ్చిన రోల్ ఒకటుందని తెలుస్తోంది. ఈ విషయాన్ని ఆమె స్వయంగా రివీల్ చేసింది. ఇంతవరకూ క్యాట్ ఎన్నో సినిమాల్లో వైవిధ్యమైన పాత్రలు చేసింది. వాటిలో మరెన్నో సవాళ్లతోనూ కూడుకున్న పాత్రలు ఉన్నాయి. ఛాలెంజ్ లు..సవాళ్లు విసిరిన రోల్స్ ఎన్నో ఉన్నాయి. కానీ వాటి విషయంలో ఏనాడు ఇలా స్పందించింది లేదు. తొలిసారి మేరిక్రిస్మస్ లో తన పాత్ర గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసి అందర్నీ ఆకట్టుకుంటుంది. విజయ్ సేతుపతి హీరోగా తమిళ్..హిందీలో ఈ చిత్రం తెరకెక్కింది. ఇటీవల రిలీజ్ అయిన సినిమా యావరేజ్ గా ఆడింది. అందులో కత్రినా తన పాత్ర గురించి ఇలా మాట్లాడింది. ఇందులో మరియాది భిన్నమైన ప్రపంచం. నటనకు ఎంతో అవకాశం ఉంది. షూటింగ్ ప్రారంభమయ్యే ముందు ఈ సినిమా లో నా పాత్ర గురించి దర్శకుడు శ్రీరామ్ తో దాదాపు ఏడాది పాటు ప్రయాణం చేసాను. కథ చెప్పడం పూర్తికాగానే మరియా ఎవరు? తన వెనకున్న కథేంటి? ఆమె జీవితంలో ఏం జరిగింది? అని భిన్న కోణాల్లో ఆలోచించమని చెప్పారు. అలా చేయడం నాకెంతో మేలు చేసింది. నేను సమర్ధంగా నటించి ..నన్ను నేను కొత్తగా నిరూపించుకోవడానికి దోహద పడింది. ఇలాంటి పాత్రలు చాలా అరుదుగా వస్తుంటాయి. వ్యక్తిగత జీవితంలోనూ ఈ పాత్ర నాలో చాలా రకాల మార్పులు తీసు కొచ్చింది. అవి ఏంటి? అన్నది ఇప్పుడే చెప్పలేను అని అంది. ఇటీవలే కత్రినా టైగర్ 3 తోనే భారీ విజయం అందుకున్న సంగతి తెలిసిందే. అందులో సల్మాన్ ఖాన్ కి జోడీగా నటించి అమ్మడు మరోసారి సత్తా చాటింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లని సాధించింది.




# యానిమల్ బ్యూటీ అందాల ఊచకోత

రణబీర్ కపూర్ హీరోగా వచ్చిన యానిమల్ సినిమాలో హీరోయిన్ గా నటించిన రష్మిక మందన్నా కంటే కూడా కీలక పాత్రలో నటించిన తృప్తి డిమ్రి కి మంచి మార్కులు పడ్డాయి అనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. సోషల్ మీడియాలో తృప్తి క్రేజ్ ఏంటో ఇప్పటికే పలు సందర్భాల్లో నిరూపితం అయ్యింది. యానిమల్ సినిమాకు ముందు పెద్దగా తెలియని తృప్తి డిమ్రి ఇప్పుడు పాన్ ఇండియా రేంజ్ లో ప్రేక్షకులకు సుపరిచితురాలు. అందుకే ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ మ్యాగజైన్స్ కవర్స్ పై కూడా అప్పుడే సందడి మొదలు పెట్టింది. తాజాగా హాలో మ్యాగజైన్ కవర్ పై తృప్తి డిమ్రి మెరిసింది. హాలో కవర్ పై ఈ అమ్మడి అందంకు ఎంతటి వారు అయినా కూడా ఫిదా అవ్వాల్సిందే అన్నట్లుగా ఉంది. వైట్ డ్రెస్ లో క్లీ వేజ్ అందాల ఆరబోత చేస్తూ కవ్వించేలా చూస్తూ మతి పోగొడుతుంది. ఈ అందం ముందు ఎంతటి అందం అయినా కూడా దిగదుడుపే అన్నట్లుగా కూడా కొందరు కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఈ అమ్మడి అందాల ఊచకోత గురించి తెగ మాట్లాడుకుంటూ ఉన్నారు. యానిమల్ సినిమాలో ఆమె పాత్రకు వచ్చిన ప్రశంసలు అంతా ఇంతా కాదు. యానిమల్ సినిమా తర్వాత ఆమె కెరీర్ ఒక్కసారిగా యూ టర్న్ తీసుకుంది. ప్రస్తుతం ఆమె చేతి నిండా సినిమాలు ఉన్నాయని, రాబోయే కాలంలో కాబోయే స్టార్ హీరోయిన్ అంటూ తృప్తి డిమ్రి గురించి నెటిజన్స్ మాట్లాడుకుంటున్నారు.

# ముద్దుగుమ్మకు ఒక్క రోజు రెండు పరీక్షలు

ఈ మాయ పేరేమిటో సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హీరోయిన్ గా పరిచయం అయిన ముద్దుగుమ్మ కావ్య థాపర్. మోడలింగ్ లో రాణించడం ద్వారా సినిమా ఇండస్ట్రీ వర్గాల దృష్టిని ఆకర్షించిన ఈ ఉత్తరాది ముద్దుగుమ్మ సౌత్ లో స్టార్ హీరోయిన్ గా పేరు దక్కించుకోవాలని విపరీతంగా ప్రయత్నాలు చేస్తోంది. అయితే సౌత్ లో ఈ అమ్మడు చేసిన సినిమాలు పెద్దగా ఆధరణ దక్కించుకోలేక పోతున్నాయి. ఇలాంటి సమయంలో ఈ అమ్మడికి మాస్ మహారాజా రవితేజ కు జోడీగా ఈగల్ లో నటించే అవకాశం దక్కింది. సంక్రాంతికి విడుదల అవ్వాల్సిన ఈగల్ సినిమాను ఫిబ్రవరి 9న విడుదల చేసేందుకు గాను రీ షెడ్యూల్ చేసిన విషయం తెల్సిందే. వైరల్ ఫిబ్రవరి 9న ఈగల్ సినిమాతో పాటు సందీప్ కిషన్ నటించిన ఊరి పేరు భైరవకోన సినిమా విడుదల అవ్వబోతుంది. ఈగల్ తో పాటు ఆ సినిమా లో కూడా కావ్య థాపర్ హీరోయిన్ అవ్వడం ఇక్కడ ప్రత్యేకమైన విషయం. ఈ రెండు సినిమాలు కూడా ఒకే రోజు రాబోతున్నాయి. ఇప్పటికే ఈ సినిమాల యొక్క ప్రమోషన్ హడావుడి కూడా మొదలు అయ్యింది. ఈగల్ సినిమా నిర్మాతలు సోలో రిలీజ్ ను కోరుకుంటున్నారు. కానీ అది ఎంతవరకు సాధ్యం అనేది క్లారిటీ లేదు. కనుక ఈగల్ తో పాటు అదే రోజున భైరవకోన సినిమా కూడా విడుదల అయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఒకే రోజు ఈ ముద్దుగుమ్మ నటించిన సినిమాలు విడుదల అవ్వబోతున్న నేపథ్యంలో ఉత్కంఠ వాతావరణం కనిపిస్తోంది. ఈ రెండు సినిమాలు కూడా కావ్య థాపర్ కి అత్యంత కీలకం అనడంలో సందేహం లేదు. ఎందుకంటే ఈ సినిమాలు హిట్ అయితేనే ఆమె కొత్త సినిమా ఆఫర్లను దక్కించుకోగలదు. కనుక ఒకే రోజు రెండు పరీక్షలు ఎదుర్కోబోతున్న కావ్య థాపర్ కి ఎలాంటి ఫలితం దక్కుతుందో చూడాలి.



## అఖిల భారత గౌడ సంఘం జిల్లా యువజన ఉపాధ్యక్షునిగా పవన్ గౌడ్

వలిగొండ జనవరి 22 ప్రజాకలం: మండల పరిధిలోని పహిల్వాన్ పురం గ్రామానికి



చెందిన వట్టిపల్లి పవన్ గౌడ్ అఖిల భారత గౌడ సంఘం జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులుగా, వట్టిపెల్లి అజర్ గౌడ్ లను మండల యువజన విభాగం అధ్యక్షులుగా నియమించి. అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కూరెళ్ల వేములయ్య గౌడ్ హైదరాబాద్ లో సోమవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన యువకులు నియామకం కావటం పట్ల మండల గౌడ సంఘం సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లం భాను చందర్,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామాలయంలో ప్రత్యేక పూజలు

వలిగొండ జనవరి 22 ప్రజాకలం:అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్టాపాన చేసిన సందర్భంగా మండల కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శ్రీ త్రిశక్తి ఆలయం వద్ద గల హనుమాన్ విగ్రహానికి పులమాల వేసి అక్కడి నుండి



ర్యాలీగా వెళ్లి స్థానిక శ్రీ రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు,అలాగే వివిధ గ్రామాలలోని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నూతి రమేష్,సర్పంచ్ బోళ్ల లలితా శ్రీనివాస్,బిజెపి నాయకులు ఎలే చంద్రశేఖర్,బచ్చు శ్రీనివాస్,మారోజు అనిల్ కుమార్,రేగూరి అమర్,మైసోల్ల మత్స్యగిరి,రాచకొండ కృష్ణ, గోద శ్రీనివాస్,దోగిపర్తి సంతోష్, మాతురు కృష్ణ,మాటూరి శివ, మల్లేశం,రాపోలు వరలక్ష్మి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రాములవారి విగ్రహ ప్రతిష్టపాన మహోత్సవం

తుర్కపల్లి(ప్రజాకలం)

తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు వాసాలమర్రి, దత్తాయిపల్లి, మాదాపూర్, వేల్పుపల్లి, రుస్తాపూర్ గ్రామాల్లో అయోధ్య శ్రీరామ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భాగంగా సీతారామచంద్రస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించి



శ్రీరామ జయ రామ జయ జయ రామ అనే తారక మంత్రాన్ని 108 సార్లు జపించి తదుపరి 11 సార్లు హనుమాన్ చాలీసా ను పట్టణం చేశారు. అనంతరం స్వామివారి ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని దేవాలయంలో టీవీ ద్వారా వీక్షించారు. గ్రామాల్లో స్వామివారిని పల్లకి సేవ ద్వారా గ్రామాల్లో భజన కార్యక్రమం తో ఊరేగించారు అనంతరం దేవాలయాల్లో హెూమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, తుర్కపల్లి మండల కేంద్రంలోని కళాసికం జగదీష్, డొంకెన రాజు గౌడ్, ఇమ్మడి సంతోష్, బోయిని క్రాంతి కుమార్, పడాల శ్రీనివాస్, సోమోల వెంకటేష్, ఆకుల వెంకటేష్ ,డొంకెని రాజు గౌడ్, కాసం సురేష్ రెడ్డి, ఎడపల్లి అనిల్, బోయిని కిరణ్, కూరేళ్ల బాలకృష్ణ, కందుకూరి అమర్నాథ్, బాలరాజ్, కందుకూరి వేణు, ఏలగల భాను, కట్కూరి గణేష్, కూరెళ్ళ సందీప్, పాల్గొన్నారు

## అంగన్వాడీ కార్మికులకు మద్దతు తెలిపిన రంపచోడవరం జిల్లా సీ పి యం పార్టీ కమిటీ

### అక్రమ అరెస్ట్ లతో ఉద్యమాన్ని ఆపలేరు...సీ పి యం పార్టీ

ప్రజాకలం ప్రతినిధి ఎటపాక జనవరి 22:రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అంగన్వాడీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలియజేస్తూ ఎ.యస్.ఆర్. రంపచోడవరం జిల్లా ఎటపాక మండలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించడం జరిగింది. గత 42 రోజులుగా అంగన్వాడీ కార్మికులు న్యాయమైన డిమాండ్స్ తో, సమ్మె నోటీసు ఇచ్చి మరీ సమ్మె చేస్తుంటే వారిని విధుల్లో జాయిన్ అవ్వాలని వివిధ రకాలుగా వేధిస్తూ, చివరికి రాష్ట్ర ప్రభుత్వం అరెస్టులకు పాల్పడింది. విజయవాడ చేరుకుంటున్న అంగన్వాడీ కార్మికులను అరెస్టులు చేస్తూ సమ్మెను



విచ్ఛిన్నం చేయాలని కుట్ర చేస్తుంది. విధుల్లో జాయిన్ అవ్వాలని బెదిరింపులకు ప్రయత్నిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక చర్యలను ఖండిస్తూ ఎటపాక మడల కేంద్రంలో రాస్తారోకో చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ఐ.వి., కార్యదర్శి వర్గ సభ్యులు ఆకిశెట్టిరాము, పార్టీ మండల కమిటీ సభ్యులు జి హుస్సేన్, పార్టీ శాఖ కార్యదర్శులు బండారు స్టాలిన్, పి. సరవయ్య, సీసం అర్జున్, పార్టీ సభ్యులు మాటూరి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆయోధ్య రాంలాలా ప్రాణప్రతిష్ట వీక్షించి తరించిపోయిన భక్తులు

### శ్రీనివాస్ పూర్ ప్రజలు జైశ్రీరామ్.. జై శ్రీరామ్ నామస్మరణతో మారుమోగిన సీతారామ అంజన్న ఆలయం

వనపర్తి జిల్లా ప్రతినిధి / శ్రీనివాస్ పూర్ / జనవరి 22/ ప్రజా కలం న్యూస్ : సోమవారం శ్రీనివాసపురం శ్రీ సీతారామాంజనేయ ఆలయంలో భక్తులు వీక్షించడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆయోధ్య లో రాం లాలా ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని సోమవారం వీక్షించి భక్తులు తరించి పోయారు స్వామి వారి కృపకు పాత్రులు అయ్యారు, వార్డ్ లో చెందిన సుమారు 300మంది కి పైగా భక్తులు సత్సంగ సధనానికి తరలివచ్చారు,ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా రామభక్తుడు అయినటువంటి వామనమూర్తి , గుజ్జుల వినయ్ ఆధ్వర్యంలో శ్రీరామ జయరామ జయ జయరామ భక్తులు భజన కార్యక్రమాన్ని నిర్వహించారు,అయోధ్యలో రామలీల ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని అయోధ్య అక్షింతలను ప్రతి ఒక్కరిపై చల్లి ఆశీర్వాదం అందజేశారు, శ్రీనివాసపురం వార్డ్ లో అయోధ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇంటింటికి జైశ్రీరామ్ నినాదాలతో కూడిన వాల్ రైటింగ్ జైశ్రీరామ్ కాసయపు జెండాల పంపిణీ జరిగింది, కాసయపు జెండాలను అన్ని ప్రజలు తమ తమ ఇళ్లపై కాసయపు జెండాలను ఎగురవేసి రామ లీల ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా సోమవారం మహిళలు తమ వాకిళ్లలో ముగ్గులు వేసి చూడముచ్చటగా రంగులు అద్దారు ,మామిడి తోరణాలు కట్టుకున్నారు. రామలీల ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం ముగిసిన వెంటనే ప్రజలు పెద్దల చేత అయోధ్య అక్షింతలను చల్లుకుని



స్వామివారి ఆశీర్వాదని స్వీకరించారు , ఆలయ ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి, వార్డ్ లో ప్రజలు మహిళలు సోమవారం రాత్రి తమతమ ఇళ్ళ ఎదుట వత్తి దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు వాడవాడలో స్వామివారి ఊరేగింపు చేశారు. చేసి భక్తిశ్రద్ధలతో భజన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పసుల బాలకృష్ణయ్య, గుజ్జుల రాములు, గుజ్జుల వినియ్, పశువుల చిన్న అంజన్న,పోలికల చంద్రు, ఉమ్మల్ల రాము,చెరుకు దస్తగిరి, కావలి నరసింహం, దేవర్ల నరసింహ RB ,దేవర్ల తిరుపతి, నాగరాజు, కావలి శ్రీను, భాష, ఈశ్వర్, కావలి మహేష్, హైమద్, మండ్ల రాఘవేందర్, ఉమ్మల్ల పప్పుల్, మండ్ల భాను, రేగులచ్చి, ఆలయ పూజారి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...

### భారతదేశంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రామ మందిరం పునర్నిర్మాణంలో భాగంగా సోమవారం దేవాలయాలు శ్రీరామ నామంతో

## ఎంతో వైభవంగా శ్రీరాముని ప్రత్యేక పూజలు



వనపర్తి జిల్లా ప్రతినిధి/ ఎద్దుల గేరి కందిరీగ తాండ / జనవరి 22/ ప్రజా కలం న్యూస్ : ఈ సందర్భంగా సోమవారం ఏద్దుల గేరి కందిరీగ తాండ గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయుడు ఆధ్వర్యంలో ఆయన శ్రీరాముల వారి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రజా కలం ప్రతినిధితో మాట్లాడుతూ, రామ మందిరం, దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పుతో 500 సంవత్సరాల నిరీక్షణ వందలాది కర సేవకుల ప్రాణ త్యాగ ఫలితంగా మన హిందూ బంధువుల చిరకాల కోరిక నిజమవుతున్న రోజు రామ జన్మభూమిలో రామాలయ నిర్మాణం ప్రాణ ప్రతిష్టాపన ఊరూరా ప్రతి గృహం నందు దీపావళి పండుగల అంగరంగ వైభవంగా జరుపుకోవాలని మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. మన హిందూ సంప్రదాయాల ప్రకారం శ్రీ అయోధ్య రామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్టాపన గ్రామ ప్రజలు అందరూ ప్రతిష్ట కార్యక్రమాన్ని వీక్షించాలి అన్నారు. ఎద్దుల గేరి కందిరీగ తాండ గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి గుడిలో అయోధ్య శ్రీ బాల రాముని అక్షితలు పూజలు నిర్వహించి అనంతరం గడపగడపకు

శ్రీ అయోధ్య బాలరామయ్య అక్షింతలు ప్రజలకు అందించడం జరిగింది. గ్రామ ప్రజలు అక్షింతలను భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి తీసుకోవాల్సిందిగా కోరుచున్నాము. గ్రామంలో కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు వార్డు మెంబర్లు అందరూఈ కార్యక్రమంలో పాల్గొన్నారు....

## అన్నదానం ప్రారంభించిన కూసుమంచి సర్కిల్ ఇన్స్పెక్టర్ జితేందర్ రెడ్డి, ఎస్సై రమేష్..

పాలేరు జనవరి 22(ప్రజాకలం న్యూస్) కూసుమంచి మండల కేంద్రంలోని సోమవారం రామజన్మభూమి అయోధ్యలో రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరుగుతున్న శుభ సందర్భంగ కుసుమంచి నూతన,రామాలయం లోరామభక్తులు, కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు రామదండు పాల్గొని ఉదయం 9 గంటలకు రామ మందిరంలో హనుమాన్ చాలీసా, పారాయణం రామ నామం, భజన కార్యక్రమం చేసిన తర్వాత శ్రీ సీతారామ స్వామి దేవస్థానం నుండి బస్టాండ్ సెంటర్ అక్కడి నుండి శివాలయం లోఉన్నఆంజనేయ స్వామి గుడి వరకు పాదయాత్ర చేస్తూ ర్యాలీ చేశారు. శివాలయంలో, శివాలయ పాలకమండలి వారు మధ్యాహ్నం 1గంటకు అన్నదానా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన సర్కిల్ ఇన్స్పెక్టర్ కంది జితేందర్ రెడ్డి, మాట్లాడుతూ ఏ దానం ఇచ్చిన దానం తీసుకున్న వారిని మనం సంతృప్తి పరచలేక పోవచ్చు కానీ అన్నదానం చేస్తే మాత్రం దానం తీసుకున్న వారిని పూర్తిగా సంతృప్తి పరచవచ్చును. అని అన్నారు ఎస్సై రమేష్ మాట్లాడుతూ అన్నదానం కోటి గోవుల దాన ఫలితం తో సమానమైనది,అని ఆన్నారు. రామ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని



తీర్థప్రసాదాలు స్వీకరించి, భోజనాన్ని ఆస్వాదించి, ఆ భగవంతుని సన్నిధిలోమామిడి తోరణాలు గుమ్మాలకు కట్టి దీపాలు సాయంత్రంపూట వెలిగించి అయోధ్య నుండి వచ్చిన అక్షింతలు తలపై చల్లుకుని ఆశీర్వచనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ,కూసుమంచి ఎస్ఐ రమేష్, చైర్మన్ కొక్కిరేణి వీరస్వామి,సర్పంచ్ చెన్న మోహన్, డైరెక్టర్లు మక్కపల్లి రామకృష్ణ అర్వపల్లి వెంకటేశ్వర్లు ,నెల్లూరి సత్యనారాయణ ,నాగిరెడ్డిరవీందర్ రెడ్డి ,నలగాటినాగయ్య, ముత్తయ్య , ఎంపీఓ, శివస్వాములు బెల్లంకొండ వెంకన్న, వీరవెల్లి వెంకన్న, వెంగల్ రావు భారీవీరభద్రం,కందుల వెంకన్న, శ్యాంసుందర్ ,గంగాధర్ ,కగేందర్ తంగేళ్ల చంద్రయ్య ,ఆలయ సిబ్బంది విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.లి

### మధిర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అస్సాంలో రాహుల్ గాంధీ

## కాన్వాయ్ పై దాడికి నిరసనగా కొవ్వొత్తుల నిరసన ర్యాలీ

మధిర జనవరి 22 (ప్రజా కలం ప్రతినిధి) : రాహుల్ గాంధీ గారి పై బిజెపి గుండాల దాడిని నిరసిస్తూ మధిర మండల,పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నిరసన ర్యాలీ జరిగినది ఈ సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ జోడో యాత్ర





అస్సాంలో ప్రవేశించినప్పటి నుండి, భారతదేశంలో అత్యంత అవినీతిపరుడైన ముఖ్యమంత్రి తన గూండాలను ఉపయోగించి రాహుల్ గాంధీ కాన్వాయ్‌లు, ఆస్తులు మరియు నాయకులపై కనికరం లేకుండా దాడులు చేస్తున్నారు అని ఆరోపించారు జనవరి 14న మణిపూర్‌లో రాహుల్ గాంధీ నేతృత్వంలో భారత్ జోడో న్యాయ్ యాత్ర ప్రారంభమైందని మణిపూర్, నాగాలాండ్, అరుణాచల్ ప్రదేశ్ మీదుగా విజయవంతంగా ప్రయాణించి, ఇప్పుడు అస్సాంలోకి ప్రవేశించింది. ఉద్దేశపూర్వకంగా బిజెపి కార్యకర్తలు రాహుల్ గాంధీ నేతృత్వంలోని కాన్వాయ్‌పై రాళ్లతో దాడి చేశారని, ఫలితంగా అస్సాం పిసిసి అధ్యక్షుడు వేణుగోపాల్ సహా పలువురు పార్టీ నాయకులకు గాయాలయ్యాయి, మీడియా వ్యాన్ ధ్వంసం అయింది. ఇలాంటి పిరికి బంధ చర్యను ప్రతి భారతీయుడు తీవ్రంగా పరిగణించవలసిన విషయం, ఎందుకంటే ఇది బిజెపి ఫాసిజం మరియు గూండాయిజాన్ని బహిర్గతం చేస్తుంది అన్నారు. ఈ నిరసన ర్యాలీలో మధిర మండల, పట్టణం నికి చెందిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు వివిధ హెూదాల్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు

## తల్లాడలో ఘనంగా రాములోరి శోభాయాత్ర





తల్లాడ జనవరి 22 (ప్రజా కలం న్యూస్) : అయోధ్య పురిలో రాములోరి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా సోమవారం రాత్రి తల్లాడలో శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పస్తం రంగారావు (గురుస్వామి) ఆధ్వర్యంలో వివిధ వేషధారణలో కళాకారులు శోభాయాత్ర నిర్వహించారు. కోలాటం నృత్యాలతో మల్లవరం చెక్కభజనల టీం వేడుకలు జరిగాయి. తల్లాడలోని పురవీధుల్లో తిరుగుతూ జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. తొలుత అయోధ్య రాముని ప్రాణ ప్రతిష్ట లో భాగంగా దేవాలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో మహిళలు రాములోరి దేవాలయాల వద్ద ఉదయాన్నే పూజలు, దీపారాధన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు దగ్గుల శ్రీనివాస్ రెడ్డి, గుండ్ల వెంకటేశ్వర్లు, బొడ్డు రామ్ లక్ష్మణ్, దగ్గుల రాజశేఖర్ రెడ్డి, దొబ్బల శ్రీనివాసరావు, నంబూరి నారాయణరావు, చల్లాల లక్ష్మయ్య, కొమ్మినేని రామయ్య, మద్దిరామయ్య, మహిళలు, చిన్నారులు యువత పాల్గొన్నారు.

## భరత్ విద్యా సంస్థలలో ఘనంగా రామమందిర ప్రారంభోత్సవ పంచ దీపాల కార్యక్రమం




మధిర జనవరి 22 (ప్రజా కలం న్యూస్ ) ఖమ్మం జిల్లా మధిర పట్టణంలోని భరత్ విద్యా సంస్థల అధినేతలు శీలం విద్యాలత వెంకటరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం అయోధ్యలో రామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా ఈ పాఠశాల ఆవరణలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలలో పంచ దీపాలను వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు అయోధ్యలో రామ మందిర ప్రారంభోత్సవ విశిష్టతను గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు,ఉమా, డీన్ రవీందర్ రెడ్డి,స్రవంతి, నాగరాజు, పాషా,అజీమ్,గణేష్,రమేష్,హెప్సిబా, రాజేశ్వరి ,రాజ్యలక్ష్మి, శశికళ,లావణ్య,సీత,జ్యోతి,పద్మ,స్వాతి,నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రామరాజ్యంలో ప్రజలంతా సుభిక్షం

### - అందరికీ సీతారాములు ఆదర్శం








వనపర్తి జిల్లా ప్రతినిధి/ వనపర్తి టౌన్/ జనవరి 22/ ప్రజా కలం న్యూస్:సోమవారం శ్రీశ్రీ రామ జన్మభూమి అయోధ్యలో రాముని ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా వనపర్తి జిల్లా బిజెపి నాయకులు ముఖ్య అతిథులుగా నాగవరం తండాలో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టకు హాజరు కావడం జరిగింది. రామ్ నగర్ కాలనీలో రామాలయం టెంపుల్ ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. బాల్ నగర్‌లో ఆంజనేయస్వామి టెంపుల్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. వనపర్తి గాంధీ చౌక్ శ్రీ శ్రీకన్యకా పరమేశ్వరి ఆలయంలో రాముని అక్షంతలు భారతీయ జనత పార్టీ నాయకులు పెద్ద ఎత్తున మహిళలు స్వాగతం పలికి వారికి మంగళహారతులతో ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగింది. పాత బజార్ లో ఆంజనేయస్వామి పాల్గొనడం జరిగింది. రామాలయం టెంపుల్‌లో ముఖ్య అతిథులుగాపాల్గొనడంరాముని యొక్క దర్శనం చేసుకుని భగవంతుడు రామజన్మ నుంచి అయోధ్యకు నుంచి వచ్చిన అక్షంతలను శ్రీశ్రీశ్రీ రాములవారి టెంపుల్‌లోగల అయ్యగారితో అక్షంతలు వితరణ చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు బిజెపి నాయకులు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులైన మున్న రవీందర్, మరియు వనపర్తి జిల్లా అధ్యక్షులు డి నారాయణ, మరియు ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి శ్రీశైలం, మరియు వనపర్తి టౌన్ పట్టణ బిజెపి అధ్యక్షులు రావు,నాగర్ కర్నూల్ జిల్లా పార్లమెంట్ ప్రవీణ్, వనపర్తి పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి సుగురు రాములు,వెంకటేష్ నాయుడు, బాలరాజు, విక్రమ్, సర్పంచ్ దేవేందర్ నాయుడు, ఉపసర్పంచ్ ఏద్దుల గేరి రవి నాయుడు, అశోక్, రాజశేఖర్, పవన్, గోవిందు తదితరులు పాల్గొనడం జరిగింది..



## నూతన రామ మందిరంలో బాల రాముడు విగ్ర ప్రాణ ప్రతిష్ఠ పురస్కరించుకుని ఎన్టీఆర్ నగర్ లో పల్లకి సేవతో శోభాయాత్ర

**ప్రజాకలం/ కుత్బుల్లాపూర్**

అయోధ్యలో నూతనంగా నిర్మించిన రామ మందిరంలో బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ వేడుకలను పురస్కరించుకుని సోమవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 7వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీరామచంద్ర స్వామి పల్లకి సేవతో శోభాయాత్రలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ కార్పొరేటర్లు ప్రణయ ధనరాజ్ యాదవ్, రవి కిరణ్, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్టీఆర్ నగర్ గ్రౌండ్ శివాలయం నుంచి ప్రారంభమైన రామ భక్తులు, హిందూ బంధువులతో కలిసి భారీగా శోభయాత్రలో పాల్గొన్నారు. కాషాయం జెండాలను చేతపట్టుకుని జైశ్రీరామ్ నినాదాలతో ఎన్టీఆర్ నగర్ మార్మోగింది. ఈకార్యక్రమం సీనియర్ నాయకులు కూరాకుల రాము, 7వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంజునాథ్, నాయకులు తల్లారి సాయి, ఆనంద్ రెడ్డి, ఎన్టీఆర్ నగర్ ప్రెసిడెంట్ కృష్ణ, వైస్ ప్రెసిడెంట్ శోభరాణి, జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, కాలనీ వాసులు రాజేష్, పూర్ణ, మల్లేష్, పవన్, నర్సింహా, మధు, నర్సింహా, నర్సింహా నాయక్, శేఖర్ చిన్ను, కోటి, జితేందర్, శంభు , కాలనీ వాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## బస్తీల్లో ఉచిత వైద్య శిభిరాలు మంచి పరిణామం:కేపి.విశాల్

**ప్రజాకలం/ కుత్బుల్లాపూర్**

రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి గిరినగర్ లో, యూత్ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ సల్మాన్, మొహమ్మద్ నసీరుద్దీన్, ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా, వారి ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి. విశాల్ గౌడ్ హాజరై ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. రోగులకు మందులు ఉచితంగా అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉచిత మెగా వైద్య శిబిరాన్ని బస్తీలో ఏర్పాటుచేసిన సల్మాన్, నసీరుద్దీన్ యువకులు, మమ్మద్ పాషా, షేక్ బాబు మియా, జలీల్ ఖాన్, ఈమెడికల్ క్యాంపు ను విజయవంతం అయ్యే విధంగా కృషి చేసినందుకు, బస్తీ వాసులందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, ఎల్లవేళలా మేమున్నా మంటున్న వీరి మిత్రబృందం, యూత్ కాంగ్రెస్ నాయకులు, పెద్ద ఎత్తున ఉచిత మెగా వైద్య శిబిరాన్ని విజయవంతం చేసినందుకు అభినందించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీ ప్రియా, డాక్టర్ వాసవి, షఫియాన ఫాతిమా, డాక్టర్ షఫియా ఇమ్రోస్, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ రోహిత్ కుమార్, డాక్టర్ చిన్మయి, నర్సింగ్ డిపార్ట్మెంట్ శవాన్ని, రేఖ, ఫార్మసిస్ట్ వందన, మార్కెటింగ్ డిపార్ట్మెంట్ ఇంచార్జ్ రవి కిరణ్, పవన్, సాయి కుమార్, నాయకులు మేకల ఎల్లయ్య, మహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్టియన్ గ్రేవ్ యార్డ్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**ప్రజాకలం/ కుత్బుల్లాపూర్**

కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మా నగర్ ఫేస్ -2 రింగ్ రోడ్డు సమీపంలో నూతనంగా నిర్మించిన క్రిస్టియన్ గ్రేవ్ యార్డు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గంగా జమునా తేహజీబ్ కు నిదర్శనం హైదరాబాద్ నగరంలో సర్వమతసారం కోసం అభివృద్ధి చేసిన ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీయేనని, గత ప్రభుత్వ హయంలోనే ఈగ్రేవ్ యార్డ్ నిర్మించామన్నారు. మీ అందరి సహాయ సహకారాలతో హ్యాట్రిక్ విజయాన్ని సాధించానని రానున్న రోజుల్లో కూడా గ్రేవ్ యార్డ్ లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కేఎం.గౌరీష్, కార్పొరేటర్ రావుల శేషగిరి, మాజీ కౌన్సిలర్ సూర్యప్రభ, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బిఆర్ఎస్ యువజన అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, కుత్బుల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, చింతల్ పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు సజ్జు పాపన్న, కార్యదర్శి సంజీవ్ కుమార్, చైర్మన్ సి. విజయ భాస్కర్, QCCA ప్రెసిడెంట్ సత్యనారాయణ, చైర్మన్ శౌరి, పాస్టర్ ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో

# ఐదు రాష్ట్రాల్లో కమిటీలు

### - ప్రజా సంఘాలకు, జర్నలిస్ట్ సంఘాలకు ఆహ్వానం
### -ప్రజాస్వామ్యం గెలవాలంటూ బహిరంగ ప్రకటన

హైదరాబాద్ జనవరి 22, (ప్రజా కలం)

ఏప్రిల్ నెలలో దేశవ్యాప్తంగా 6-7 విడుతల్లో ఎన్నికలు జరుగే అవకాశం ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకొని ఆంధ్రప్రదేశ్ తో పాటు ఐదు రాష్ట్రాల్లో కమిటీలను వేయాలని నిర్ణయించినట్లు ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక వ్యవస్థాపక సభ్యులు సీనియర్ పాత్రికేయులు పాశం యాదగిరి, కే.కోటే శ్వర్ రావు, అనంచిన్ని వెంకటేశ్వరావులు నేడు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా జరగనున్న వచ్చే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఓటర్లకు నగదు పంపిణీ చేయకుండా చర్యలు తీసుకోవాలని, ఎన్నికల్లో ప్రజలు తమ ఓటును అమ్ముకోకుండా చైతన్యం కలిగించేందుకు, అదేవిధంగా రాజకీయ పార్టీలు డబ్బు, మద్యం ఇతర వస్తువుల తో ప్రజలను ప్రలోభాలకు గురి చేయకుండా అడ్డుకునేందుకు దేశవ్యా ప్తంగా అన్ని నియోజకవర్గాల్లో తమ వేదిక ద్వారా ప్రయత్నం చేస్తున్నామని, దీనికి ప్రభుత్వ యంత్రాంగం సహకరించాలని వారు కోరారు. దేశంలో ముందు ముందు ఎన్నికలు డబ్బు చుట్టే తిరుగుతు న్నాయని, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను అపహస్యం చేసే విధంగా ఓట్ల వ్యాపారం నడుస్తున్నదని వారు



ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలను చైతన్యవంతం చేసి ఎన్నికల్లో జరుగుతున్న అక్రమాలను అడ్డుకోకపోతే భవిష్యత్ తరాలకు, ప్రజాస్వామ్యానికి తీవ్ర నష్టం



జరుగుతుందని అన్నారు. ఎన్నికల సందర్భంగా జరిగే అక్రమాలను ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సోషల్ మీడియా ద్వారా తమ దృష్టికి తీసుకురాచ్చని, లేదంటే ఎన్నికల కమీషన్ ఇచ్చిన సీ విజిల్, 1950 ఫోన్ నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చని వారు తెలిపారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించిన శంభీపూర్ క్రిష్ణ



ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ 22వ వార్డులోని సోమవారం రూ. 10 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ నిర్మాణ పనులను స్థానిక కౌన్సిలర్ శామీర్ పేట సంధ్యతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... అభివృద్ధికి ఎల్లవేలలా కృషి చేస్తానన్నారు.

ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా పనిచేస్తామన్నారు. అనంతరం వార్డులోని ప్రజా సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు.. అనంతరం ప్రజా గొంతుక నూతన సంవత్సర క్యాలెండర్ ను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు హనుమంత్ రావు, ప్రెసిడెంట్ బ్రాహ్మ రెడ్డి, కాలనీ సభ్యులు రేవంత్ రెడ్డి, అనిల్ రెడ్డి, రామకృష్ణ, రామారావు, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ నిర్లక్ష్యంతో వేలాదిమంది అమాయకులు మోసపోతున్నారు: సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ మండలం గాజులరామరం సర్వే నెంబర్ 12, 329, 342, 326, 307లలో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్ల కబ్జాదారులు వేలాదిమంది దగ్గర లక్షల రూపాయలు వసూలు చేసి పదుల ఎకరాల ప్రభుత్వ భూమి తమ స్వంత ఆస్తి అయ్యినట్లు అమ్మి ప్రజలను మోసం చేస్తున్నారని సిపిఐ కుత్బుల్లాపూర్ నియోజక కార్యదర్శి ఉమా మహేష్ అధికారుల డిమాండ్ చేశారు. నిరంతరం కబ్జాదారుల మాయమాటలకు ప్రజలు మోసపోతున్నారని దీనిపై సీపీఐ అనేక పోరాటాలు చేస్తుందన్నారు. దినపత్రికల్లో కథనాలు వచ్చినప్పటికీ చర్యలు తీసుకోవట్లేదని ఇంకెంత మంది మోసపోవలని



అధికారులను కోరారు. సోమవారం మల్కాజిగిరి రెవిన్యూ డివిజన్ అధికారి శ్యామ్ ప్రకాష్ కి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యుడు ప్రవీణ్, సభ్యుడు ప్రభాకర్ లు పాల్గొన్నారు.

## మార్కెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రామోత్సవ వేడుకలు



**ప్రజాకలం/ కుత్బుల్లాపూర్**

అయోధ్యలో బాల రామచంద్రుని విగ్రహ ప్రతిష్ఠ పురస్కరించుకొని సూరారం మార్కెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీరామోత్సవం వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూరారం సిఐ వెంకటేశ్వరరావు హాజరైయ్యారు. ఆదూరి దుర్గా నాగ్ మోహన్ మంత్రోచ్చారణతో నిర్వాహకులు సీతారాముల కళ్యాణం నిర్వహించారు. మహిళలు హనుమాన్ చాలీసా పారాయణము చేశారు. అనంతరం దాదాపుగా వేయ్యి మందికి పైగా అన్నప్రసాదం అందజేశారు. భారీ ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేసి అయోధ్య బాలరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం చూసేలా ఏర్పాటు చేశారు. సాయంత్రం రాములవారి చిత్రపటాన్ని భారీ ఎత్తున ఊరేగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... రామోత్సవ వేడుకలు ఈ తరంలో జరుపుకోవడం మన పూర్వజన్మ సుకృతం అన్నారు. ఈసందర్భంగా వ్యాపారస్తులు వ్యాపారంతో పాటు సేవ ఆధ్యాత్మిక రంగాలలో పాల్గొనడం అభినందనీయమన్నారు. అసోసియేషన్ ఏర్పాటు చేసిన అన్నదాన శిబిరాన్ని సిఐ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ 500 సంవత్సరాల చరిత్ర, 70 పైగా పోరాటాలు, 4 లక్షల వీరమరణాలతో పాటు సుదీర్ఘ న్యాయ పోరాటం చేసి సాధించుకున్నది రామ జన్మభూమని, ఇలాంటి అద్భుత ఘట్టం బాల రామచంద్రుని ప్రాణ ప్రతిష్ట మన తరంలో మన కళ్ళ ముందు జరగడం మన అదృష్టంగా భావించాలని పేర్కొన్నారు. సనాతన ధర్మాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ తమ ఇంటి నుండి మార్పులు చేపట్టాలని పిల్లలకు విద్యాబుద్ధులతో పాటు మన సంస్కృతి సంప్రదాయం పట్ల అవగాహన పెంపొందించాలని కోరారు. రామోత్సవం జరుపుకోవడంతోపాటు మన సంస్కృతి సాంప్రదాయాలను హైందవ ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందని సూచించారు. శ్రీరామనవమి, దీపావళి జరుపుకుంటున్నట్టు ఉందని అభిప్రాయపడ్డారు. ఈకార్యక్రమంలో పర్యావరణ పరిరక్షకుడు కోలా రవీందర్ ముదిరాజ్, సీనియర్ జర్నలిస్ట్ సర్వేపల్లి రమేష్ కుమార్, కరసేవకుడు కొట్టే రవి, సూరారం ఎస్సై వెంకటేష్, మార్కెట్ కమిటీ సభ్యులు ప్రేమ్ చందర్, ప్రభాకర్ గుప్త, అర్జున్ బాటి, ఆకాష్ బాటి, అక్షయ్ బాటి, మహేష్, రమేష్, ఓం శాంతి పండిత్, ఇంద్రసేన గుప్త, రవీందర్ రెడ్డి, దారం సాయిలు పాల్గొన్నారు.

## శ్రీరాముల వారి కళ్యాణములో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నాయకుడు శ్రీనివాస్ యాదవ్

**కల్వకుర్తి,తలకొండపల్లి, జనవరి 22, (ప్రజా కలం)**

కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో అయోధ్య శ్రీ బాల రాముడి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా వేదపండితులచే శ్రీరాముల వారి కళ్యాణము అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్



పార్టీ సీనియర్ నాయకుడు సి ఎల్ శ్రీనివాస్ యాదవ్ మాజీ ఎంపీటీసీ శ్రీనివాస మూర్తి ,ఎంపీటీసీ అంబాజి,ఉప్ప సర్పంచ్ అజిజ్,వార్డు సభ్యులు శ్రీరామ్, బాలకిష్టయ్య, యాదగిరి రెడ్డి,విష్ణువర్ధన్ యాదవ్, రాఘవేందర్ గౌడ్,పొద్దుటూరి రాజు,నరేందర్ గౌడ్, నర్సిరెడ్డి,విజయ్ యాదవ్,శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్ గౌడ్,సుదర్శన్,వానరసి వెంకటేష్,రమేష్ యాదవ్,శ్రీశైలం, సుధాకర్,లింగం,శ్రీను ,సంపత్,శేఖర్,కృష్ణ,రాధాకృష్ణ,అజయ్,అశోక్,రమేష్,బంధులాల్,సుల్తాన్,శరత్,సాయి,భాను ,మధు భక్తులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంతా రామమయం

### భూదాన్ పోచంపల్లిలో మార్కండేయ స్వామి దేవాలయంలో అయోధ్య రామ మందిరం ప్రారంభాన్ని ప్రత్యక్ష ప్రసారం చూస్తున్న గ్రామస్తులు

**భూదాన్ పోచంపల్లి (ప్రజా కలం)**

అయోధ్య రామ మందిరంలో శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని పురస్కరించుకొని పట్టణాలు గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొంది. దేవాలయాలు శ్రీరామ నామ స్మరణతో మారుమోగిపోయింది. పట్టణ కేంద్రంలోని మార్కండేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయోధ్య రామ మందిర ప్రారంభం టీవీల్లో ప్రసారమైన ప్రత్యక్ష ప్రసారాన్ని భక్తులు వీక్షించారు.



శ్రీ సరస్వతి విద్యా మందిర్ విద్యార్థులు సీతారాములు, లవకుశ వేషధారణలు, కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు జైశ్రీరామ్ ఆకారంలో ఏర్పడిందని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, ఆలయ చైర్మన్ బడుగు చండీకేశ్వర్, పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షులు సీత శ్రీరాములు, కర్నాటి ధనంజయ, తడక వెంకటేష్, యన్నం శివకుమార్, పద్మ బ్రాహ్మణ రాష్ట్ర పురోహిత సంఘం అధ్యక్షులు రుద్ర పాండురంగ శాస్త్రి, జిల్లా గోరక్ష ప్రముఖ బల్ల దుర్వాసులు, విశ్వహిందూ పరిషత్ మండల శాఖ అధ్యక్షులు కటకతుకారం, ఉపాధ్యక్షులు చిక్క కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎలగందుల నరసింహ, సహాయ కార్యదర్శి నామాల కృష్ణమూర్తి, కోశాధికారి రుద్ర వెంకటయ్య, సభ్యులు చక్రాల నరసింహ, సుంకి వెంకటేశం, వనం వెంకటేశం, కొంక వీరేశం, భోగ నరసింహ పాల్గొన్నారు.

## ఆర్గానిక్ ఫామ్ ను సందర్శించిన అడిషనల్ కలెక్టర్

తుర్కపల్లి(ప్రజాకలం)

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని పి జె ఎస్ ఎం ఆర్గానిక్ ఫామ్ ను సోమవారం అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా




ఎరువులు వాడకుండా వ్యవసాయ పనులను, నాటు కోళ్ల ఫారాలను, కంజు పారాలను, బాతులను పరిశీలించారు. అనంతరం ఆయన ఫామ్ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దేశనాయక్, ఎంపీడీవో మానే ఉమాదేవి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఆర్ఐ, ఫామ్ నిర్వాహకులు శ్రీనివాసుల కిరణ్ కుమార్ ,మడిగే వెంకటస్వామి పాల్గొన్నారు

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com